సచిత్ర మాసపత్రిక

మాచవరం

విజయవాడ -4

విడిప్రతి వెల

1 రూపాయి

ఏడాది చందా

పన్నెండు రూపాయలు

సంపుటి 7

అక్టోబరు 1969

సంచిక 10

మేనేజింగ్ ఎడిటర్

వి. వి రాఘవయ్య



| | |
|---|---|
| రాజకీయాలు | 7 |
| హీరో | 13 |
| రాక్షసీ, నీ పేరు రాజకీయమా ? | |
| వర్ధిల్లు ! ఆదివిష్ణు (సీరియల్) | 17 |
| పైక్ బాండ్ | |
| — అరవపు హనుమంతరావు | 33 |
| పెళ్లానికో ప్రేమలేఖ | |
| — "ఆర్కెస్ట్రా" | 41 |
| పిల్లి నచ్చలేను ! | |
| — రామవరపు వేణుగోపాలరావు | 49 |
| ఒక్క పది నిమిషాలు | |
| — ఉషశ్రీ | 65 |
| చెయ్యిజారని అదృష్టం | |
| — భమిడిపాటి రామగోపాలమ్ | 73 |
| ఆశల శిఖరాలు (కొత్త సీరియల్) | |
| — యద్దనపూడి సులోచనారాణి | 84 |
| దోచిన కొన్ని పాత జోకులు | 95 |
| ఆ మూడ్రోజులూ.... | |
| — చావలి సరస్వతి | 97 |
| శ్రీ సామర్థ్యమను సినీకథ | |
| సప్తతి కథలు | 103 |
| సినిమా | 122 |


ముఖచిత్రం :

సురేష్ మూవీస్ వారి

"సిపాయి చిన్నయ్య' లో

దృశ్యాలు


Edited and Published by V. V. Raghavaiah and Printed by him at Jyoti Printers, Machavaram, Vijayawada-4



# పాండ్స్ వానిషింగ్ క్రీమ్‌తో మీ తరుణ సౌందర్యాన్ని పుష్పరేక మార్దవంగా వుంచుకోండి




పాండ్స్ వానిషింగ్ క్రీమ్‌లోగల ప్రత్యేక హ్యూమెక్టెంటుతో మీ చర్మమందలి స్వాభావిక తేమను వుంచుకోండి పాండ్స్ వానిషింగ్ క్రీమ్ మీ చర్మాన్ని సుకుమారంగా మార్దవంగా నిత్య యౌవనంగా వుంచి కాపాడుతుంది. దుమ్ము, వాతావరణాలనుండికూడా చర్మాన్ని రక్షిస్తుంది. అతి తేలికగా మంచులా వుండే వానిషింగ్ క్రీమ్ ఒక్కటే సమానంగా రాసుకోవచ్చు. లేకపోతే పౌడరుకు పునాదిగా రాసుకొని పౌడర్ అద్దుకుంటే గంటలకొద్దీ మీ సింగారము చెక్కుచెదరదు.

చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్
(పరిమితమైన బాధ్యతతో
యు.ఎస్.ఎలో స్థాపితము)

**పాండ్స్ వానిషింగ్ క్రీమ్ పౌడర్‌కు విశిష్టమైన పునాది**

## రాజకీయాలు

# గాంధీజీ ఒక జ్యోతి!

## ఆ జ్యోతికి ఇవే మా జోతలు!!

మానవుడు వైజ్ఞానికంగా ఎంతో ఎదిగాడు. కాని మనిషిగా మాత్రం అతను ఏమీ ఎదగలేదు. చంద్ర మండలంపై పాదం మోపాడు. కాని ఈ భూమిమీదే అతను తోటి మనిషితో సుఖంగా జీవించడం నేర్చుకోలేదు. మనిషి నైతికంగా అభివృద్ధి చెందనంతకాలం అతని తెలివి అతని విజ్ఞానము సర్వనాశనానికే దారి తీస్తాయి.

రాజకీయాలను నైతికబలంతో పునీతం చేసిన మహామనిషి మానవ జాతి చరిత్రను ఒక కొత్త మలుపు తిప్పిన యుగపురుషుడు గాంధీజీ.

రాజకీయాలలో మురికి వుంటుంది. కాని నైతికంగా మనిషి గట్టివాడైతే రాజకీయాల మలినం ఒక చుక్క కూడా మనల్ని అంటదు. రాజకీయాలలో మునిగిపోయినప్పటికి వ్యక్తి రాజకీయాలకు అతీతంగా వుండాలి.

"నా వంటివారు వందలాది నశించినా సరే సత్యం వర్ధిల్లాలి" అన్నారు గాంధీజీ. హింస హింసను కోరుతుంది. ద్వేషం ద్వేషాన్ని రెచ్చగొడుతుంది. ప్రేమ ప్రేమను రగిలిస్తుంది. లక్ష్యాలు ఎంత ఉత్తమం అయినా వాటి కొరకై ఉపయోగించే సాధనలు కూడా ఉత్తమమైనవై వుండాలి. గాంధీజీ నిర్వహించిన సత్యాగ్రహోద్యమం మానవ హక్కుల పరిరక్షణ కొరకే.

# జ్యోతి దీపావళి ప్రత్యేక సంచిక

## తెలుగు కథా విపంచిక

తెలుగు రచనా వ్యాసంగంలో వివిధ రంగాల్లో అనేకానేక పద్ధతుల్లో రచనలు చేస్తూ వాళ్ళ వాళ్ళ రచనల్లో పేరెన్నికగన్న రచయిత (త్రు)లకు జ్యోతి ఈ సంవత్సరం ఈ ప్రత్యేక సంచికను వేదికగా మీ కోసం మీ ముందుంచుతోంది।

## తీరిక ఓపిక చేసుకుని చదివి చూడండి

ఇందులో మీరు చదవాల్సినవి....

చాగంటి సోమయాజులు, భమిడిపాటి రామగోపాలం, గజ్జల మల్లారెడ్డి, కె. వివేకానందమూర్తి, ఆదివిష్ణు, పెద్దిభొట్ల సుబ్బరామయ్య, బీనాదేవి, సింగరాజు రామచంద్రమూర్తి, మధురాంతకం రాజారాం, రావికోటి, అరిగే రామారావు, ఉప్పూరి ఛాయాదేవి, కొలిపాక రమామణి చెరుకూరి రమాదేవి, పురాణం సుబ్రహ్మణ్యశర్మ, మాదిరెడ్డి సులోచన, గొల్లపూడి మారుతీరావు, వెంచాకా, వై. రాంబాబు & సాయి, వి. రాజారామమోహనరావు, సి. యస్. రావు, మజుందార్‌గార్ల కథలతోపాటు మరెన్నో కథలూ, కవితలూ, జోకులూ, కార్టూన్లూ....

## మీకు మరో షాక్ !

"దిగంబర కవుల" కవిత విన్నారు.

— ఇంకా వినండి. విని మీరు మూర్ఛపోతే మాది బాధ్యతకాదు।

త్రివర్ణ ముఖచిత్రంతో, చంద్ర బొమ్మలతో

త్వరలో మీ హస్తాలంకరించే సంచిక ఈ సంచిక।

# దీపావళి ప్రత్యేక సంచిక '69

మెకానికల్ డేటా

| | |
|---|---|
| పేజ్ ఏరియా | 28×21 సెం.మీ. |
| ప్రింట్ ఏరియా | 21×17.5 సెం.మీ. |
| ఆఫ్ పేజ్ | 10.5×17.5 సెం. మీ. |
| కాలమ్ సంఖ్య | 3 |
| కాలమ్ సైజు | 21×5.5 సెం. మీ. |
| స్క్రీన్ | 65 |

అడ్వర్టయిజ్‌మెంట్ రేట్లు:

| | | |
|---|---|---|
| ఓపెనింగ్ పేజి | .... | రు. 250-00 |
| లోపలి పేజి | .... | రు. 200-00 |
| లోపలి సగం పేజి | .... | రు. 110-00 |
| వెలుపల కవరు పేజి (మూడు రంగులు) | .... | రు. 600-00 |

బ్లాకులు, స్టీరియోలు అంగీకరింపబడును.

ఇతర వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజ
జ్యో
ఇలస్ట్రేటెడ్ తెలుగు మం
మాచవరం (పో
విజయవాడ –

మీ దగ్గర చక్కని పరిశ్రమకు యోగ్యమైన
ప్లాను ఉండి, కావలసిన సాంకేతిక పరి
జ్ఞానముండి, అవసరమైన
సామర్థ్యము ఉంటే



మీరు లఘుపరిశ్రమ నొకటి నెలకొల్పి,
నడుపుటకు మేము
మూలధనము ఇస్తాము!

ఇతర వివరాలు సమీపంలో నున్న
స్టేట్ బ్యాంకు ఆఫీసులో దొరుకుతాయి

స్టేట్ బ్యాంక్ సేవ నిమిత్తం

గాంధీజీ తను నడచిన బాటను లోకాన్ని "అనుసరించమన్నాడు సత్యాహింసలకన్న బలమైన ఆయుధం లేదు ఆయన చూపిన మార్గం కష్టమైనదే. కాని ఎప్పటికైనా ప్రపంచానికి గాంధీ చూపిన మార్గమే శరణ్యం అనుసరణీయం



# సరిహద్దు గాంధీ
# ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్
# ఆగమనం

సరిహద్దు గాంధీ మన దేశం వస్తున్నారు మనం 80 లక్షల వర్ష్యమ, నిరాపేక్షతో దేశ స్వాతంత్ర్యంకోసం పోరాడి, దేశ విభజనానంతరం కూడా పాకిస్తాన్ పాలకుల దమననీతికి గురై జైళ్ళలో మ్రగ్గి పోరాడుతున్న పఠాన్ల ప్రియతమ నాయకుడు బాద్‌షా ఖాన్ శ్రీ ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్‌కు భక్తితో బహూకరిస్తున్నాము

"హిందువుల అభిమాని హిందువుల మిత్రుని"గా సరిహద్దు గాంధీని పాకిస్తాన్ పాలకవర్గం ముస్లింలీగ్ అభివర్ణించింది 1947 ఆగస్టు 15 కి ముందు బ్రిటిష్‌వారు, 1930 లో జరిగిన పెషావర్ తిరుగుబాటును దృష్టిలో వుంచుకుని ఈశాన్య సరిహద్దు రాష్ట్రంపై పఠాన్లపై పగ దీర్చుకుందుకు కసితో పన్నిన పన్నాగంలో- కాంగ్రెస్ నాయకులు చిక్కుకున్నారు ఈశాన్య సరిహద్దు రాష్ట్రాన్ని ముస్లింలీగ్‌కు అప్పగింత పెట్టారు మనలను నమ్మి మనతో కలసి దేశ విముక్తికై పోరాడిన మిత్రులను ఆపత్కాలంలో వంచించిన ఘనకీర్తి కాంగ్రెసు నాయకులకు వచ్చింది, మరొక సంవత్సరం ఆగివుంటే- దేశ విభజన జరిగేది కాదేమో. ఒక సరిహద్దు రాష్ట్రంలోనే

రిఫరెండం జరిపించి పఠాన్లను తోడేళ్ళకు అప్పగించారు. ఈ పొరపాటు వలన మన ఆప్తమిత్రులతో మనకు శాశ్వతమైన ఎడబాటు వచ్చింది. అవి లక్షలు కాదు కోట్ల రూపాయలిచ్చినా కూడా ఆ పాపం పరిహారం కాదు. ఏ గంగలో మునిగినా చేసిన పాపం పోదు. పఠాన్ మిత్రులకోసం ఒక సంవత్సరం ఓపిక పట్టివుంటే దేశ విభజన జరిగేది కాదు. మరొక ఏడాది పోరాటం సాగించటానికి భారత జాతీయ కాంగ్రెస్ అప్పుడు సిద్ధంగా లేదు. త్వరగా రాజ్యచక్రం తిప్పాలనే తహతహ కాని, దేశం ముక్క చెక్కలు కాకుండా నిలుపు చేయాలనే పట్టుదల ఏ కారణంచేతో ఎవరికీ లేదు. కాంగ్రెస్‌కు కాంగ్రెస్ నాయకులను బ్రిటిష్‌వారు తెలివిగా బుట్టలో పెట్టారు. మొదట బ్రిటిష్ పాలకులతోనూ 1947 తరువాత పాకిస్తాన్ అధికారులతో పఠానులు "ఫక్తూనిస్తాన్" కొరకై పోరాటాన్ని సాగించక తప్పలేదు. భారతదేశం తన స్నేహితులకు ఆపత్కాలంలో నమ్మకద్రోహం చేసిందా లేదా అన్న విషయం భవిష్య చరిత్రకారులు నిర్ణయించవలసి వుంటుంది.



# హీరో

నేను ఎస్. ఎస్. ఎల్. సి చదువుతున్న రోజులవి.

ఒకసారి, శని ఆదివారాల్లో, బందరులో వుండి చదువుకుంటున్న మా అన్నయ్యల దగ్గరకు వచ్చాను. మా వూరిలో సినిమా థియేటర్ లేనందువల్ల, బందరు రాగానే వున్నన్ని రోజులూ, ప్రతిరోజూ ఒక సినిమా చూస్తూ ఉండేదాన్ని.

ఆసారి వెళ్ళగానే మా అన్నయ్య "తోటికోడళ్ళు సినిమా వచ్చింది.

"అలాటిదేం కాదు. పాటలు చాలా బాగున్నాయి. పద." అన్నాడు అన్నయ్య.

ఇద్దరం వెళ్ళాం.

సినిమా మొదలయింది.

అన్నయ్య బలవంతంమీద సణుక్కుంటూ వెళ్ళిన నేను, సర్వం మరచిపోయి సినిమాలో లీనమైపోయాను.

సినిమా చాలా బాగుంది.

ఆ సినిమాలో హీరో నాకు మరీ నచ్చాడు.

## యద్దనపూడి సులోచనారాణి

బాగుంది. తీసుకు వెడతాను పద." అన్నాడు.

ఆ పేరు వినగానే నేను ముఖం చిట్లించాను.

"అబ్బా! తోటికోడళ్ళేమిటి! అమ్మలక్కల్లా! ఆ సినిమా అంతా ఆడవాళ్ళ పోట్లాటలు వుంటాయేమో బాబూ!" అన్నాను చేదు అన్నట్టుగా చూస్తూ.

మర్నాడు మళ్ళీ అదే సినిమా చూసాను.

ఆ మర్నాడు మా వూరు వెళుతుంటే నా మనసునిండా ఆ హీరోనే వున్నాడు.

మా వూరికి మెయిన్ రోడ్డుమీద బస్సు దిగి మళ్ళీ 6 మైళ్ళు బండిమీద వెళ్లాలి.

అందాలు మావి

చందాలు మీవి

కాబట్టి

అయ్యా

వెంటనే

చందాదారులుగా చేరండి

వివరాలు మీకు తెలుసు

ఆ రోజున నేను పొందిన అనుభూతి నా కింకా బాగా జ్ఞాపకం ఉంది.

ఇరుప్రక్కలా పచ్చగా వున్న చేల మధ్య నుంచి, బండిలో కూర్చుని వెడుతున్న నాకు, నాకు తెలియకుండానే నా మనసునిండా అల్లిబిల్లిగా ఆలోచనలు రాసాగినాయి. ఆ పొలాల్లో అక్కడెక్కడన్నా, "ఆడుతు పాడుతు పని చేస్తుంటే అలుపు సొలుపేమున్నది" అంటూ ఆ హీరోతో కలిసి పాడుతూ, గూడవేస్తూ, పొలానికి నీళ్ళు పట్టాలనిపించింది. "కారులో షికారు కెళ్ళే పాలబుగ్గల పసిడీదానా" అనే పాట గుర్తుకు వస్తే, ఆ కారులో షికారుకెళ్ళే చిన్నదాన్ని నేనే అవాలని, అతను ఆ పాట నన్ను చూసి పాడాలని, నా కారు ఎక్కడన్నా ఆగిపోతే, అతను వచ్చి బాగు చేయాలని, ఆ విధంగా ఏదేదో అన్పించేది.

మా వూరు వెళ్ళిన తర్వాత మా వాళ్ళందరినీ కూర్చోపెట్టి "తోడికోడళ్ళు" మొత్తం సినిమా కథంతా మొదటినుంచి, చివరిదాకా చెప్పాను. వాళ్ళంతా కళ్ళారా చూసినంత బాగా వుందని మెచ్చుకున్నారు.

తర్వాత తరచుగా నాగేశ్వరరావు వున్న సినిమాలు చూస్తూ ఉండేదాన్ని. సినిమాలో అతను పడే కష్టాలు నా కెంతో బాధగా అన్పించేవి. అతను విజయం సాధిస్తే, ఆ విజయం నాకే దక్కినంతగా సంతోష పడేదాన్ని.

ఆనాడు, నా కలలనిండా, వూహల నిండా నిండిపోయిన ఆ నాగేశ్వర్రావు భవిష్యత్‌లో, ఒక రోజున నేను వ్రాసిన సినిమా కథలకి నాయకుడు అవుతాడనిగాని, నా కలం రూపుదిద్దిన పాత్రలకి అతను ప్రాణం పోసి సృష్టిని చేకూరుస్తాడనిగాని, కలలో కూడా అనుకోలేదు.

నేను కన్నె వయసులో ఆరాధించిన నాగేశ్వర్రావు, నేను వ్రాసిన కథలకి హీరోగా అవటం నిజంగా నా జీవితంలో మరుపురాని ఒక తియ్యటి అందమైన అనుభవం.

మొట్టమొదటిసారి అతన్ని చూసిగానే యింత సామాన్యమైన వ్యక్తా అన్పిస్తుంది. మెత్తగా అణకువగా మర్యాదగా కన్పించే యీ మనిషిలో ఆ చురుకుదనం, చిలిపితనం, ఎక్కడ దాగివుందో వెతికి పట్టుకోవాలనే కుతూహలం మనకి తెలియకుండానే రేకెత్తుతుంది.

కానీ అతనితో కాస్త పరిచయం పెరిగిన తర్వాత, మాటలమధ్య ఎప్పు

దైనా క్షణంసేపు ఆ కళ్ళలోకి లోతుగా చూస్తే, ఎక్కడో దూర తీరాలవైపు, అంతులేని అన్వేషణతో పయనిస్తున్న ప్రయాణీకునిలా, అతని జీవితధ్యేయం అక్కడెక్కడో సుదూరంగా కేంద్రీకృతమైనట్టుగా అనుభూతి చెందుతాం మనం. అతని అంతర్యంలో అంతులేని ఆరాటం, ఏదో తపన, సుడిపడుతున్నట్టుగా కన్పిస్తుంది. మన కళ్ళకి ఎంతో సామాన్యంగా కన్పిస్తున్న యీ వ్యక్తిలో మరో మహోన్నతమైన వ్యక్తి వున్నాడని, అతనితో ఏకాస్త పరిచయమున్న వాళ్ళయినా ఏకగ్రీవంగా ఒప్పుకుంటారు.

నాగేశ్వరరావు సినిమాలోకంటే నిజ జీవితంలోనే సిసలైన కథానాయకుడు అని చెప్పవచ్చు. కష్టంలోనుంచి సుఖంలోకి వెళ్ళిన మనిషికే జీవితపు లోతులు, అసలు విలువలు తెలుస్తాయి. రూపంలోనే గాకుండా, గుణంలో వాడా సినిమాలో హీరోగా కన్పించే నాగేశ్వరరావుకి యితరుల మనకి కన్పించే మామూలు నాగేశ్వరరావుకి ఎంతో వ్యత్యాసం వుంది. సినిమాలో చిలిపిగా, మూకుడుగా, అమాయకుడిగా, మొండిగా కన్పించే అతను, యితరుల నిరాడంబరంగా, సౌజన్యమూర్తిగా, సంస్కారవంతుడిగా కన్పిస్తాడు. కళ్ళద్దాలలో నుంచి గాంభీర్యం వెన్నెల్లే చూపుల్లో జీవిత సమరంలో సుఖదుఃఖాలికి, మిట్టపల్లాలకి అసలైన నిర్వచనం నాకు తెలుసుననే భావంతో కూడిన చక్కటి ఆ చిరునవ్వులో స్పష్టంగా కన్పిస్తూ వుంటుంది. మానసికంగా పరిపూర్ణత్వాన్ని జీర్ణించుకున్న పెద్దమనిషితనం, నిండుతనం ఆ ముఖంలో ప్రతిబింబిస్తూ వుంటుంది. నేనూ - నా జీవితం అంటూ అతను జీవితాన్ని గురించి వ్రాసుకున్న నిజాలు విశిష్టమైన అతని వ్యక్తిత్వానికి చక్కటి వుదాహరణ. అలాంటి నిజాలు నిర్మొహమాటంగా, నిర్భయంగా వ్రాసుకోవాలంటే చాలా ఆత్మ విమర్శ మరియు పరిపక్వత కావాలి.

ఈనాడు పెద్దలందరిచేత అదృష్టవంతుడు, బుద్ధిమంతుడు, ధర్మదాత అని అభిమానాలతో, ఆశీర్వచనాలతో, అభినందనలు పొందుతున్న అతని నుంచి యీనాటి యువతరం నేర్చుకోవాల్సింది ఎంతైనా వుందనిపిస్తోంది. ఈ రోజున అక్కినేని కళారంగ అగ్రభాగాన కీర్తిప్రతిష్ఠలతో, సిరిసంపదలతో వెలిగిపోతున్న ఈ వ్యక్తి ఒకనాడు పొందిన ఆరాటం, ఆవేదన, తపన కార్యదీక్ష పట్టుదల మనం ఏమాత్రం మర్చిపోకూడదనుకుంటాను. అవి మనకి అవసరం కావాలని కూడా కోరుకుంటున్నాను.

□□□

# రాక్షసీ, నీ పేరు రాజకీయమా? వర్ధిల్లు!

[గత సంచిక తరువాయి]

రామదాసు మేడముందు కొన్ని కార్లొచ్చి ఆగివున్నాయి. అక్కడ ఆవరణలో చాలామంది మనుష్యు లున్నారు. వాళ్ళందరూ పురపాలకులే!

రాజలపిన జాతి మనుషులంతా వచ్చేసేరు.

హాల్లో కొందరు, వరండాలో కొందరు, మేడమీద రామదాసుగారి గదిలో కొందరు_ ఎవరి హోదాల్లో వాళ్ళు వుండి, ఖంగారుగా తచ్చాడుతున్నారు.

"ఏమిటో ఈ ఉపద్రవం. తిమ్మాపురానికేదో చేటుకాలమొచ్చింది." అన్నాడో పాలకుడు వరండాలో

"చేటుకాలమింకా రాలేదు గనకనే వారింకా క్షేమంగా వున్నారు" అని తేల్చేడు మరో పాలక మహాశయుడు_ వరండాలో

"ఆయన మనసెందుకో కలతపడినట్టు గ్రహించేను. మొన్న, ఆ స్వామీజీ వచ్చి వెళ్ళినప్పట్నుంచి ఇలాగే వున్నారు" అన్నాడు హాల్లో వున్న పాలకుడు.

"మరీ ఈ మధ్యనే ఆయనకి దైవ చింతన ఎక్కువైపోయింది" మాటందించేడు హాల్లోనే వున్న మరో పాలకుడు.

"రాత్రి మా మేనల్లుడు చెప్పేడు దాసుగారికి గుండెనొప్పొచ్చిందని. ఇవాళ ఉదయమే యింత ముంచుకొస్తుందని మాత్రం నేననుకోలేదండి డాక్టరు బాబూ!" అన్నాడు కనకం_ రామదాసుగారి గదిలో_ డాక్టరుతో.



## జరిగిన కథ — కమామీషు

"తిమ్మాపురం పురపాలక సంఘానికి ప్రభువైన రామదాసు గారు, ఆస్తీ, అంతస్తు గలవాడు. అంతకు తగని పొలిటీషను. ఆయన కొక్కడే చిరంజీవి. ఆ చిరంజీవి తండ్రి అడుగుజాడల్లోనే నడవాలేమో అనుకొని కాలేజీ ఎలెక్షనులో నిలబడ్డాడు. రామదాసుగారు మురిసిపోతూ మనసారా ఆశీర్వదించి మద్దతిచ్చారు. కారుల్లో జోరుగా ప్రచారం. ఆ కాలేజీలోనే చదువుతున్నాడు వరప్రసాదం అనే అబ్బాయి. నోట్సు నెపంతో అతనితో పరిచయం ప్రారంభించింది సుమతి అనే అమ్మాయి. సుమతిని ఆడపిల్లల ఓట్లు కాన్వాసుచేసి పెట్టమని అడగాలను కున్నాడు చిరంజీవి మిత్రుల ప్రోద్బలంమీద. ఇంతలో రామదాసుగారి సింహాసనం క్రింద భూమి కదలడం ప్రారంభించింది. ఈ సంగతి నమ్మినబంటు నరసయ్యద్వారా విన్న రామదాసు గారు అకస్మాత్తుగా గుండె జబ్బు నటించారు... ఇక చదవండి.

---

అందమైన ఆ గదిలో, అన్ని హంగులమధ్య ప్రశాంతంగా నిద్రపోతున్నారా అన్నట్టు రామదాసు, కళ్ళు విప్పి ఆ గదిలో వున్న వాళ్ళందర్నీ ప్రేమగా చూసేరు.

అప్పటిగ్గాని ఆ గదిలో వున్న 'మహాశయుల" మనసులు కుదుట పడ్డాయి కావు.

ఆయనలా చూస్తో అతిప్రేమతో లోకనాథంగారిని తన దగ్గరగా రమ్మన్నట్టు సైగ చేసేరు.

లోకనాథంగారు ఆనందంలో అడుగు వేసుకుంటో శ్రీవారి మంచం దగ్గరకి వెళ్ళినించున్నారు.

"పొద్దున్న నరసయ్య పరుగెత్తుకుంటూ వచ్చినప్పుడే అనుకున్నాను. ఇక్కడేదో ముంచుకొచ్చిందని. ఏమైతేనేం. దాసుగారిని రక్షించేరు. చాలా థేంక్సండి డాక్టరుగారూ! చూడు నాయన, చిరంజీవీ. మరేం భయం లేదని డాక్టరుగారు అంటిరిగదా... ధైర్యంగా వుండు" అన్నాడు లోకనాథం.

"సైలెన్స్" అన్నాడు డాక్టరు.

---

**•ఆదివిష్ణు•**

"లోకనాథంగారితో వారిని మాటాడ నివ్వండి. మనం గది బయట నించుందాం రండి" అన్నాడు డాక్టరు.

లోకనాథంగారూ, రామదాసుగారూ గదిలో మిగిలి పోయేరు. మిగతావారు బయటకి నడిచేరు.

బయటకి రావడంతోటే హాల్లో వెయిట్ చేస్తున్నవారూ, వరండాలో తిరుగుతున్నవారూ అంతా కనకం వేపు చూసేరు.

కనకం డాక్టరు బాబు పక్కన ముఖ్యమైన ప్రకటన ఒకటి చేసేగు.

"ఇక మన దాసుగారికొచ్చిన భయంలేదు. ఇదిగో ఈ డాక్టరు బాబే మన దాసుగారిని రక్షించేరు. ఇంక మన కొచ్చిన భయంలేదు."

రామదాసుగారి గదిలోపల —

"ఎలా వుంది బావా?" అన్నారు లోకనాథం.

రామదాసు మెల్లిగా నవ్వి అన్నాడు.

"నా కొచ్చిన భయంలేదు బావా!.. నా మీదున్న అభిమానం కొద్దీ వచ్చేరు అదే పదివేలు.... చూడు లోకంబావా,....నాలుగెడురోజుల్లో.... మన సభ్యుల హోదాల్లో ముఖ్యమైన మార్పులు కొన్ని చేయాలను కుంటు న్నాను. నేను చాలా ఆలోచించే ఈ నిర్ణయానికి వచ్చేను... కూచో.... నా ప్రక్కన కూచుని శ్రద్ధగా విను ..."

లోకనాథం రామదాసుగారి మంచం మీద కూచుంటూ అడిగేరు.

"ఏమిటి బావా?"

"నన్ను చూస్తివిగా .... ఆ శ్రీరాములవారి కటాక్షం వల్లనూ, శ్రీ స్వామివారి ఆశీర్వాదం వల్లనూ ... చావు తప్పించుకున్నాను.... అయినా బావా, మునుపున్న ఓపికా, ఆరోగ్యం.... ఇప్పుడు కొంచెం తగ్గినట్టు అని పిస్తోంది... డాక్టరేమో రెస్టవసరమంటు న్నాడు .. తిమ్మాపురంలో ... ప్రజల తాలూకు సమస్యలా రోజు రోజుకీ రెట్టింపవుతున్నాయి వింటున్నావా బావా?"

"వింటున్నాను. చెప్పు బావా?"

"నాకు కుడిభుజంలాటి వాడివి నువ్వు. నిజం చెప్పాలంటే నీ అభిమానం, నీ దక్షతే నన్ను పెంచేయి.... అందుచేత నా బాధ్యతలను కొన్ని నీకే వప్పగించాలనుకుంటున్నాను నిన్ను ... ఉప ప్రభువుగా నామినేట్ చేద్దామనుకుంటున్నాను."

"బావా!' అన్నారు లోకనాథం ఆనందాన్ని ప్రకటించీ, ప్రకటించనట్టు.

"కాదనకు బావా! నాకీ సమయంలో నీ కన్నా ఎవరున్నారు ఆదుకునేందుకు? ఏమంటావ్?"

"అదేంటి బావా? నువ్వంతగా చెబుతూంటే నేను మాత్రం కాదం టానా? మనకి ప్రజల సుఖాకంటె

# నొప్పిని అతిశీఘ్రంగా తొలగించడానికి 'ఆస్ప్రో' మాత్రమే మైక్రోఫైన్డ్ చేయబడినది












వీటికోసం క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'ను వాడండి: నొప్పి • తల నొప్పి • ఒళ్ళు నొప్పి • ఫ్లూ • జ్వరముతో కూడిన జలుబు • కీళ్ళ నొప్పి • గొంతుక నొప్పి • పంటి పోటు.

మోతాదు: పెద్దవారికి: రెండు బిళ్ళలు. అవసరమైతే మళ్ళీ వేసుకోండి.

పిల్లలకు: ఒక బిళ్ళ, లేక డాక్టర్ సలహా ప్రకారము వేసుకొనవలెను.

క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' నొప్పిని నివారించుటకు, ఇప్పుడు మీకు లభించేవాటిలో అతి ఆధునికమైన సాధనము.

## క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'

## అతి శీఘ్రంగా నొప్పిని తొలగించును

నికోలస్ (N) తయారు

AG. 38 TL

కావలసిందేముంది. అలాగే బావా; అలాగే కానివ్వు"

"థేంక్స్ బావా! చాలా థేంక్స్. చూడిప్పుడు నా మనసెంత ప్రశాంతంగా వుందో.... నా వెనక నీలాటి వాళ్ళింతమంది యోగ్యులున్నారంటే నా ప్రజల కొచ్చిపడే ప్రమాదమేమీ వుండదంటె." అన్నారు రామదాసు కన్నీరు పెట్టుకుంటో....

"ఎందుకా కన్నీరు బావా? నువ్వూ, నేనూ మనమంతా ప్రజాసేవకే గదా పుట్టేం. మన ఆశయాలు మంచివైనప్పుడు మనం ఏ పదవుల్లో వున్నా ఫర్లేదు....ఏం భయపడకు, మన ప్రజలకొచ్చిన భయమేమీలేదు. తప్పు, కన్నీరు పెట్టుకోమాకు." అంటూ లోకనాథం తమ జరీ అంచు కండువాతో శ్రీవారి కన్నీరు తుడిచేరు.

లోపలికి వస్తూన్న డాక్టరు బాబు, అక్కడ తాను చూచిన దృశ్యానికి ముచ్చట పడుతూ అన్నారు-

"అయ్యా లోకనాథంగారూ, ఇంక దాసుగారికి రెస్టవసరం సార్! ఈరోజు గడిచిం తర్వాత నిక్షేపంగా మాటాడుకోండి. ఇవాళ మాత్రం తమరు నా మాట నాలకించక తప్పదు. మీరీ గది విడిచి వెళ్ళాలింక."

లోకనాథంగారు మంచం దిగి వచ్చేస్తూ డాక్టరుతో అన్నాడు.

"మీ డాక్టర్లకి - వృత్తిధర్మమో పాడోగాని- కరకుతనం ఎక్కువండి బాబూ! దాసు బావని ఈ స్థితిలో వదిలి రావడమంటే ఎంత కష్టమో నాకు తెలుసు! మీకేం తెలుసు? ఏం చేస్తాం కానివ్వండి. ఇప్పటికి మీ మాటనే వింటాను సరా?"

ఆ మాటలకి అటు డాక్టరు బాబూ, ఇటు లోకనాథంబాబూ - యిద్దరు బాబులూ కలిసి పగలబడి నవ్వడంతో కిందనుంచున్న మనుషులందరికీ కథ 'సుఖాంతమ'నే భావం రూఢిగా స్ఫురించింది.

అందర్నీ పంపించి, డాక్టరొక్కడూ వచ్చి రామదాసుగారిని పరామర్శించేడు.

"ఎలావుంది సార్?"

"బ్రహ్మాండమోయ్ డాక్టరూ .... కానీ, నటించలేక చచ్చేను నీకేం, గుండెజబ్బని ప్రకటించి వూరుకున్నావ్ అది నటించడమెలాగో చెప్పేవా, వల్లకాడా? దుంపతెంచి పారేసేవ్ పో! అయితేనేం, నాటకం మంచి రక్తి కట్టింది....అయినా, మా రాజకీయ బంధుత్వం నీకేం తెలుసు!" చాలా థేంక్స్....వెళ్ళిరా. ఎప్పుడైనా అవసరముంటే కనిపిస్తూంటా." అన్నారు రామదాసు.

"సెలవు" అన్నాడు డాక్టరు.

ఆ డాక్టరికి రామదాసుగారి 'హెచ్చరిక'తో పళ్ళు మండిపోయిన మాట నిజం. దొంగ జబ్బులకైతే తనతో అవసరంగాని, నిజం రోగానికి ఏ ఫారిన్ రిటర్న్డో వచ్చి చూచిపోతాడేగాని- సాధారణమైన డాక్టర్తో




ఏం పని- అనే నిజం సాధారణమైన ఆ డాక్టరు బాబుకి బాగా తెలుసు.

అయితేనేం...

ప్రభువుల మెప్పుపొందే నిమిత్తం గడ్డికరవమన్నా....కరవాలి. తప్పదు గాక తప్పదు.

## 5

సుమతి దిగులుగా కూర్చుంది ఆ పిల్ల మనసు మహా చికాగ్గావుంది.

తల్లి కాఫీ చేసి పట్టుకొచ్చి సుమతి కిచ్చింది.

తల్లి తెచ్చిన కాఫీని రెండు గుటకల్లో మింగేసి కాఫీ కప్పు టీపాయ్ మీదవుంచి నిశ్శబ్దంగా వుండిపోయింది సుమతి.

సుమతి వాలకం చూచి ఆశ్చర్యపోయింది తల్లి.

కారణమేవిటో కనుక్కునేందుకు ఆమెకూడా సుమతి పక్కనే సోఫాలో కూచుంది:

తల్లి కూచునేందుకు జాగాయిచ్చింది కాని, నోరెత్తలేదు సుమతి. రెండు క్షణాలు గడిచిం తర్వాత తల్లి అడిగింది.

"ఏమ్మా సుమతీ! వంట్లో బాగోలేదా?"

సుమతి పరాకుని అవతలికినెట్టి, కొంచెం నవ్వేసి.

"నాకేం? బాగానే వున్నానమ్మా!" అన్నది.

మాటాడి వెళ్ళిపోవడంతోనే తన పరిచయానికి చుక్క పెట్టేసేడా?

అర్థంకాని పాఠాల్ని విపులీకరించి అర్థమయ్యేట్టు చెప్పే పెద్దమనిషి ఈ ప్రేమ పాఠంలో జీరో మనిషేనా?

నోట్సులందించే చేయి- ఆహ్వానం పంపినా ప్రేమ నందించలేడా?

ఏమిటతని మవునానికి కారణం? అందంలోగాని, గుణంలోగాని, డబ్బు కుల గౌరవాల్లోగాని తనకింద తరగతి మనిషని అతను భావించేడా?

అసలింతకీ అతను ఆ ప్రేమలేఖ చూసేడా లేదా?

సుమతి మనసు మరింత చికాకై పోయింది.

స్నానానికి మళ్ళా పిలుపు రావడంతో సుమతి సోఫామీదనుంచి లేచి పెరట్లోకి వెళ్ళిపోయింది.

–స్నానం ముగించి, నిలువుటద్దం ముందు నించున్న సుమతికి, ఆ అద్దంలో సినిమా మాచ్కా వరప్రసాదం కనిపించేడు. ఆ వరప్రసాదం తెగ నవ్వేస్తూ, తనని ఎగతాళి చేస్తున్నాడు. సుమతి అసహనంగా 'షటప్' అన్నది గట్టిగా.

"ఏమిటే విడ్డూరం? ఎందుకలా విసుక్కుంటావ్?" అన్నది తల్లి కూతురివేపు కుతూహలంగా చూస్తో.

"ఏమీలేదు. నా గొడవేదో నన్ను పడనివ్వు." అన్నది సుమతి చిరుకోపంగా.

అక్కడనుంచి నిష్క్రమించింది తల్లి.

సింగారించుకోవడం పూర్తయిన తర్వాత, చెప్పులు తొడుక్కుని బయటకి వెళ్ళబోతూండగా, మళ్లా తల్లి వచ్చి కూతుర్ని ఇంకోతడవ వేదిలో పెట్టింది.

"ఎక్కడికే ప్రయాణం?"

"వల్లకాట్లోకి. అన్ని వివరాలూ చెప్పాలి. చంపేస్తున్నావే అమ్మా! నాకు లక్షపనులుంటాయి. అవన్నీ చెబుతూ కూచోడానికి అవతల టైం లేదు. మళ్ళా గంటలో వచ్చేస్తాను. సరా?"

సుమతి సమాధానానికి తల్లి బిత్తరపోయింది.

"అదేమిటే సుమతీ! ఇప్పుడు నేనేమి అన్నానని నోరు పారేసుకుంటావ్? అవున్లే చదువుకుంటూన్న పిల్లవుగదూ. తల్లినైవుండి గూడా నిన్ను పల్లెత్తుమాట అడగడానికి తగను కామోసు. ఇదంతా నా ప్రారబ్ధం. వెళ్ళిరా. నీ యిష్టమొచ్చిన చోటికి వెళ్ళి నీ యిష్టమైనప్పుడే యింటికిరా. వెళ్లు." అన్నదామె బాధగా.

కటువుగా మాటాడి తల్లి మనసుని బాధపెట్టినందుకు సుమతి మనసూ బాధపడింది పాపం. చాలా మెత్తగా సంజాయిషీ చెప్పుకుంది.

"నేనేదో పనిమీద వెడుతున్నానా? శుభమాని 'ఎక్కడికే?' అని అడుగుతే కష్టమనిపించి విసుక్కున్నాను. అంతే. మళ్లా గంటలో వచ్చేస్తానంటిని గదా."

"అవునసుకో....ఈ లోగా చిరంజీవి వాళ్ళకారొస్తే?"

"నేనూ వాళ్ళ పనిమీదే వెళ్ళానని చెప్పు."

"అలా అని నువ్వు యిందాకే చెప్పివుంటే ఇంత గొడవ జరిగేది కాదుగదా. అలాగే వెళ్ళిరా.... మనకొక్కాకలసిన వాళ్ళకి మనం సాయపడకపోతె ఎల్లా? వెళ్ళవుతే. అబ్బాయి వస్తే నేను చెబుతాలే. నువ్వెళ్ళు." అన్నదామె ఎంతో ఆనందంగా.

సుమతి బయటకొచ్చి రిక్షా ఎక్కింది.

—ఆ రిక్షా తిన్నగా వరప్రసాదం వాళ్ళ గది ముందు ఆగింది. రిక్షా వాడికి డబ్బులిచ్చి పంపి సుమతి ఆ గదివేపు నడిచింది.

గది తలుపులు తెరిచేవున్నాయి. ఆ తలుపులకి ఎదురుగా వాలు కుర్చీలో కూర్చుని ఏదో చదువుకుంటున్నాడు వరప్రసాదం.

అతన్ని చూచీ చూడటంతోనే సుమతి మనసులోని కోపమంతా మాయమైంది. ఆ స్థానంలో ఉత్సాహం నిలిచింది. గబగబా నడిచివెళ్ళి గది గుమ్మందగ్గర ఆగిపోయింది.

చప్పుడువిని ప్రసాదం తలెత్తి చూసేడు.

సుమతి!

అతను దిగ్గునలేచి

"ఏమిటిలా వచ్చేరు?" అనడిగేడు.

ఆ మాటలోని "అనాగరికత"ని చాలా బలంగా గ్రహించి సుమతి చిన్నబుచ్చుకుంది. ఆ తర్వాత ఎంతో పౌరుషంగా అడిగింది.

"ఏం, రాకూడదా?"

ఆ మాటలోని 'నాగరికత'ని అతి సులువుగా గ్రహించి ప్రసాదం బాధపడ్డాడు.

"బలే...అదేంమాట? నిరభ్యంతరంగా రావచ్చు. రండి లోపలికి" అన్నాడు.

సుమతి లోపలికొచ్చింది. వస్తూ అన్నది—

"ఎందుచేతనో మీరు మా యింటికి రావడం మానుకున్నారు. అందుచేత. నేనే మీ దగ్గరికి వచ్చేను."

"ముందు కూచోండి. ఫ్లాస్కులో కాఫీ వుంది. క్షణంలో సిద్ధంచేస్తాను." అన్నాడతను.

"నేను కాఫీ తాగడానికి రాలేదు" అన్నదామె కూచుంటూ.

అతనేమీ మాటాడలేక పోయేడు.

"మీరు కూచోండి" అన్నదామె.

వరప్రసాదం ట్రంకుపెట్టి మీద కూచున్నాడు. కూచుంటూ అన్నాడు—

"రవి, చిరంజీవిగారితో కలిసి యిప్పుడే బయటకు వెళ్ళాడు. ఏం తోచక ఇదిగో ఈ పుస్తకం చదువుతున్నాను. 'నరబలి' అని గొప్ప పుస్తకం లెండి."

సుమతి, అతని తోచని సమయం తాలూకు వివరాలు అడగదల్చుకోనూ

లేదు. అందుచేత చాలా సూటిగా ప్రశ్నించింది.

"అక్కనుగాని మీరెందుకు మా యింటికి రావడం మానుకున్నారు ?''

"ఈ మధ్య మా అక్కయ్య వంట్లో సుస్తీగా వుంటోంది. అక్కని చూడటానికి వెళ్ళొచ్చేను."

"అందుకు రెండురోజులు, పోనీ వారం రోజులు వదిలేయండి. ఆ తర్వాతనైనా రావచ్చుగా ?"

"ఏమిటోనండి. రాలేకపోయేను."

"కారణం చెప్పలేరా ?"

వరప్రసాదం తలొంచుకు కూర్చొన్నాడు.

"మునుపు రెండు రోజులకోసారైనా కనుపించి పలుకరించేవారు. ఇప్పుడసలు కనుపించడమే కరువైపోయింది. కనుపించినా తప్పించుకు వెళ్ళిపోతున్నారు. అవునాండి ?

వరప్రసాదం తలొంచుకునే అవునన్నట్టు తలూపేడు.

"ఎందుకో చెప్పవచ్చుగా ?"

అతనప్పుడు తల వూపనూలేదు. నోరు మెదపనూలేదు.

"అమ్మ రోజూ మిమ్మల్నడుగుతోంది. ఇవాళే మళ్ళా అడిగింది. 'మీ రిద్దరూ ఏమైనా తగూపడ్డారా?' అని. నేను అమ్మకేమని చెప్పేది?"

"................"

"మనం తగూపడ్డామని చెప్పనా?"

"................"

"అలా అని చెబితే ఎందుకు తగూలాడేరని అడుగుతుంది. అప్పుడేమని చెప్పను?"

"................"

"చెప్పండి. అలా తలొంచుకు కూచుంటారే?"

వరప్రసాదం చాలా నెమ్మదిగా అన్నాడు.

"నే నెందుకు రావడంలేదో మీరు వూహించనే లేదా సుమతిగారూ?"

అయితే, అతను ప్రేమలేఖ చదివే వుంటాడనే నిర్ణయాని కొచ్చేసింది సుమతి. కానీ, చాలా అమాయకంగా తలూపుతూ 'వూహూ' అని అన్నది.

వరప్రసాదం లేచి, సుమతి రాసిన చీటీ పట్టుకొచ్చి, దాన్ని ఆమె కిచ్చి అన్నాడు.

"ఇప్పటికైనా వూహించండి."

సుమతి ఆ కాగితాన్ని చేతుల్లో వుంచుకుని తల దించుకుని వింటోంది.

"నేను మిమ్మల్ని అవమానించను. మీమీద నాకు కోపంలేదు. కాని, మన పరిచయాన్ని వృద్ధి చేసుకోడం మాత్రం యిష్టంలేదు." అన్నాడతను.

"..........."

"ఆ చీటీ రాసి పంపడంలో మీ తప్పేమీలేదు. మీ రనుకుంటున్నదేదో రాసేరు. కింద సంతకం లేదు. పోనీండి. రాతలో గాకుండా మాటలో చెప్పివుంటే బాగుండేదేమో. మిమ్మల్ని శాసించే అధికారం నాకులేదు. మరిచిపోండి. అన్నీ మరిచిపోండి. నేను మీ యింటికి రాకపోడానికి కారణం....

అదుగో....ఆ గోడమీదున్న ఆ ఫొటో. ఆ ఫొటో మా అక్కది. మా అక్క గురించి కొంత మీకు మునుపే చెప్పేను. మా అక్క దేవత. నిజానికి మా అక్క దేవతే! ఆవిడ చదువుకునే రోజుల్లో ఎవరో అక్కని ప్రేమించేరు. ఆ తర్వాత అక్కని అవమానించేరు. అక్క యిప్పటికిన్నీ పెళ్ళి చేసుకోలేదు. తల్లి తండ్రి లేని వాడిని. నన్ను పెంచి పెద్ద చేయడం లోనే ఆవిడ కాలాన్నంతా ఖర్చు పెట్టుకుంటోంది. ప్రేమలో చిక్కుకున్న అక్కకి సుఖం లేకపోయింది. నేను ప్రేమని ద్వేషించను. కాని, మీక్కావల్సిన ప్రేమ నా దగ్గిర లభించదు. ఈ ప్రేమ కథలకి నేను దూరంగానే వుంటాను. ఇన్నాళ్ళూ నేను మీతో మాటాడటం, మీ యింటికొచ్చి కూచోడం మీరాశించిన ప్రేమవల్ల కాదు. ఒకవేళ, అలాటి భ్రమని మీక్కలిగించి వుంటే క్షమించండి. మీకింతమునుపు చెప్పినట్టుగా ఇంతలో మిమ్మల్ని అవమానించాలనే ఉద్దేశం నాకేమాత్రం లేదు. ఇంతకంటే మీకేం చెప్పగలను?" అన్నాడతను.

సుమతి లేచి నించుంది. అతని వేపు నిశితంగా చూచింది. తర్వాత చాలా తేలిగ్గా నవ్వేసింది. ఆపైన తిక్కగా మాటాడింది.

"మీలాంటి యోగ్యులున్నారు గనకనే బజార్లో పెద్దబాల శిక్షలు అన్ని ఖర్చవుతున్నాయి. ఆడపిల్లతో చనువుగా తిరిగే మగవాడు ఆ ఆడపిల్లని ప్రేమించనే లేదుట పాపం. అలా అని భ్రమిస్తే ఆ తప్పు ఆడపిల్లదట. ఓహో....ఏం పెద్దమనుషులండి బాబూ! నన్ను అవమానించాలని లేదంటూనే అవమానించేరు. తొందరపాటు నాదిగనక క్షమించమని వేడుకుంటున్నాను. అదిగో ఆ గోడమీద వెలసిన మీ అక్క దేవతక్కూడా నా తప్పులు మన్నించమని చెప్పండి. చాలా?"

"సుమతిగారూ!"

"అరవకండిక."

"మా అక్కని ఎగతాళిచేస్తే...."

"అయ్యో, ఎగతాళి చేస్తున్నానా? చేతులెత్తి నమస్కారాలు చేస్తున్నాను. నేను అందరి ఆడపిల్లలాటి ఆడపిల్లను కాను. నా ప్రేమలేఖ - మొదటి లేఖకి విలువ బాగానే ముట్టింది. రేపు నాకు పుట్టబోయే పిల్లలకిది పాఠంగా ఉపయోగపడుతుంది. మీకు మీ అక్క దేవత పాఠంలాగా."

"అదిగో మళ్ళా అక్కని ఎగతాళి చేస్తున్నారు మీరు."

సుమతికి మరింత పళ్ళు మండిపోయింది.

"అక్కనేమిటి? నాకింత పరాభవం జరిగిం తర్వాత దేవుడ్నిగూడా దుమ్మెత్తి పోస్తాను. అసలింతకీ మిమ్మల్నెవరు ప్రేమించేరు? నేను రాసిన చీటీ నా చేతిలో వుండగా మిమ్మల్ని ప్రేమించినట్టు ఋజువేమిటీ? మీరే నన్ను అల్లరి చేయడానికి ప్రయత్నించే



రవి మాటమాత్రంగా నేనెవర్తోనయినా అంటే మీ గతేమిటి?" అక్కట అక్క. ఆ అక్కని ఎగతాళి చేస్తున్నానుట. ఒక టీపరమ్మ తమ్ముడ్నా నేను ప్రేమించేసి? ఛీ.... ఎవరైనావింటే నవ్విపోతారు. కలలోగూడా యింక నన్ను చూడకండి. గుడ్‌బై.... వెళ్లొస్తా." అనేసి గదిదాటి బయటి కొచ్చింది.

సరిగ్గా అప్పుడే సీతాపతి వాళ్ళ కారొచ్చి ఆగడం, దాన్లోంచి సీతాపతి, చిరంజీవి, సత్యం, రవీ దిగడం జరిగేయి.

మొదట్లో సుమతి తడబాటుచెందినా వెంటనే సర్దుకుంది.

సీతాపతి అడిగేడు.

"మీ కోసం మేము మీ యింటి కెడితే.. మీరిక్కడికి వొచ్చేరా?"

"అవునండి. ఇక్కడ ఫ్రండ్స

గూడా మీ గురించి చెప్పి పోదామని వచ్చేను."

"అయ్యో.... ఇది మనకోటండి. ఇక్కడికి ప్రత్యేకించి ఎవ్వరూ రానక్కర్లేదు." అన్నాడు చిరంజీవి నొచ్చుకుంటూ.

ఈ కోటకి మన రవి బాబే ఏజెంటు" అన్నాడు సీతాపతి.

"ఇప్పుడే తెలిసింది. ఏమైతేనేం లేండి. ఒకళ్ళకి యిద్దరు చెప్పడంవల్ల వచ్చిపడే నష్టమేమీ లేదుగా." అన్నదామె.

"చాలా థేంక్సండి. మా మీద మీకింత అభిమానమున్నందుకు కృతజ్ఞతలు నేనుచాలా అదృష్టవంతుడ్ని" అన్నాడు చిరంజీవి.

"వస్తానండి. సెలవు" అన్నదామె.

"ఏమిటీ? నడిచే వెడతారా? నో.... నేను వప్పుకోను. రండి. మా కారుంది. మిమ్మల్నింటి దగ్గిర డ్రాప్ చేస్తాం" అన్నాడు సీతాపతి.

"ఎందుకులేండి మీకా శ్రమ?"

"శ్రమా లేదు దోమాలేదు. ముందు మీరు కారులో కూచోండి ప్లీజ్." అన్నాడు సీతాపతి-కారు డోరు తెరిచి పట్టుకుని.

గుప్పెట్లో ప్రేమలేఖ దాచుకుని సుమతి కారు వెనక సీట్లో కూచుంది-బంతిపూవులా.

"మళ్లా వస్తాం.... మీరుండండి రవీ!" అని సీతాపతి చిరంజీవితో పాటు ముందు సీట్లో కూర్చున్నాడు. సత్యం సుమతి పక్కన కూర్చున్నాడు.

ఆ తర్వాత కారు కదిలింది.

రవి గదిలోకి అడుగు పెడుతూనే ప్రసాదాన్ని అడిగేడు.

"ఇక్కడి కెందుకొచ్చింది సుమతి?"

"మీకు చెప్పిందిగదా!" అన్నాడు ప్రసాదం.

"నిజమే చెప్పిందంటావా?"

"నన్నేమీ అడక్కు రవీ!"

రవి టవలూ, సబ్బు తీసుకుని బాత్రూం వేపు వెడుతూ మధ్యలో ఆగిపోయి అన్నాడు-

"సీతాపతి సుమతిని గాఢంగా ప్రేమిస్తున్నాడు."

"............"

"చిత్రమేమిటంటె ఆడపిల్లలు ఎవర్ని ఎందుకు ప్రేమిస్తారో తెలీదు. నీ కంటె సీతాపతి ఖరీదైన కుర్రాడు."

"నువ్వు స్నానం ముగించు. వెళ్ళు"

"స్నానాని దేముందిలే. రెండు నిమిషాల్లో పూర్తి చేస్తాను. బద్ధకంగా వుంటె స్నానంమాని మొహం కడుక్కోవచ్చు. కానీ....నీ వ్యవహారమేమిటో వినాలని వుంది."

"వద్దులే రవి."

"ఎంత దాచినా ప్రేమ వ్యవహారాలు ఆట్టేకాలం దాగవు. సీతాపతి మంచి మనిషి కాడట, ఎందుకైనా




మంచిది. అతన్నో కంట కనిపెట్టుకు నుండాలింక. అవసరమైతే నేను నీ పక్కన నించుంటాను. వాళ్ళిప్పుడు పరిచయస్థులుగాని నువ్వూ నేనూ నాలుగేళ్ళుగా స్నేహితులం నీకేమైనా కష్టమొస్తే నేను సహించలేను. ఇన్నాళ్ళూ దాచితే దాచేవుగాని ఇవాళైనా నిజం చెప్పు."

"...............

"ప్రేమించడం నేరమూ కాదు, బూతూ కాదు. నిజం చెప్పు."

"సుమతినే కాదు. ఇంతవరకూ ఏ అమ్మాయినీ నేను ప్రేమించలేదు."

"అంతేనా."

"అంతే."

"రైట్. అయితే చిక్కేలేదు. సీతాపతితో మనకొచ్చిపడే ప్రమాదమూ లేదు. నేను స్నానానికి వెళ్ళొస్తాను. తీరుబడిగా స్నానం చేసి రెండు రోజులైపోయింది. ఇవాళ తృప్తిగా స్నానం చేస్తాను. వెధవ ఎన్నికలు. ప్రాణాలు తింటున్నాయి." అనుకుంటూనే అతను బాత్‌రూమ్‌వేపు వెళ్ళిపోయేడు.

[సశేషం]

## ఉదయమందలి తాజాదనము గంటలకొలది వుండేలా చేసుకోండి...

మీకు కావలసినది పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్. ఉదయం స్నానానంతరం పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్‌ను ఒళ్ళంతా జల్లుకొంటే తాజాతనము, హాయిని గంటల కొలది వుంచుతుంది. పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ యొక్క తేలికైన పరిమళము ఒంటి మీద రోజంతా నిలిచి వుంటుంది. చెమటను త్వరగా పీల్చే గుణము గల పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ మండే ఎండలలో ఉక్కబోసే వాతావరణములో మిమ్మలిని సేదదీర్చి, తాజాగా, హాయిగా, పరిమళంతో వుంచుతుంది. సంవత్సరమంతా అన్ని వాతావరణములలోను మీకు వాడదగినది పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్!




**పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ —**
ఎంతో మెత్తటి
మేలు రకం టాల్క్!

చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్,
పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో స్థాపించబడినది

"ఏమండీ, కాంతమ్మగారూ! ప్రొద్దుట్నుంచీ రెండుసార్లు కేకేశాను. పనిలో ఉన్నారా?" అంది పక్కింటి సుభద్రమ్మగారు. చెంబులతో టబ్బు నింపుతున్న కాంతమ్మగార్ని.

"ఏనా - పాతా? మాయదారి పరధ్యానంలో ఏం చేస్తున్నానో నాకే తెలియటంలేదు. ఇవాళకూడా డబ్బు రాలేదు సుభద్రమ్మగారూ! అయినా, ఈ మాయదారి గవర్నమెంటు వాళ్ళని కూడా నమ్మలేకుండా ఉన్నామండీ.... కంచే చేను మేసిందని! ఒక పైపు

# ప్రెసిడెంట్

## అజ్జరపు హనుమంతరావు

అప్పులాళ్ళు గోల చేస్తున్నారు. ఇహ ఆయన చూస్తే నామీద కారాలు, మిరియాలు నూరుతున్నారు...." అని

ఉస్సురంటూ .... "వస్తా .... బియ్యం ఎసట్లో పొయ్యాలి...." అంటూ, లోపలికి వెళ్ళిపోయింది కాంతమ్మగారు.

ఎసట్లో బియ్యంపోసి కుంపటి గాలి కెదురుగా తిప్పి మొహంమీద పట్టిన చెమటను చెంగుతో అద్దుకుని, పీట వాల్చుకుని కూర్చోబోయేసరికి బట్టల సాయిబు పిలుపు వినిపించింది.

"వెధవ! ప్రాణాలు తోడేస్తున్నాడు...." అని లోపల విసుక్కుంటూ....

"ఏం సాయిబూ! వచ్చేవా? రా.... రా.... కాసిని మంచినీళ్ళు పుచ్చుకుంటావా?" అంది. లేని నవ్వు తెచ్చుకుని, కాంతమ్మగారు బయటికొస్తూ.

"నీళ్ళొద్దు .... ఏమీ వద్దు అండీ! నా బాకీ నాకీ యిప్పించండి కాంతమ్మగారూ! ఎంతాకాలం మీకీ వాయిదా వేస్తూవున్నారూ! ఇయ్యాల తేల్చి పారేయండి! అన్నాడు సాయిబు కోపంగా.

"ఏం చెయ్యమంటావు సాయిబూ! నిన్ను పదిసార్లు తిప్పడం నాకుమాత్రం యిష్టమా చెప్పు? అయినా ఈ గవర్నమెంటు వాళ్ళుకూడా యిలా చేస్తే ఎలా? నెల్లాళ్ళ క్రితం రావాల్సిన డబ్బు యీనాటిదాకా రాలేదు. రేపో మాపో



వచ్చేస్తుంది. వొచ్చే మంగళవారం యిలా వచ్చినపుడు కనిపించు. నీ రెండొందలు నీకిచ్చేస్తాను..." అంది నచ్చచెబుతున్నట్టు.

"హేమి మాటలండీ! పీఛే రెండు మంగలవారాల్కి వస్తే-ఆగే మంగలవారం అన్నార్! ఈ మంగలవారానికి వస్తే ఫిర్ ఆగే మంగలవారం అంటార్! యిలాంటి బేరాల్కి నాల్గు వస్తే మాది వ్యాపారం జరూర్ దివాలా ...! ఒక్కమాట కాంతమ్మగార్! ఆగే మంగలవారాన్కి వస్తాం! డబ్బు పూర్తిగ సెల్లుబెట్టకపోతే ఊరుక్కునేది కాదు! ఆపైన మీ యిష్టం...."

అంటూ, విసవిసా వెళ్ళిపోయాడు, బట్టల సాయిబు.

ఒక్కసారిగా ఊపిరి పీల్చుకుంది కాంతమ్మగారు. "పోయేడమ్మా దిక్కుమాల్నోడు! ఒకటే గొడవ! వెధవ! పీడొదిలింది...." అంటూ మెటికలు విరచి, లోపలికొచ్చి తలుపేసుకుంది.

## 2

అన్నం వార్చి పక్కన పెట్టి, చిమ్నీలు తుడవడంలో నిమగ్నం ఐంది కాంతమ్మగారు.

అంతలో స్టీలు గిన్నెలవాడి పిలుపు వినిపించింది! చేస్తూ చేస్తున్నపని వదలి ఆత్రంగా బయటి కొచ్చింది.

"వచ్చేవా—దాసూ! రా ... లోపలికి రా—అన్నట్టు ఇడ్లీగిన్నె తపేలా పట్టుకొచ్చేవా మళ్ళీ మర్చిపోయావా?" అంటూ లోపలి కాహ్వానించింది రామదాసుని.

"తెచ్చానమ్మా మంచిసీళ్ళు జగ్గు కూడా తెచ్చా తమకోసం స్పెసలుగా—" అంటూ రెండిట్నీ బయటపెట్టాడు దాసు వాట్నీ చూసి ఉక్కిరిబిక్కిరై పోయింది కాంతమ్మగారు.

"పాతికిడ్లీ ఒక్కసారి దిగుతాయమ్మగోరూ! తమరేం చూడక్కర్లా! ఖరీదు ఎనభయి రూపాయలు! జగ్గు చిన్నది కనుక యిరవై! మొత్తం వంద!!" అన్నాడు, రామదాసు గుక్కతిప్పుకోకుండా....

వెంటనే కాంతమ్మగారి ముఖం గొడుగులా ముడుచుకు పోయింది.

"ఏందమ్మగోరూ! వందేయిత్త

న్నారా? కావాలంటే బజార్లో వాకబు చేసుకోవచ్చు"

అదికాదు దాసూ—నీమీద నాకనుమానం ఎప్పుడూ లేదు . . కాని . . యిప్పటికే నీకు మాట యేభయిదాకా యివ్వాలా? ఇప్పటిదాకా ఈ మాయదారి గవర్నమెంటువాళ్ళు డబ్బు పంపలేదు . . మళ్ళీ యిప్పుడు...."

"అదేటమ్మగారూ ! యిప్పుడు డబ్బుసంగతి నే నెత్తానా? అదీ గాక తమరు దగ్గరుంటే నా డబ్బు యినప్పెట్టెలో ఉన్నట్టే! తమకి కావలసిన సరుకు తీసుకోండి డబ్బు సంగతి తర్వాత సూసుకుందాం"

అన్నాడు రామదాసు అభిమానం ఒలకబోస్తూ.

"మానాయనే! నామీద నీకెంత నమ్మకం రామదాసూ! అన్నట్టు ఆ దస్తాం గిన్నెంత బన్నావూ?" అంది మరో గిన్నె చూపించి.

"ఎంతయితే నేటమ్మగోరూ? తమరు మనసు పడ్డారు! ఇక నా తట్టలో ఉంచుకోమన్నా ఉంచుకోను" అంటూ అదికూడా బయటపెట్టి,

"అమ్మగోరూ అవతలి వీధిలో సీతమ్మగోరు పిలుత్తుంటే వచ్చేసినా . . సీకటి పడతావుంది ... వత్తా" అంటూ, గబగబా వెళ్ళిపోయాడు రామదాసు.

మనసులోనే రామదాసుని తెగ పొగిడింది కాంతమ్మగారు. పనులన్నీ ముగించుకుని, దీపం వెలిగించి ఏడు



గంటలైంది. ఏడు దాటితే తనకోసం చూడొద్దని చెప్పాడు కాసిలారుగారితో కొంపకేస్తూ భర్త. మరో పావుగంట చూసి, ఆయనింక రాడని నిర్ధారణ చేసుకుంది

# 3

భోజనం ముగించి పక్కమీద వాలేసరికి ఎక్కడలేని ఆలోచనలు ముసురుకున్నాయి. ఇవ్వవలసిన బాకీలన్నీ ఒక్కసారి సింహావలోకనం చేసుకుంది. బట్టల సాయిబుకు రెండొందలు, స్టీలు గిన్నెల రామదాసుకి యివాళదాంతో కలుపుకుని మహాఅవుతే మూడొందలు. బంగారానికి రెండువేలుకంటె మించదు! చిల్లర మల్లరలన్నీ కలుపుకున్నా దాదాపు రెండువేల అయిదొందలు!! మహా అవుతే పైన మరోక వంద! ఈ మాత్రందానికే ఎందుకింత యిదయి పోతున్నారో ఆ మనిషి? భర్త మీద



ఏకాంతవాసం కానీయండి, లేదా ఆత్మీయుల సరసన కానీయండి, మీకు ఆనందం కావాలి; పుష్టికరం, సజీవకరం అయిన మాధుర్యమే కోకా కోలా సారాంశం. ఎన్నటికీ ముఖము మొత్తని రుచి. మంచులాంటి చల్లని కోకా-కోలా త్రాగండి.

అడుగడుగున కోకా-కోలా,
ఆనందానికి కోకా-కోలా
కోకా-కోలా, కోకా-కోలా కంపెనీవారి రిజిష్టరు చేయబడిన ట్రేడుమార్కు.

కోకా-కోలా
సాంగత్యం
బ్రతుకే ఒక
సారస్యం!

Coca-Cola

ఎక్కడలేని చిరాకు కలిగింది కాంతమ్మగారికి. భర్తకీ, తనకీ ప్రొద్దున్న జరిగిన ఘర్షణ మళ్ళీ జ్ఞాపకం వచ్చిందావిడకి. తను చేస్తున్న పనులన్నీ ఆయనకి దుబారాగానే కనిపిస్తాయి. కాని ఆయనకేం తెలుసు - తన బాధ? మొన్న పేరంటంలో తాసిల్దారుగారి పెళ్ళాం ఎంత గర్వంగా మాట్లాడిందని? తను యింట్లో కూడా పట్టు చీరలే కట్టుకుని తిరుగుతుందట! ఇంట్లో నీళ్ళు పోసుకోడానికి కూడా స్టీలు బిందెలే వాడతారట! అంతా బడాయి!! మెళ్ళో వేసుకొచ్చిన చంద్రహారాలు చూపించి పన్నెండు కాసులని చెప్పింది గర్వంగా!! అసలు తనతో మాట్లాడితేనా? తను వాళ్ళాయన దగ్గర కాంపు గుమాస్తా భార్యనని ఎంత గర్వంగా చూసిందని! ఈసారి పేరంటంలో తను చేయించుకుంటున్న పదిహేను కాసుల చంద్రహారాలు చూపించి మొహం మాడగొట్టాలి! అసలావిడ వైపు చూడకుండానే ఎవరితోనో చెప్తున్నట్టు తను కొన్న స్టీలు సామాన్లు, పట్టు చీరెలు, బంగారం గురించి నసాక్షాని కండేలా ఏకరువు పెట్టాలి! .... ఈ గొడవలన్నీ ఆయనకేం తెలుస్తాయి? పిల్లలు లేనే లే, వయస్సా మళ్ళిపోతూంది. ఇప్పుడీ ఆడంబరాలన్నీ ఎందుకు! ఎవరు సంతోషించాలని ఒకటే గొడవ!! అయినా కడుపు చించుకుంటే కాలుమీద పడుతుందని, కాపరానికొచ్చి పాతికేళ్ళు దాటింది. ఓ ముద్దు ముచ్చట అని ఎప్పుడయినా ఏడిపించింది గనకనా? పండక్కీ పబ్బానికి కూడా ముతకచీరె, మట్టిగాజులు!! ఈ నాటి కేదో కాలం కలిసి డబ్బు వచ్చిందని నాలుగూ అమర్చుకుందామని తాపత్రయపడుతుంటే ఆ మనిషికి బోల్డు ఉక్రోషం!! అయినా తను నలుగుర్లోనూ గొప్పగా ఉంటే ఆయనకి మాత్రం గర్వంకాదూ! ఆ మనిషి ఆమాత్రం ఆలోచించరేం? పైగా, యిప్పుడెందుకు? డబ్బు చేతిలో ఉండాక చూసుకోకూడదూ - అని మరో గొడవ!! డబ్బు రాకేమవుతుంది? అంతగా అయితే పెద్దక్కయ్య కొడుకు - బాచిగాడి మధ్యనే ప్లీడరు బోర్డు కట్టాడు - వాడిచేత ఒక్క నోటీసిప్పిస్తే డబ్బంతా కక్కుతారు!! ఏ విందో — అప్పులు.... అప్పులు.... అని! పిరికి మనిషి!! డబ్బొచ్చేదాకా కూర్చుంటె, మళ్ళీ రేపీ పేరంటమో వస్తే?? ఏముఖం పెట్టుకుని వెళ్ళేది!! ఇవన్నీ ఆయనకి చెప్పడానికి తల ప్రాణం తోకకి వస్తోంది!! అయినా ఈ గవర్నమెంటు వాళ్ళకి మాత్రం బుద్ధి ఉండక్కర్లే?? నా ప్రయిజ్ బాండుకు పదిహేను వేలు బహుమతి వచ్చింది. ఇదిగో మీరు వేసిన నంబరు అని అప్పుడైనా తెలియపరిస్తే, పంపిస్తాన్నం, చెక్కు గొం యిచ్చి అప్పుడే నెలదాటుతోంది!! మళ్ళీ యిప్పటి దాకా ఉత్తరం, ప్రత్యుత్తరమేమీ! పైగా గవర్నమెంటని పేరు....

ఇలా సాగేయి కాంతమ్మగారి ఆలో



చనలు. ఆలోచిస్తూ, ఆలోచిస్తూ ఏ అర్ధరాత్రికో నిద్రపోయింది.

# 4

తెల్లవారింది....

కాలకృత్యాలు పూర్తిచేసుకుని, వంట చెయ్యడానికి పొయ్యిరాజేస్తున్న కాంతమ్మగారికి బంగారంకొట్టు రమణయ్య గొంతు వినిపించింది....

"వచ్చారా! రండి....రండి....మీ మాటే అనుకుంటున్నాను. నగ తెచ్చారా?" అంటూ రమణయ్యగార్ని లోనికి ఆహ్వానించింది, కాంతమ్మగారు.

"ఆహా! మీరు ఫలానా రోజని చెప్పడం, కాకపోవడమూనా!" అంటూ జేబులోంచి పొట్లాంతీసి ఆవిడ చేతిలో పెట్టాడు, రమణయ్య.

ఆత్రంగా పొట్లాం విప్పి చంద్రహారాలుతీసి గబగబా మెళ్ళో వేసుకుంది, కాంతమ్మగారు. అదరాబాదరాగా లోపలికెళ్ళి చూసుకుని మురిసిపోయింది.

"ఈ దెబ్బతో ఆ తాసిల్దారుగారి పెళ్ళాం ఆటకట్టు" అనుకుంది మనసులో. అంతలోనే రమణయ్యసంగతి జ్ఞాపకం వచ్చింది. బయటికొచ్చి,

"రమణయ్యగారూ! బంగారితో కలిపి ఎంతయింది దీనికి?" అంది.

"మొత్తం పదిహేను కాసులు కదమ్మా! అంతా కలిసి పందొమ్మిది వందలైంది. చూడండి .. మీరుచెప్పిన ప్రకారం నాలుగు రోజులాగడానికి నాకేం అభ్యంతరంలేదు. నేను కూడా మీ కంగారుచూసి మరో దగ్గర పట్టుకొచ్చాను. వారం రోజుల్లోపుగా డబ్బివ్వకపోతే అవతల నాకుమాటొస్తుంది! మీకు డబ్బు రాగానే ముందు నా మాట మర్చిపోకండి...."

అన్నాడు, రమణయ్య.

"ఎంతమాట!! అయినా ఆ గవర్నమెంటుకు బుద్ధి లేకపోయిందిగాని, అసలు డబ్బిచ్చే తీసుకుందును బాబూ! మీ డబ్బు వారంలోగా వస్తుందా...." అంది, కాంతమ్మగారు.

"సరే....వస్తానమ్మా...." అంటూ వెళ్ళిపోయాడు రమణయ్య.

# 5

భర్త రాగానే ముందు నగ చూస్తే మళ్ళీ ఘర్షణ ప్రారంభిస్తాడేమోనని దాన్ని తీసేసి పెట్లోపెట్టి తాళం వేసేసింది, కాంతమ్మగారు. వంటపూర్తిచేసి భర్త రాకకోసం ఎదురు చూస్తూ కూర్చుంది. పదకొండు గంటలయ్యే సరికి పరబ్రహ్మంగారు రానే వచ్చారు....

స్నానం, భోజనం ముగించి పడకకుర్చీలో కూర్చున్నారు పరబ్రహ్మంగారు. తమలపాకులందిస్తున్న భార్య ముఖంలోకి పరీక్షగా చూస్తూ. "ఏమేఁ! ఇవాళేమన్నా అప్పు బేరాలు చేశావా మళ్ళీ?"

అన్నారు, కొంచెం కోపంగా. నగ సంగతి చెబుదామనుకున్న కాంతమ్మగారు ఆ ప్రసక్తి మానుకుని-

"అప్పులెందుకు! మీ కంత యిదిగా ఉంది! అప్పు—అప్పని తెగ యిదై పోతున్నారుగాని, ఆ డబ్బురాగానే ఈ అప్పులన్నీ ఉండమన్నా ఉంటాయా? ఆ తరువాత నేను పైసా ముట్టుకుంటే ఒట్టు!! డబ్బంతా ఏంచేసుకుంటారో చేసుకోండి...." అంది నిష్ఠూరంగా.

"అఁ....! ఈ మొహంవేఁ!! డబ్బు ముట్టుకోనిది...." అంటూ, వేళాకోళం చేశారు, పరబ్రహ్మంగారు- కళ్ళుమూసుకుని....

"చూస్తారుగా ...." అంటూ భోజనం చేయడానికి వంటింట్లోకి వెళ్ళిపోయింది, కాంతమ్మగారు, ఏదో గొణుక్కుంటూ....

# 6

"పోస్ట్" అన్న కేకవిని మాగన్నుగా నిద్దరోతున్న పరబ్రహ్మంగారు ఉలిక్కిపడి లేచారు.... గడపమీద చెంగువేసుకుని పడుకున్న కాంతమ్మగారు చివాల్నలేచి ఒక్క అంగలో బయటికొచ్చింది. రిజిష్టరు కవరు ఆవిడ చేతిలోపెట్టి పరబ్రహ్మంగారి దగ్గర సంతకం తీసుకుని వెళ్ళిపోయాడు, పోస్ట్మాన్.

"ఏమండీ? ఎక్కడనుంచి? గవర్నమెంటువాళ్ళ దగ్గర్నుంచేనా?" అంది, ఆదుర్దాగా కాంతమ్మగారు, భర్త దగ్గరకొచ్చి....కవరందిస్తూ.

కవరు అటూ యిటూ తిప్పిచూసి, సంతోషంగా...."ఆహా! లక్షణంగా వాళ్ళ దగ్గర్నుంచే! అంటూ, ఆదుర్దాగా లోపలి కాయితాలు బయటికిలాగి చింపి పరీక్షగా చూసిన పరబ్రహ్మంగారు నిశ్చేష్టుడై పోయాడు....



"ఏమండీ! యివన్నీ చెక్కులేనా? ఎంత బాగున్నాయో చూడండి! ఆహా.... ఆ సింహం తల ఆదీ.... అంతా లక్ష్మీ కళ! ఏమండీ .... ఏమిటలా అయిపోయారు...." అంది. భర్తని కుదుపుతూ కాంతమ్మగారు. అంత డబ్బుచూసి ఒక్కమారుగా కొయ్యబారి పోయాడేమోనని ఆవిడ ఉద్దేశం!!

"ఏమిటా! నా శ్రాద్ధం! నీ పిండాకూడూను. పద .... యిద్దరం కలిసి గంగలో దూకుదాం...."

అగ్గిమీద గుగ్గిలం ఐపోయారు పరబ్రహ్మంగారు.

"ఏమిటండీ అసలు సంగతేమిటి? వాళ్ళు లక్షణంగా చెక్కులు పంపుతేను?"

"చెక్కులుగావే వెర్రిపీనుగా! సేవింగు సర్టిఫికెట్లు! డబ్బయితే దువాా చేస్తామని యివి పంపారు. ఐదేళ్ళదాకా యివి మారవు...." అన్నారు, పరబ్రహ్మంగారు అయోమయంగా....

నిశ్చేష్టురాలై పోయింది కాంతమ్మగారు. బట్టల సాయిబు, స్టీలు గిన్నెల రామదాసు, బంగారంకొట్టు రమణయ్యల రూపాలు గోడమీద భయంకరంగా కనుపిస్తూ ఉంటే అలానుంచుండి పోయింది స్థాణువులా....

*

కోర్టులో సాక్ష్యం చెప్పడానికొచ్చిన ఒక వామనావతారుడైన లాయర్ని ఇరికించవలెనని క్రాస్ ఎగ్జామిన్ చేస్తున్న రాక్షసాసుడిలాంటి లాయరు.

"మీ వృత్తి ఏమిటి?"

"నేను లాయర్నండి!"

"గుప్పిటతో పట్టుకొని నిన్ను నా కోటుజేబులో పెట్టుకోవచ్చును. నువ్వు లాయరు నేమిటయ్యా!"

"పెట్టుకోవచ్చండి. కాని అప్పుడు మీ బుర్రలో కంటే మీ కోటు జేబులో ఎక్కువ 'లా' ఉంటుందండి' అని త్రిప్పికొట్టాడు వామనావతారుడు.

ఉదయం పది గంటలు కావస్తోంది.

ఆఫీసులో ఒక్కొక్కరే అడుగు పెడుతున్నారు. ధూళితో నిండిన "సీట్ల"ని కొందరు రుమాళ్ళతోను, మరికొందరు కాగితాలతోను "క్లీన్" చేస్తున్నారు.

ఆఫీసు వచ్చేసరికి దగ్గర దగ్గర పదకొండవుతుంది. అంతదాక ఏవో

# పెళ్ళానికో ప్రేమలేఖ

ఆర్వెస్పీ



గాలి కబుర్లు చెప్పుకుంటూ కాలం గడిపేస్తారు "స్టాఫ్" అంతా.

ఆ రోజు "టాపిక్" లోకి వచ్చిన వ్యక్తి "కొత్త గుమస్తా" అంటే రెండు రోజుల క్రిందటే కొత్తగా "జాయిన్" అయిన గుమాస్తా "విశ్వనాథం."

విశ్వనాథం నిజంగా ఒక విచిత్ర వ్యక్తి. ఏ టైముకి ఆ పని చెయ్యడంలో దిట్ట. "పంక్చుయాలిటీ" పాటించడంలో "ఫారెనర్స్"ని మించినవాడు. పొరపాటుని, ఏ పాప కర్మ ఫలితంగానో "ఇండియా" లో జన్మించేడు.

పది గంటలకి ముందే ఆఫీసులో హాజరవుతాడు. అయిదు గంటలు దాటింతరువాత అర నిముషంకూడా ఆగడు. "రిసీవ్" చేసుకున్న కాగితాల్ని అదే రోజు "డిస్పోజ్" చేసేస్తాడు. "పెండింగ్" అన్న ప్రసక్తి, దానికి చెందే "ఫైలు" అతని దగ్గిర వుండే వుండవు.

తన పనేదో తను చేసుకుపోయే మనిషికాని, అనవసరంగా అందరితో అధిక ప్రసంగం చేసే వ్యక్తి కాదు. అందరిలా ఆడవాళ్ళతో మాట్లాడాలన్న కోరికకాని- వాళ్ళ నాకర్షించాలన్న ఆత్రుతకాని అతనికి లేవు. అసలు

ఆడ పురుగున్న వైపే పోడు. ఒకవేళ పొరపాటున వెళ్ళవలసి వచ్చినా, యీ కాలంలో ఆడవాళ్ళొదిలేసిన ఆ సిగ్గుని తను పుణికి పుచ్చుకుని, తలవంచుకుని వెళ్ళిపోతాడు.

విశ్వనాథం అసలు ఏ రామాయణ కాలంలోనో పుట్టవలసిన వాడు.

అతనిలో యింకొక "విచిత్ర గుణం" వుంది. అతనికి సిగరెట్టు కాల్చే అలవాటు లేదు. అయినా జేబులో ఒక సిగరెట్టు ప్యాకెట్టు, అగ్గిపెట్టె, ఎప్పుడూ వుంచుతాడు.

అవి కాల్చేవాళ్ళు అడుగుతే యివ్వడానికట. నిజమే, మాటికి తొంభై మంది రోడ్డుమీద పోతుంటే అగ్గిపెట్టె అడుగుతారు. అలాగే పరిచయమైతేనే తోటి గుమాస్తాలు సిగరెట్టు ఆశిస్తారు.

తరువాత యింకో విషయం ఏం టంటే, "విశ్వనాథం" ఒక్కడూ ఎప్పుడూ "కాంటిన్" కి వెళ్ళడు. తోడుగా ఎవరో ఒకర్ని తీసుకెళ్తాడు. అలా "తోడు" వెళ్ళిన మనిషికయే ఖర్చు తనే భరిస్తాడు.

అందుకే అతనితో అతి సులువుగా పరిచయం పెంచుకున్నాడు "ప్రసాద రావు". చీటికి మాటికి అప్పులు చెయ్యడానికి, విశ్వనాథం అడిగే రకం కాదు గాబట్టి ఎగ్గొట్టడానికేను.

• • •

విశ్వనాథంకి సంబంధించిన తదితర వివరాలు, అతనికి పెళ్ళి అయింది. ఇద్దరు పిల్లలు వున్నారు. కొత్తగా యీ వూరు "ట్రాన్స్ఫర్" మీద రావడం కాబట్టి, పెళ్ళాన్ని, పిల్లల్ని వాళ్ళ పుట్టింటి దగ్గర వుంచేశాట్ట.

విశ్వనాథం సాధారణంగా తనకి కాళీ అయిన సమయంలో ఉత్తరాలు రాస్తుండేవాడు. ఒక రోజు విశ్వనాథాన్ని అడిగేను. అలా వుత్తరాలు ఎవరికి రాస్తూంటావని. మహా సిగ్గుపడి పోయి చెప్పేడు తన శ్రీమతికే రాస్తుంటానని. రెండు రోజులకో సారి వుత్తరం రాయకపోతే ఆవిడ బెంగ పెట్టుకుంటుందిట. పిల్లలు "నాన్న", "నాన్న" అని కలవరిస్తారట, అందుకని వరుస తప్పకుండా రెండు రోజులకో కవరు రాసి పోస్టు చేస్తుంటాడు. అయితే అక్కడినుంచి జవాబులు కూడా అదే విధంగా వస్తాయా? అనడిగేను. అలా రావన్నాడు. అన్నింటికీ కలిపి, ఏ నెల్లాళ్ళకో, ఇరవై రోజులకో, ఒక్క జవాబు వస్తుందన్నాడు. యీ సంగతి మరీ విచిత్రం అనిపించింది.

విశ్వనాథం సాధారణంగా తన పనిలో అజాగ్రత్తగా వుంటడు. కాని ఎంత జాగ్రత్తగా వున్నా, మనిషన్న తరువాత పొరపాట్లు ఎప్పుడో ఒకప్పుడు జరిగి తీరుతాయి మనకి తెలియకుండానే.

జరిగిందేంటంటే, విశ్వనాథం

"పుటప్" చేసిన ఓ ఫైలులో "పెళ్ళా వికి రాసిన ఓ ప్రేమ లేఖ" వెళ్ళి పోయింది. అది చూసి చదివిన ఆఫీ సరు కంపమన్నాడు. తరువాత విశ్వ నాధాన్ని పిలిచి, చివాట్లుపెట్టి గంయ్ మన్నాడు.

"అలాంటి ప్రేమ లేఖలు ఫైల్లో దోపడమే కాక, పైగా 'పి. యు. సి.' అని ఓ "ఫ్లాగ్" కూడా తగిలిస్తావని చెప్పి, అమాంతం "ఓ లవ్ లెటర్" 'యిస్యూ' చేయించేడు.

దాంతో విశ్వనాథం చెంచేలు పడి పోయాడు. పారపాటై పోయిందని చాప్పేసుకున్నాడు, ఆఫీసరు ముందు. ఆ రోజు నుంచి అతన్ని అందరూ హాస్యం చెయ్యడం మొదలెట్టేరు. "గురువుగారు! ఫైల్లో ఓ ప్రేమ లేఖ "పుటప్" చెయ్యగలరు జాగ్రత్త" అని.

అంతవరకు సరదాగావున్న విశ్వ నాధంలో ఆ ఒక్క సంఘటన ఎంతో మార్పు తీసుకువచ్చింది, ఇప్పుడు ఎవరితో ఎక్కువగా మాట్లాడ్డం లేదు. మునుపటిలా సిగరెట్లు, అగ్గిపెట్టె తన జేబులో వుంచుకోడం మానేశాడు, ఎవరికీకూడా కాఫీ, టిఫిను యిప్పించటం లేదు. ఆసలు తనే "కాంటీన్" కి వెళ్ళడం మానేశాడు.

ఎవరితోనూ అసలు మాటాడడం లేదు. వేళకి రావడం తన పన్లేదో తను చేసుకుపోవడం. మధ్యలో "లంచ్" కి కూడా వెళ్ళడం లేదు. ఈమధ్య శ్రీమతికి ఉత్తరాలు రాయడం కూడా మానేసినట్టున్నాడు.

మొత్తానికి "విశ్వనాధం" వ్యవ హారం అంతా వింతగా వుంది.

ఆరోజు యింట్లో పనుండడంవల్ల ఆఫీసుకి ఓగంట లేటుగా వెళ్ళేను. విశ్వనాథానికి ఒంట్లో బాగులేదుట. అంచేత నాలుగు రోజులకి శలవు పెట్టేడు.

ఆ రోజు సాయంత్రం ఆఫీసు నుంచి తిన్నగా విశ్వనాధం ఇంటికి వెళ్ళేను. ఎలాగుందో వొంట్లో చూద్దా మని

దగ్గరగా వేసున్న తలుపులు తోసు

---

* ఓ ఆదివారంనాడు సర్దాగా కబుర్లు చెప్పుకుంటూ గడుపుతున్న ఒక అర డజను దంపతుల జంటలు కొంతసేపయ్యాక లోకాభిరామాయణంతో విసుగెత్తి "పెళ్ళికి ముందు ఏ భార్యాభర్తలు ఎలా కలుసుకున్నారు: అన్న టాపిక్ మాట్లాడితే చాలా ఇంటరెస్టింగ్‌గా ఉంటుందని అనుకొని అందులో ఒకాయన్ని "మీరు మీ భార్యను ఎలా కలుసుకున్నారు" అని అడగ్గా : ఆయన "నేను కలుసుకోలేదండి. ఆవిడే నన్ను ఓవర్‌టేక్ చేసింది" అని తాపీమని జవాబిచ్చాడు.

ఉంటూ లోపలికి ప్రవేశించాను. విశ్వనాథం మంచంమీద ముసుగు బిగించి పడుకుని మూలుగుతున్నాడు.

ఒంటిమీద చెయ్యివేసి చూశాను. చుఱుక్కుమంది. నా చేతి స్పర్శకి విశ్వనాథం కళ్ళు తెరిచేడు. కూర్చోమన్నట్టుగా సంజ్ఞ చేశాడు.

డాక్టర్ని పిలిచేదా అని అడిగేను.

హీన స్వరంతో చెప్పేడు. "డాక్టరు" రెండు పూటలా వచ్చి చూస్తున్నాడని, మందు పుచ్చుకుంటున్నానని.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడెన్సాతో
చికిత్సను పొందండి
శస్త్రచికిత్స
అవసరములేదు!

DCL-327/1 TG

"వేడి వేడి కాఫీ తాగుతావా?" అని అడిగేను. తలూపేడు. గదిలో వున్న స్టౌ వెలిగించి, కాఫీ తయారు చేసి యిచ్చేను. కాఫీ తాగిన తరువాత కాస్త స్థిమిత పడ్డాడు.

మెల్లిగా లేచి, మంచం మీదే కూర్చున్నాడు. "గురువుగారూ! మీరో చిన్న ఉపకారం చేసిపెట్టాలి. మీరు మా ఆవిడ్ని, పిల్లల్ని, వాళ్ళ వూరెళ్ళి తీసుకు రావాలి. ఈ సమయంలో టెలిగ్రాం యిచ్చినా లాభంలేదు. ఒక్కర్తీ, పిల్లల్ని తీసుకు రాలేదు. మీరు దగ్గరుండి తీసుకొచ్చేరా, మీ మేలు మరువలేను. నా పరిస్థితి చూస్తే, యివాళో, రేపో అన్నట్టుంది. మీరు ఆ మాత్రం శ్రమ తీసుకోవాలి నా గురించి" అన్నాడు ఎంతో నీరసంగా విశ్వనాథం.

"విశ్వనాథం! అవేం మాటలోయ్. రెండు రోజుల్లో జ్వరంపోయి, నిక్షేపంలా తిరుగుతావు. అనవసరంగా బెంగపడకు" అన్నాను.

"లేదు మాష్టారు! నాకలా అనిపించటంలేదు. మీరీ సాయం నాకు చేసి పెట్టండి. రేపు తెల్లవారు ఝాము బస్సులోనే వెళ్ళండి" అంటూ బ్రతిమాలేడు.

అతని పరిస్థితి చూస్తే జాలివేసింది. సరేనన్నాను. వాళ్ళ వూరికి. ఎంత టికెట్టు అయ్యేది, ఏ వీధిలో విశ్వనాథం మామగారు వుంటున్నదీ, ఇంటి




ఎడ్రసు. సులువుగా, పోల్చుకోడానికి కొన్నిగుర్తులు వివరించేడు విశ్వనాథం.

ఆ రాత్రికి రాత్రే కష్టపడి పెళ్ళానికి ఓ నాలుగు పేజీలవుత్తరం రాసేడు విశ్వనాథం, అంతజ్వరంలోనూ. విశ్వనాథానికి కావల్సిన పళ్ళు, బన్‌రొట్టె, పాలు కొనితెచ్చి, బలవంతాన అవి తినిపించేను.

యింటికెళ్ళి భోజనంచేసి, పక్కబట్టలు, రేపుదయాన్నే ప్రయాణానికి కావలసిన ఓ సంచి, రెండు గుడ్డలు తెచ్చుకుని, విశ్వనాథానికి సాయంగా వాళ్ళింటిలోనే పడుకున్నాను.

విశ్వనాథం వుత్తరంరాసిం తరువాత నిశ్చింతగా పడుకున్నాడు.

తెల్లవారు ఝామున మూడు గంటలకిలేచి, కాఫీపెట్టి. విశ్వనాథానికిచ్చి, నేను త్రాగి, ప్రయాణానికి బయలేరబోతూండగా, తను రాత్రి వ్రాసిన వుత్తరం తీసుకోమన్నాడు తలగడ క్రిందనుండి. మరిచిపోకుండా శ్రీమతికి అందజెయ్యమన్నాడు.

మా పెద్దబ్బాయిని విశ్వనాథానికి సాయంగావుంచి బస్సుకి బయల్దేరాను.

బస్సులో కూర్చున్నానన్నమాటే కాని మనసులో అదోలాగుంది. ముఖ్యంగా విశ్వనాథం విషయం తల్చుకుంటూంటే బాధనిపించింది.

గమ్యస్థానం చేరుకుంది బస్సు.

బస్సుదిగి, విశ్వనాథం చెప్పిన గుర్తులు ప్రకారం, వీధి, యిల్లు కనుక్కొని, తలుపుకొట్టేను.

ఓ ముసలాయన, విశ్వనాథం మామగారు అయ్యుంటారు, తలుపు తీశారు.

"నేను మీ అల్లుడు విశ్వనాథం స్నేహితుణ్ణి. అతనికి ఇప్పుడు ఒంట్లో ఏమీ బాగులేదు. అతని పెళ్ళాన్ని, పిల్లల్ని తీసుకెళ్ళమని వచ్చేను. ఇదిగో ఈ వుత్తరం, విశ్వనాథం, మీ కూతురికి యిమ్మని చెప్పమన్నాడు" అంటూ ఉత్తరం అందించి, టూకీగా నేను వచ్చిన పని చెప్పేను.

ఛోయమన్నాడు వాక్కాసారిగా విశ్వనాథం మామగారు. ఇంతలో విశ్వనాథం అత్తగారు కాబోలు లోపలి నుంచి వస్తూనే ఏడుపు లంకించుకుంది. నాకేమీ అర్థం కావడంలేదు, వాళ్ళిద్దరూ ఎందుకలా ఏడుస్తున్నారో.

కొంచెం సంబాళించుకున్న తరువాత, ముసలాయన, "ఇంకెక్కడి అమ్మాయిబాబు! విశ్వనాథం భార్య పోయి యిప్పటికి రెండు సంవత్సరాలైంది. అప్పట్నించే విశ్వనాథం అలా మతిస్థిమితంలేని వాడిలా వుంటున్నాడు, అప్పటికి ఈ పరిసరాలకి దూరంగా వుంటేనన్నా పెళ్ళాన్ని మరిచిపోతాడేమోనని. నేనే చెప్పేను యింకో వూరికి "ట్రాన్స్ఫర్"కి పెట్టుకోమని, మళ్ళీ పెళ్ళిచేసుకోమని. అయినా అతను మంకుపట్టు వదలలేదు.

"ట్రాన్స్ఫర్" అయితే చేయించుకున్నాడు కాని, మరో పెళ్ళిమాత్రం చేసుకోలేదు, మా అమ్మాయిని మర్చిపోలేదు. పైగా మా అమ్మాయి బ్రతికున్నట్టేవారానికి రెండులేఖలు కనీసం రాస్తుంటాడు, అవి చూస్తుంటే మా గుండెలిలా తరుక్కుపోతూంటాయి, తల్లిలేని ఆ యిద్దరు పిల్లల్ని చూస్తుంటే మరీ బాధ, పిల్లలిద్దరూ యిక్కడేవుండి చదువుకుంటున్నారు.

మేం యివాళో, రేపో అన్న పరిస్థితిలో వున్నాం, మా తరువాత పిల్లల్ని ఆదుకోడానికేనా ఎవరూలేరు, పిల్లల గురించేనా యింకో పెళ్ళి చేసుకోడు, ఏం చెప్పేది మా బాధలు" అంటూ విలపించేడు ముసలాయన.

మిన్నువిరిగి మీదపడ్డట్టు, పెద్ద విద్యుద్ఘాతం తగిలినట్టు అయింది నా పని. ఏం చెయ్యడానికి వచ్చేను, ఏం వింటున్నాను, విశ్వనాథం జీవితంలో యింతటి అగాధం వుందని, ఎప్పుడూ సరదాగా తిరుగుతూండే వ్యక్తిలో యింతటి విషాదం నెలకొని వుందని కలలో కూడా వూహించలేదు.

"పదబాబూ నేనొస్తాను విశ్వనాథం దగ్గరికి" అని ముసలాయన అన్నారు. కాఫీ, టిఫిను కానిచ్చి, "రిటర్న్ బస్సు"లో మళ్ళా బయల్దేరాను ఆయన్ని తీసుకుని.

బస్సులో అనేక విషయాలు ముసలాయన వివరించేడు, విశ్వనాథం మంచితనం గురించి, తన కూతురి అందం గురించి. కాని అవేవీ నాకు వినిపించడంలేదు, మనస్సంతా కకలా వికలంగా వుంది.

ఈ చికాకుకి తోడు బస్సుకూడా అలాంటిదే దొరికింది, మా రోజు బాగు లేక మధ్యదారిలో దానికి "రిపేర్" వచ్చింది.

బాగుపడి బయల్దేరేసరికి మరింత ఆలస్యం అయింది.

బస్సుస్టాండులో దిగి నడక సాగించేం. ఈపాటికి విశ్వనాథం మాగురించి ఎదురు తెన్నులు చూస్తుంటాడు. ఈ సరికి జ్వరం తగ్గేవుండాలి.

ముసలాయనకి విశ్వనాథాన్ని చూడాలన్న తహ తహ ఎక్కువగా వుంది.

గబగబా తలుపు తోసుకుని లోపలికి నాకంటే ముందు వెళ్ళిపోయాడు.

జ్వరం తగ్గుముఖం పట్టిన తరువాత మిగిలిన నీరసంవల్ల బాగా నిద్రపట్టేసినట్టుంది. విశ్వనాథం పడుకుని వున్నాడు.

ఒంటి వెచ్చదనం ఎలాగుందోనని వొంటిమీద చెయ్యివేసి చూశాను..... యింకెక్కడి విశ్వనాథం....ఏనాడో తన శ్రీమతిని కలుసుకున్నాడు, స్వయంగా తనే స్వహస్తాలతో ప్రేమతో అందిద్దామని.

---

* బళ్ళోకొచ్చి ఏడుస్తూ కూర్చున్న కుర్రాడితో మాస్టారు.

"ఏం నాయనా! ఎందుకు ఏడుస్తున్నావు?"

"నాకు బళ్ళోకెళ్ళడం ఇష్టంలేదండి. ఈ మాట మానాన్నతో అంటే 'అదేం లాభంలేదు. నీకు పదహారేళ్ళొచ్చేదాకా వెళ్ళాల్సిందే' అన్నాడండి. తలుచుకుంటే ఏడుపొస్తోంది."

"నీకు పదహారేళ్ళొచ్చేదాకా నేనేమో నాకు ఏభై అయిదేళ్ళొచ్చేదాకా బళ్ళోకి రాక తప్పదురా నాయనా" అంటూ ఓదార్చారు పంతులుగారు.




ఎక్కడ
లైఫ్‌బాయ్ వున్నదో
అక్కడ ఆరోగ్యము వున్నది
లైఫ్‌బాయ్ మురికిలో గల క్రిములను కడిగి వేస్తుంది
హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

నేను బాగా ముదిరిపోయిన బెండకాయని. అప్పటికీ, పెళ్ళిళ్ళ మార్కెట్లో నా రేటు బ్రహ్మాండంగా పలుకుతోంది. ఈసరికి దగ్గిర దగ్గిర ఇరవైమంది ఆడపిల్లల్ని చూసేను. ఎవరూ నాకు నచ్చలేదు. కారణాలు విప్పి చెప్పటం ప్రారంభిస్తే అదో పెద్ద గ్రంథం అయిపోతుంది.... నా కిప్పుడు ముప్ఫయి రెండేళ్ళు. చక్కగా ఓ పేరున్న కంపెనీలో ఆఫీసర్‌గా పనిచేస్తున్నాను. నెలకి ఎనిమిది వందలు లక్షణంగా అందుకుంటున్నాను. పెద్ద అందగాణ్ని కాను. కాని ఆడపిల్లల్ని కష్టించే శరీర సౌష్ఠవం నాది. అందుకు కాలేజీలో చదివే రోజుల్లో నా కొచ్చిన ప్రేమ లేఖలే సాక్షి.




తల్లిదండ్రులకు ఒక్కడిని, పాతిక వేలంటూ ఒకరూ - ముప్ఫయ్ వేలంటూ ఒకరూ మావాళ్ళ వాదించుకుంటోంటే - నే నసలిలాగైతే పెళ్ళే చేసుకోనని భీష్మించుకూర్చున్నాను.... చేసుకుంటే పైసా కట్నం తీసుకోవడానికేనా నసేమిరా వీల్లే దన్నాను. పాపం, మావాళ్ళు 'అలాగే కానీ. అబ్బాయ్' అన్నారు. నాలాంటి పెళ్ళికొడుకు ఎవరికి అక్కర్లేదు? చెప్పండి అంతో ఇంతో అందగాణ్ని.... గ్రాడ్యుయేట్ని ... ఆకర్షణమైన ఉద్యోగస్తుడిని. ఎవ్విధమైన చెడునడతా - దురభ్యాసాలూ లేనివాడిని ... కట్నం తీసుకోకుండా వివాహం చేసుకుందామన్న స్థిర నిశ్చయం కలవాడిని .... నాలాంటి అల్లుడి కోసం ఎందరు మామగారు అర్రులు చాస్తుంటారో నాకేమీ తెలీని కాదు. అయినా, నాకు నచ్చిన పిల్ల దొరకలేదు. ఎంత దురదృష్టం! అప్పటికీ అనుక్షణమూ నేను ఆ ధ్యాసలోనే వుంటున్నాను. కులాంతరమైనా - వర్ణాంతరమైనా ఫర్వాలేదని మరో సవరణ చేసేను. ఇక కాబోయే భార్య గురించి నా ఆశలు:

అమ్మాయి నాలాగే తెల్లగా పొడుగ్గావుండాలి. ముద్దుముద్దుగా పెంపకం అక్కర్లేదు. ముఖం కాస్త ఆకర్షణీయంగా మాత్రం వుండాలి. పోస్ట్ గ్రాడ్యుయేట్ అయినా ఫర్వాలేదు. కాని, నానాకాలం చదువు మాత్రం లాభం లేదు. అన్నిటికన్నా మిన్నగా అణకువా సహృదయతా వుండేవాలి. ఇవేవీ గొంతెమ్మ కోర్కెలు కావే! అయినా నాకేపిల్లా నచ్చలేదు. అందుకే పెళ్ళి కాలేదు.

ఒక్కొక్కప్పుడు నాకీ ఒంటరితనం ఎంతో చికాకు వేస్తుంటుంది.

పోసి. మా వాళ్ళని వచ్చి వుండమం దామా — అంటే అదీ వీల్లేకపోయింది. కోడలుపిల్ల లేని ఇంట్లో కాలు పెట్టమంటూ భీష్మించుక్కూర్చున్నారు మా వాళ్ళు. మేకపిల్లలా వాళ్ళు చూపించిన పిల్ల మెడలో తాళి కట్టడమో - ఒంటరి తనమో - ఏదో ఒకటి తప్పదన్పి స్తోంది. అయినా నాకు భవిష్యత్తుమీద అనంతమైన నమ్మకం వుంది. నాకు నచ్చిన పిల్ల ఎప్పటికేనా జీవితంలో తటస్థ పడుతుందన్న విశ్వాసం వుంది. ఆ విశ్వాసమే లేకపోతే "మొనోజు"గా వుండే పగళ్లూ - "గ్లూమీ" రాత్రుళ్లూ ఇన్నాళ్ళుగా గడపగలిగేవాణ్ణి కానేమో!

మత్తెక్కించే మల్లెపువ్వుల మధుర వాసనలు ఇచ్చే సౌఖ్యం, నా బాహు వుల్లో కరిగే పాలపిట్ట ముఖంలోని చిరు నవ్విచ్చే ఆనందం, మనసూ మనసూ కలిపే - మన్మోల్లేని మనిషి సాంగ త్యంలోని మధురిమయూ నే నూహించ గలను. నా అంత పక్కా ఆశావాది లోకంలో ఎవడూ వుండడు .... ఏ అమ్మాయీ నా కెందుకు నచ్చటం లేదు? లోపం వాళ్ళదా - లేక నాలోనే వుందా? ఎప్పుడూ లేనిది ఈ మధ్య ఈ అనుమానం పెనుభూతంలా చూస్తూ నావేపు వికటాట్టహాసాలు కురిపి స్తోంది. మనస్సుని చీల్చి చెండాడుతూ చిత్రవధ చేస్తోంది....

సాయంత్రం ఆరు గంటలు కావ స్తూంది. ఆఫీసునుంచి బయటపడి అలా బీచ్ వేపు బయల్దేరేను. ఇసుకలోకి దిగి ఓ మూలగా కూర్చున్నాను. అంతలో ఎవరో జంట నా ముందు నుంచే వెళ్ళి - కాస్సేంత దూరంలో కూర్చున్నారు. అప్రయత్నంగా అటే చూశాను .... ఇద్దరూ నవదంపతుల్లా వున్నారు, అసూయతో నా ఒళ్ళు వుడికిపోసాగింది. దృష్టి మళ్ళించి కెరటాల వేపు తిరిగేను .... నా ఖర్మ కాకపోతే ఏమిటిది? వూఁ అంటే చాలు మా వాళ్లు నాచేత మూడుముళ్ళూ వేయిం చేస్తారు....ఆపైన నేనూ వాళ్ళలాగే.... చూడవాడనుకుంటూనే మళ్ళీ ఆజంట వేపు చూసేను. నే నొక్కణ్ణి పక్కని వున్నానన్న ధ్యాసే లేదు వాళ్ళకి. అతుక్కుపోతున్నట్టు దగ్గరగా కూర్చొని ఏమిటేమిటో మాటాడేసు కుంటున్నారు. ఆమె నవ్వుతుంటే గల గలా నవ్వుతోంది. ఆ నవ్వు ఒకో అప్పుడు నిశ్శబ్దంగా పారే సెలయే రులా, రేకులు విప్పుకుంటోన్న గులా బీలా, రాగమయి అనురాగ వీణలా గంభీరంగా - సున్నితంగా, మధు రంగా వుంది. కెరటాల రొదలో వాళ్ళ మాటలు మాత్రం నా చెవికి అందటంలేదు.

వాళ్ళిద్దరూ భార్యాభర్తలే అయివుం టారు. అందుకే అంత స్వేచ్ఛగా నిర్భయంగా వెల్తుర్లో కూర్చున్నారు. ప్రేయసీ ప్రియులైతే ఏ చీకటి నీడ ల్లోనో, రాళ్ళ వెనుకనో నక్కివుండే వారు. వాళ్ళని చూస్తుంటే-చెప్పొద్దూ, నాకు బలే ముచ్చట వేసింది ... క్రమేపీ

"అతని" అదృష్టానికి నాలో ఈర్ష్య కూడా చెలరేగసాగింది. మంత్రముగ్ధుడిలా అటే చూడసాగేను. అలా ఓ గంట గడిచిందేమో .... అతనేదో చెప్తున్నాడు .... ఆమె మౌనంగా వింటోంది. వుండి వుండి ఏదో సమాధానం చెప్తోంది...."ఎంత అందమైన జంట!" అనుకున్నాను, మరోసారి. ఉన్నట్టుండి ఆమె ఎందుకో వెనక్కి తిరిగి నన్ను చూసింది. వెంటనే తల తిప్పేసింది .... నా కళ్లు ఒక్కసారి జిగ్గుమన్నాయి. నిస్సందేహంగా ఆమె ఎంతో అందగత్తె....కాని, ఆ ముఖం నాకు బాగా తెలిసిందే - ఆమె నాకు బాగా తెలుసు....ఎక్కడ? ఎలా?? మనస్సులో పేరుకున్న పొరల్ని ఒత్తిగించాలి....ఆ పొరల అట్టడుగున వున్న జ్ఞాపకాల తెరల్ని ఛేదించాలి .... ఎవరు....? ఎవరామె....?

అంతలో వాళ్ళిద్దరూ హఠాత్తుగా లేచి నా ముందునుంచి నడవసాగేరు, ఆ నడక....ఆ వయ్యారం....నే నెరిగినవే! ఎప్పుడు....? అలా ఇసుకలోంచి నడిచి రోడ్డుమీకి ఎక్కేరు, కనుమరుగయ్యేదాకా—కళ్లు మంటలు పుట్టేదాకా అటే చూసేను....అప్పుడు గుర్తొచ్చింది. ఆమె ఎవరో కాదు. రేఖ. శశిరేఖ! అవును శశిరేఖే!!

* * *

అయిదేళ్ళ క్రిందట....

అప్పుడు నేను బెజవాడలో వుండేవాడిని. ఇదే వుద్యోగం. ఇదే హోదా. ఓనాడు మా నాన్నగారి దగ్గర్నుంచి వుత్తరం వచ్చింది. "ఒరే అబ్బాయ్, ఫలానా నరసింహమూర్తిగారు నాకు ఫ్రెండ్. అతనికి ఓ అమ్మాయి వుంది. వెళ్ళి చూడు. నచ్చితే చూదాం" అవటాని రాసేరు. ఆ రోజో ఆ మర్నాడో ఆ ఫలానీ నరసింహమూర్తిగారింటికి వెళ్ళేను.

నరసింహమూర్తిగారికి గుణదలలో పెద్ద బంగళా వుంది. బంగళాగేటుకి "జిర్. నరసింహమూర్తి అండ్ కో; ఇంజనీరింగ్ కంట్రాక్టర్" అన్న బోర్డుంది. లోపల గేరేజ్‌లో పెద్ద కేడిలాక్ కారూ, పోర్టికోలో చిన్న బ్యూక్ కారూ వున్నాయి. దానిక్కాస్త ఎడంగా పంచకళ్యాణిలాంటి రాజ్‌దూత్ మోటార్ బైక్ వుంది. మేడ ముందు చక్కని పూలతోట వుంది. అందులోంచి నడిచి అరుగెక్కేను. నరసింహమూర్తిగారూ, వారి భార్యా నన్నెంతో ఆదరంగా ఆహ్వానించేరు. సోఫాలో కూర్చోబెట్టి కుశలప్రశ్నలు వేసేరు. కాసేపు అవీ ఇవీ మాటాడుకున్నాక మూర్తిగారి సతీరత్నం లోపలికి వెళ్ళి - మరో అయిదు నిమిషాల్లో మళ్ళీ వచ్చింది. ఆమె వెనగ్గా ఓ అమ్మాయి చిన్న ట్రేతో కాఫీ బిస్కట్లూ తెచ్చి నా ఎదురుగుండా వున్న టీపాయ్‌మీద పెట్టింది.

ఆ అమ్మాయి వేపు సర్వంగా

చూస్తూ "మా అమ్మాయి శశిరేఖ...." అన్నారు నరసింహమూర్తిగారు.

"నమస్తే" అందా కలకంఠి రెండు చేతులూ జోడించి.

"నమస్తే" అన్నాను ఓ క్షణంపాటు ఆమెకి కళ్ళప్పగించేసి.

ఆ తర్వాత ఆ అమ్మాయి వాళ్ళమ్మగారి పక్క సోఫాలో కూర్చుంది.

"మా అమ్మాయి గురించి గొప్ప చెప్పుకోవడం కాదుగాని, నాయనా! చిన్నప్పట్నించీ అది మహా తెలివితేటల్తో పెరిగింది. బియ్యే చదువుతున్నాదిప్పుడు. ఇంకో ఆర్నెల్లుపోతే చక్కా డిగ్రీ చేతికొచ్చేస్తుంది. వీణ వాయిస్తుంది, పాడుతుంది కూడాను...." అంటూ చెప్పుకుపోతూంది మూర్తిగారి సతీమణి.

"పాటే దేనా పాడిస్తే బాగుణ్ను!" అనుకున్నాన్నేను.

"హైస్కూల్‌నుంచి కాలేజీదాకా పాటల్లో ఆటల్లో పోటీల్లో ఫస్టుప్రయిజులన్నీ దీనివే!" అందామె.

"వూరుకో అమ్మా. నువ్వు మరీనూ...." అంది శశిరేఖ కాస్త




కోపం - కాస్త అలక కంఠంలో పలికిస్తూ

"ఏఁ, ఏఁ.... చెప్తే తప్పేం?"

నేను అమ్మాయిని సూటిగా చూడలేక పోతున్నాను గాని - అప్పుడప్పుడు చూసే దొంగచూపుల్లో ఆ అమ్మాయి చక్కటి పిల్ల - ఓ మాదిరి అందగత్తె అని నిర్ధారణ చేసేసుకున్నాను. నేనిన్నాళ్ళు కలలు కంటూన్న ఊహా ప్రేయసి ఈమేనని దృఢపర్చుకొన్నాను. సంతోషం నా గుండె నిండా నిండిపోయింది ...వెంటనే నాన్నగారికి 'ఎస్' అంటూ ఉత్తరం రాసెయ్యాలి. అనుకున్నాను.

మరో పావుగంటకి సెలవు తీసుకుందామని లేచేను. "అప్పుడప్పుడు మా ఇంటికిరా నాయనా!' అంది నా ఊహా ప్రేయసి తల్లి, "ఆదివారం మీ ఆఫీసుకి సెలవే-, రాకూడదూ చెస్ ఆడుకుందాం!" అన్నారు కాబోయే మామగారు. 'అసలావిడ' మాత్రం క్రీగంట నన్నో చూపుచూసి తలకిందికి దించేసుకుంది.

రూమ్‌కి చేరినవెంటనే మా నాన్న గారికి ఉత్తరం రాసేసేను. 'పిల్ల నచ్చింది. కట్నం తీసుకోవద్దు. చదువు పాడౌతుంది కనక ఆ అమ్మాయి పరీక్షలు పూర్తయ్యేవరకూ పెళ్ళి వీల్లేదు. ఈలోగా నేను హోటలు మెతుకులు తింటాను.' అంటూ రాసేను. ఆ రోజు నుంచీ ఉబుసు పోకపోవడం అంటే ఏమిటో తెలిలేదు నాకు. ఇంట్లో-ఆఫీసులో-ఎక్కడైనాసరే కాస్త వ్యవధి వుంటే చాలు....శశిరేఖ రూపాన్ని మనస్సులో నిలుపుకొనేవాడిని. రాత్రుళ్ళు కమ్మటికలలు కనేవాడిని... ఓ రోజు మా కాబోయే మామగారు మా ఆఫీసుకొచ్చేరు...." 'మీ నాన్న గారు ఉత్తరం రాసేరు బాబూ, చాలా సంతోషం!' అని కాసేపు ఇంకేవో మాట్లాడేక వెళ్ళిపోయేరు. థేంగాడ్!- అంటే కాబోయే మామగారికీ - అత్తగారికీ అల్లుడు నచ్చేడన్నమాట. అందుకేగా - ఆ సంతోషం! ఇంతకీ శశిరేఖ సంతోషించిందో లేదో! ప్ ముఖ్యంగా శశిరేఖ అభిప్రాయం నేను తెలుసుకోగల్గితే ఎంత బాగుణ్ను.... అంతలో మా ఎదురింట్లో ఏవో కేకలూ పెడబొబ్బలూ విన్పించేయి. కిటికీతీసి కిందకిచూసేను. అలాచూస్తే ఎదురింట్లో జరిగేదంతా మేడమీదున్న నాకు స్పష్టంగా కన్పిస్తుంది. ఇంతకీ నేను చూసిందేమంటే - ఎదురింటి రామారావుగారు ఆయనగారి భార్య మణి కేశపాశాన్ని ఎడంచేత్తో పట్టుకుని కుడిచేత్తో ఆవిడగారి వీపుమీద గుభీగుభీమని బాదుతున్నాడు. 'చెప్పు....చెప్పు.... చెప్తావా లేదా?' అంటూ గొంతుతో దాటే చెయ్యిజోరు కూడా ఒక్కొక్కమెట్టే ఎక్కువ చేస్తున్నాడు. ఆవిడగారుమాత్రం ఆ చెప్పేదేదో' చెప్పకుండా 'బాబోయ్ నాయనోయ్ చంపేస్తున్నారు బాబోయ్!' అంటూంది. ఠపీమని తలుపుమూసేను.

రామారావుగారికి పెళ్ళయి రెండేళ్ళైనా పూర్తికాలేదు. ఇంతట్లోనే మొగుడూ పెళ్ళాం కొట్లాడుకుంటున్నారంటే దాని అర్థం ? ఒకరి అభిప్రాయానికి ఇంకొకరి అభిప్రాయం సరిపడటం లేదన్న మాట ! దానికి రెండేళ్ళు కూడా అక్కర్లేదు.... భార్యాభర్తలు కొట్టుకు చావడానికి; ఒక్కరోజు చాలా దూ ? ? రామారావు స్థానంలో నన్నూ - ఆమె స్థానంలో శశిరేఖనీ ఒక్కసారి వూహించుకున్నాను. గుండె గుభేల్ మంది ఒళ్ళు ఝల్లుమని బరువెక్కి పోయింది. నాదాంపత్య జీవితంమాత్రం ఇలా కాకూడదు! ఎన్నటికీకాకూడదు!!- అనుకున్నాను.

ఓరోజు ఏమీ తోచక కృష్ణ ఒడ్డుకి వెళ్ళేను. తలవని తలంపుగా శశిరేఖ కన్పించింది. శశిరేఖతోబాటు మరో ఇద్దరు అమ్మాయిలున్నారు. నన్నుచూసి పలకరిస్తుందేమోనని ఆశపడ్డాను. కాని, నన్ను చూస్తూనే తలని మరోపక్కకి తిప్పేసింది. చాలాసేపు చూసి - ఇక లాభం లేదనుకొని నేనే ధైర్యం చేసేను.

"నమస్తే" అన్నాను శశిరేఖని చూస్తూ.

"నమస్తే" అంది శశిరేఖ కంగారుగా.

"కాస్త .... అలావస్తారా ? మీతో మాట్లాడాలి...." అన్నాను.

శశిరేఖ ఇబ్బందిగా తన ఫ్రెండ్స్ వంక చూసింది. 'శేరీ ఆన్ శశి. శేరీ ఆన్ !' అన్నారు వాళ్ళిద్దరూ ముక్త కంఠంతో.

ఇద్దరం ఓ రెండు ఫర్లాంగులు ముందుకి నడిచేం. ఇసుప కమ్మీలమీద మోచేతులు ఆనించి, అరిచేత్తో కుడి చెంపని నిమురుకుంటూ నిశ్చలంగా కృష్ణనీళ్ళని చూస్తోంది శశిరేఖ. మాట్లాడాలంటూ రమ్మన్నానుగానీ ఏం మాట్లాడాలో తోచటంలేదు నాకు. ఏదో ఒకటి మాట్లాడాలి....

"మా నాన్నగారికి వుత్తరంరాసేను. బహుశః మా నాన్నగారు ఈపాటికి మీ నాన్నగారికి కూడా వుత్తరం రాసే వుంటారు. మీకు తెలుసా?" అన్నాను.

దృష్టి మరల్చ లేదు శశిరేఖ.

"తెలుసు. ఏదో రాశార్ట" అంది.

నిర్విణ్ణుడినయ్యేను. ఘోరం! 'ఏదో రాయడం ఏమిటి ? ఏఁవిఁటీ అమ్మాయిగారి వుద్దేశ్యం ?

"ఆ 'ఏదో' ఏఁవిఁటో మీకు తెలుసా ?" అసలు సంగతి లాగుదామని.

"తెలుసు"

"మరి, మీ అభిప్రాయం ?"

"మా నాన్నగారి ఇష్టం ..."

"మీకంటూ ఓ ఇష్టం లేదా ?"

శశిరేఖ మౌనం వహించింది.

"ఏమంటారు ? మీరు నాకు నచ్చడం ఒకటే ముఖ్యంకాదు. నేను కూడా మీకు నచ్చాలిగా. ఏమంటూరు ?" అంటూ ఆశగా ఆమెవేపు చూసేను.

ఆమె తలెత్తి నిర్వికారంగా నా కళ్ళలోకి రెండు సెకన్లపాటు చూసి మళ్ళీ చప్పున తల దించేసింది.

"మాట్లాడరేం? మాట్లాడండి ప్లీజ్!"

శశిరేఖ నొచ్చుకుంటున్నట్టు చూసి "అబ్బె అదేం లేదు .... చెప్పేసిగా మానాన్నగారిష్టమే నాఇష్టమూనూ ...."

"మీ నాన్నగారిష్టం మీ ఇష్టం ఎలా గౌతుంది?"

ఆమె ఓ నిమిషం కింది చూపులు చూసింది. తర్వాత తన ఫ్రెండ్స్‌వేపు చూసింది. చటుక్కున నావేపు తల తిప్పింది. చెవులకున్న రింగులు దీపాల వెలుగులో తళుక్కుమన్నాయి. శశిరేఖ కళ్ళల్లోకూడా ఆ కాంతి ప్రతిఫలించిందేమో అనిపించింది. 'సారీ, లేటయింది ... నేను వెళ్తాను....' అంటూ నా సమాధానం కోసమైనా ఆగకుండా, గబగబనడిచి వెళ్ళిపోయింది. ఆ నడకలో ఎన్ని వయ్యారాలు.... ఎంత హుందాతనం!

ఉస్సూరంటూ నిట్టూర్చేను.

నేనడిగిన ప్రశ్నకిమాత్రం సరైన సమాధానం రాలేదు. అదే విచారం పట్టుకుంది నాకు. పోనీ, ఆ అమ్మాయికి సిగ్గు - కాబట్టి చెప్పలేదంటే ఎలా నమ్మడం! బి. ఏ. చదువుకుంటోంది. తల్లిదండ్రులకి ఒక్కర్తే కూతురు. బహుశా గారాబంగా పెరిగి వుండాలి. మనసులోని మాట చెప్పేసే గుణం ఈ పాటికి అలవడే వుండాలి. పోనీ - నేను నచ్చలేదా అంటే 'మా నాన్నగారిష్టమే నా యిష్టం...' అంటోందిగా. ఏమిటో ఈఆడాళ్ళు.... మనసులోనిమాట సరిగ్గా చెప్పరు. సగంచెప్పి మిగతా సగం వూహించుకోమంటారు....ఒకవేళ - నరసింహమూర్తిగారు శశిరేఖని ఈ పెళ్ళికి బలవంతంగా ఒప్పిస్తున్నారేమో! శశిరేఖ ఇంతకి ముందు ఎవర్నైనా ప్రేమించిందేమో....! అనుమానం అన్నది రావాలేగాని అది ఒదుల్చుకోవడం మహాకష్టం. చాలా గట్టి ప్రయత్నం చేసి — మనస్సు దిటవు చేసుకున్నాను.

ఆ రోజు ఆదివారం. ఉదయం ఆలస్యంగాలేచి సత్యజిత్‌రాయ్ సినిమా "చారులత" మార్నింగ్ షో చూసేను. భోజనంచేసి, మంచంమీద వాలేను గానీ - మనస్సులో ఆనాటి శశిరేఖ రూపం చెరిగిపోవడం లేదు. నేను ఆమెకి మనస్ఫూర్తిగా నచ్చినదీ లేనిదీ తెలుసుకోవడం ఎలా? అంచేత నరసింహమూర్తిగారింటికి వెళ్ళకతప్పదు. వెళ్ళినా "ఆమెగారు" నోరు విప్పుతుందా? ఆ నరసింహమూర్తిగారితో చదరంగం ఆడ్డానికి వెళ్తేనేం? వెళ్ళకపోతే ఏం? పదిసార్లు వాళ్ళింటికి వెళ్తే లోకువ అయిపోతానేమో! చాలాసేపు ఆలోచించేక ఓ నిర్ణయానికి వచ్చేను. నరసింహమూర్తిగారు రాజూ మంత్రీ ఏనుగూ గుర్రం శెగటూ అంటూ బోరు కొట్టినా - ఆయనగారి భార్యామణిగారు మీ తాతెవరు, మీ నాయనమ్మెవరు, మీ



మేనమామ తండ్రెవరు అంటూ వంశవృక్షంఆరా లోమహాబోరుకొట్టినా - శశిరేఖని చూడాలి! చూస్తే గాని నా ఆరాటం తగ్గదు. మండుటెండలో తార్రోడ్డుమీదున్నమామిడిపండులానాఒళ్లు వేడిగా వుడికిపోతోంది.

శశిరేఖ చల్లని చూపులు....దయగల దృష్టి నన్ను తాకాలి....గబ గబ లేచి స్నానం చేసేను. ట్రిమ్‌గా డ్రెస్ చేసుకుని కిందికి దిగేను.

గుణదల ఇంకా అరమైలు దూరం వుంది. స్కూటర్ని సాధ్యమైనంత నెమ్మదిగా పోనిస్తున్నాను. ఇద్దరు స్టూడెంట్సు సైకిల్ మీద డబుల్స్ వెళ్తూ నన్ను ఓవర్టేక్ చేసి - వెనక్కి తిరిగి నన్ను చూసి నవ్వుకోడం మొదలెట్టేరు. ఏక్సిలేటర్ ఇంకా స్లోడౌన్ చేసి పళ్ళు పటపట లాడించేసు. ర్రుయ్యమని తొక్కుకుంటూ చాలాముందుకి వెళ్ళిపోయేరు వాళ్ళు.... ఓపక్క నా బుర్రలోకి ఆలోచను గొడవచేస్తూ జొరబడుతున్నాయి .... ఇంకాసేపట్లో నరసింహమూర్తి గారి మేడ వచ్చేస్తుంది. "ఆర్. నరసింహమూర్తి అండ్ కో.. ఇంజనీరింగ్ కంట్రాక్టర్స్" అన్న బోర్డు తగిలించి వుండే ఇనుపకమ్ముల గేటు దగ్గర స్కూటర్ ఆపి హారన్ కొడ్తాను. పక్కనున్న ఔట్ హౌస్లోని పని మనిషో తోటమాలో వచ్చి గేటు తీస్తాడు. "అయ్యగారున్నారా?"



అనడుగుతాను. వుంటే వున్నారంటాడు. లేకపోతే లేరంటాడు. కాని, ఇవాళ ఆదివారం. నరసింహమూర్తిగారు తప్పకుండా ఇంట్లోనే వుంటారు. పోర్టికోలో వాహనం ఆపి, మెట్లెక్కి డ్రాయింగ్ రూంలోకి వెళ్తాను. మూలనున్న రికార్డ్ ప్లేయర్ లోంచి సాధారణంగా బాలమురళీకృష్ణగొంతుకో. రాజేశ్వర్రావు కంఠమో శ్రావ్యంగా వినిపిస్తూ వుంటుంది. చదరంగం బోర్డు ఎదురుగా పెట్టుకుని - ఓ చేత్తో "చెస్

ప్రాబ్లెమ్స్" పుస్తకం పట్టుకుని తీవ్రంగా ఆలోచిస్తూ కూర్చుంటారు మూర్తిగారు. సూదీదారం ముందేసుకుని, దిండు గలీబుకి డిజైనో, రుమాలు మీద అక్షరాలో చెక్కుతూ కూర్చుంటుంది ఆయన సతీమణి. ఏ మోటుమనిషి కంపోజ్ చేసిందో - ఏ బండమనిషి స్ట్రయిక్ చేసిందో-అంత కన్నా ఇంకే మహాత్ముడు బైండ్ చేసిందో - ఓ షేక్స్పియర్ నాటకాన్ని తామర తూడుల్లాంటి సుకుమారమైన చేతుల్తో అతి ఆప్యాయంగా పట్టుకుని, ఆ అక్షరాల్లో లీనమైపోయి వుంటుంది శశిరేఖ. నన్ను చూడగానే నరసింహమూర్తిగారు "రావోయ్, రా!" అంటారు. ఆయనగారి సతీమణి సూదీదారం పక్కన పడేసి, "ఏం బాబూ, ఇన్నాళ్ళకి జ్ఞాపకంవొచ్చేమా?" అంటుంది. మరి శశి....శశిరేఖ ఏమంటుంది? వెన్నెలకన్నా చల్లగా, మల్లెలకన్నా తెల్లగా - నవ్వి పలకరిస్తుందా? నన్ను చూసిన హర్షాతిరేకంతో - అందంగా వ్యాపించే నున్నని బుగ్గల మీది చిరునవ్వుని షేక్స్పియర్ "హామ్లేట్"తో కప్పేస్తుందా? ఏమో-ఆనాటి సంఘటనతో ఆ ఆశ నాకు లేకుండా పోయింది. పుస్తకానికి అతుక్కుని పోయివున్న కళ్ళని బరువుగా ఎత్తి ఓ జడపదార్థాన్ని - లేకపోతే వాళ్ళింట్లోని రెఫ్రిజిరేటర్నో - ఎలక్ట్రిక్ హీటర్నో - సోఫానో - రేడియోనో, గోడమీది పెయింటింగునో చూసినట్టు చూస్తుంది. మళ్ళీ మామూలుగా పుస్తకంలో మునిగిపోతుంది....

ఈ ఆలోచన రాగానే స్కూటర్కి సడెన్ బ్రేకు వేసేను. వెనక్కి పోదామా అనిపించింది ఓ క్షణం. తీరా ఇంత దూరం వచ్చి శశిరేఖని చూడకుండా వెళ్ళిపోవడమెలా? మళ్ళీ స్కూటర్ స్టార్టు చేయబోయేంతలో - "రండి బాబూ!" అంటూ గేటు తెరుస్తూన్న తోటమాలి కన్పించేడు. ఆలోచిస్తూనే ఇంతదూరం వచ్చేశానా అని ఆశ్చర్యపోతూ లోపలికి వెళ్ళేను, పోర్టికోలో స్కూటర్ ఆపి మెట్లెక్క సాగేను. గేటు మూసిన తోటమాలి పరుగు పరుగున వచ్చేడు. వాడి ముఖం చిచ్చుబుడ్డీలా వెలుగుతున్నాది.

"అయ్యగారున్నారా?" అన్నాను.

"లేరుబాబూ. అయ్యగారూ, అమ్మగారూ సుట్టాల్ని దిగబెట్టడానికి టేశన్కెల్లేరు...."

చిన్నమ్మగారున్నారా?"

"వున్నారు. లోపలికెల్లి కూకోండి బాబూ!" అన్నాడు హుషారుగా.

వాడి మాటల్నిబట్టి ఈ ఇంట్లో నేను ముమ్ముందు సంపాదించబోయే స్థానం సంగతి వాడిక్కూడా తెల్సిపోయిందన్నది నాకు బోధపడింది. నవ్వుకుంటూ డ్రాయింగ్ రూంలోకి వెళ్ళి సోఫాలో కూర్చున్నాను. లోలోపల నాకు చాలా సంతోషంగా వుంది. శశిరేఖతో ఏకాంతం ఎంత అదృష్టం! ఇదే మంచి సమయం.

మొదట్లో నేననుకున్నట్టు కాక - రికార్డ్ ప్లేయర్‌నుంచి 'కంసెప్టెంబర్' మ్యూజిక్ వస్తోంది. గాలికి పల్చటి తెరలు అటూ ఇటూ కదుల్తున్నాయి. ఎక్కడో సన్నగా నీళ్ళ చప్పుడు. డ్రాయింగ్ రూంకి బహుశా అటువేపు స్నానాలగది వుందేమో। ఒక్కసారి మత్తుగా కళ్ళు మూసేను. స్నానం చేస్తోన్న శశిరేఖని వూహించుకోడానికి ప్రయత్నించేను. కాని అది అసాధ్యం



అయింది. చీరచెంగుని బుజాలచుట్టూ కప్పుకుని పెద్దము త్తయిదువలాకనబడే శశిరేఖే నాకు దర్శనమిస్తోంది.... సిగరెట్టు వెలిగించి పొగమేఘాల్లో దిలేను ...అంతలో నీళ్ళ చప్పుడు ఆగిపోయింది. తలుపు గబాలున తెరిచిన చప్పుడూ ఆవెంటనే మూసినచప్పుడూ విన్పించేయి. తర్వాత 'సూరమ్మా, సూరమ్మా' అంటూ పనిమనిషిని పిలుస్తోన్న శశిరేఖ కంఠం విన్పించింది. ఆ సూరమ్మ గొంతుమాత్రం వినబడలేదు. చప్పుడైతే లోపల గుమ్మంవేపు చూసేను. సూరమ్మ కోసం వెతుకులాడే కళ్ళతో-తడి ఒంటిమీద పల్చని తడిచీరతో - అక్కడ నిలబడ్డ శశిరేఖ నన్నుచూడగానే గిరుక్కున వెనక్కి తిరిగి దాదాపు పరిగెట్టినంత పనిచేసింది. ఈ హడావుడిలో నా చేతిలోని సిగరెట్టు కాస్తా నేలపాలైంది.

మళ్ళీ నాకు భయం పట్టుకుంది. నేరకపోయి - కానివేళలో వచ్చేనురా భగవంతుడా అని తిట్టుకున్నాను. అసలె - మెతకమనిషి... ఈ సంఘటనతో మరి మొహం చూపించదేమో! నాకు మతిపోయినట్టయి దిగాలుగా కూర్చున్నాను.

"కాఫీ తీసుకోండి" అన్న శశిరేఖ మాటల్తో ఈ లోకంలోకి వచ్చిపడ్డాను.

ఎదురుగా శశిరేఖ. గులాబీరంగు టెర్లిన్ చీరా అదేరంగు జాకెట్టూ ధరించింది. ముఖంలో అందంగా హుందాగా వుండే గంభీరత. ఒంగి టీపాయ్‌మీద కాఫీకప్పు పెడ్తోంటే ఆమె ఒంటి వాసనలు నా నాసాపుటాల్లోకి చరచర ప్రవేశించేయి. కాఫీ కప్పు తీసుకొని ఒక్కగుక్కలో తాగేసేను.

"మీగది నాకు చూపించరూ?" అన్నాను.

"రండి" అంటూ మేడమెట్లవేపు దారితీసింది. ఆమెని అనుసరించేన్నేను. ఓ చోట ఆగి 'ఇదే నా గది అంటూ తలుపు తీసింది. లోపల ఒక మంచం, పుస్తకాల రేక్, చిన్న టేబిలూ, మూడు నాలుగు కుర్చీలూ వున్నాయి. ఫేన్ ఆన్‌చేస్తూ 'కూర్చోండి' అంది.

రేక్ దగ్గరకివెళ్ళి ఏమేం పుస్తకాలున్నాయో చూసేను. దాన్నిండా ఇంగ్లీషు పుస్తకాలే వున్నాయి. సామర్సెట్ మామ్, హెమింగ్‌లే, స్టీన్‌బెక్, జాక్‌లండన్, లారెన్స్, టేగోర్, ఆర్. కె. నారాయణ్ రాసిన పుస్తకాలు ఎక్కువగా వున్నాయి. 'మంచి టేస్టే!' అనుకున్నాను.

"క్లాసు పుస్తకాలు చదవడమే మనవాళ్ళకి ఈ రోజుల్లో అబ్బురం. అలాంటిది - మీరు అవీ ఇవీ చదవడానికి ఎలా తీరుబాటుచేసుకున్నారో!?" అన్నాను సగం ప్రశ్నలా, సగం ఆశ్చర్యార్థకంలా.

"తీరుబాటుదేముంది? ముందు

ఇంటరెస్ట్ అన్నది వుండాలి" అంది తను కూడా నా ఎదురుగా కుర్చీలో కూర్చుంటూ.

నేను గొంతు తడి చేసుకున్నాను. పళ్ళల పొదిలోంచి ఒక్కొక్కటే తీసి ఆమె మీదకి ప్రయోగించడానికి నన్ను నేను సిద్ధం చేసుకున్నాను.

"నేనివాళ మీతో ఓ ముఖ్యమైన విషయం మాట్లాడ్డానికి వచ్చేను.... దీని మీదే మనిద్దరి భవిష్యత్తు ఆధారపడి వుంది. ఏమంటారు?"

"అడగండి" అంది.

"ఆవేళ సాయంత్రం నేనడిగిన ప్రశ్నకి సమాధానం ఇవ్వకుండా వెళ్ళి పోయేరేం? సిగ్గా? ఇష్టం లేకా?"

శశిరేఖ నా వేపు చిరునవ్వుతో చూ ంది. "అదేం కాదు; అప్పటికే ఆలస్యమైపోయింది ... పైగా ఫ్రెండ్స్ వున్నారు ..." అంది.

ఈ సమాధానం నాకు సంతృప్తి కలిగించలేదు. పైగా నా ఆత్రుతని మరింత ఎక్కువ చేసింది. "పోనీ, ఇప్పుడు చెప్పండి .... నేను మీకు నచ్చేనా లేదా?" అన్నాను రెట్టిస్తూ.

నన్నే సూటిగా చూస్తున్న శశిరేఖ ఆ మాటతో దృష్టి పక్కకి మళ్ళించింది. అంతవరకూ నిశ్చలంగావున్న అందమైన ఆమె ముఖాన్ని - ఏవో కనిపించని గీతలు అంత అందమైనది కాకుండా చేసేయి. నా ప్రశ్నకి ఆమెలో చిరాకు పుట్టుకొచ్చిందేమో ... అది సిగ్గుమాత్రం కాదని నా అనుమానం.

"మీకు చెప్పేనుగా....మా అమ్మా నాన్నా ఎలా అనుకుంటారో ఆ ప్రకారంగా నడవడమే నా ధర్మం. వాళ్ళ ఇష్టమే నా ఇష్టం!" అంది.

ఏం దారి? ఏం చెయ్యడం?

సరే, నేనంటే మీకు ఇష్టమేనని అనుకుంటాను. మా వాళ్ళతో చెప్పి పెళ్ళిని మీ చదువు పూర్తయ్యేవరకూ వాయిదా పడేలా చేస్తాను. చదువు పూర్తయిం తర్వాత ఏదైనా ఉద్యోగం చెయ్యాలన్న సరదా మీకుందా?" అన్నాను వాతావరణాన్ని కాస్త ఆహ్లాదంగా మార్చుదామని,

కాని, శశిరేఖ ముఖకవళికలు ఏమాత్రం మారలేదు. కనీసం మొహంలో కొంచెం ఎర్రదనమేనా రాదా అనుకున్నాను. అదీలేదు. చాలా నిరుత్సాహ పడ్డాను.

"అప్పటి సంగతికి ఇప్పుడేం తొందర?" అంది నిర్లిప్తంగా.

దాంతో నాలోని ఉత్సాహమంతా పూర్తిగా నీరు కారిపోయింది. తమాయించుకుని కూర్చున్నాను.

"అంత సీరియస్‌గా వున్నారేం?"

"అబ్బే లేదే!"

"నవ్వితే మీరింకా అందంగా వుంటారు" అన్నాను లేస్తూ.

ఈసారి మనస్ఫూర్తిగా నవ్వింది. అమ్మయ్య - అనుకున్నాను. తను కూడా లేచి నిలబడింది.

పెళ్ళింకా ఆరునెలలుంది. అందాకా ఓ చిన్న ము........!" అంటూ ఆమె

వేపు తిరిగేను. కాని అలా జరగలేదు. జరగకముందే చరాలున నాలుగడుగులు వెనక్కి వేసి 'దయచేసి మీరు వెళ్ళిపొండి' అంది శశిరేఖ.

నా గుండెల్లో పిడుగులు పడ్డాయి. వెధవపని చేసేననుకొంటూ రెండు క్షణాలలాగే నిలబడిపోయేను.

"క్షమించాలి .... తొందరపడ్డాను" అన్నాను.

"ఫర్వాలేదు." అంది. గొంతులో అదే నిర్లిప్తత. అదే నిర్వికారం.

"నా ఈ ప్రవర్తన మీ అభిప్రాయాన్ని మార్చిందా, శశీ ?" అన్నాను మొహంలోకి గుచ్చి గుచ్చి చూస్తూ.

"లేదు"

"థాంక్స్"

"నో మెన్షన్"

"పెళ్ళి వచ్చేవారమే ఏర్పాటు చేయిస్తే మీకేమేనా అభ్యంతరమా ?"

"మా నాన్నారిని కనుక్కోండి"

"అమ్మయ్య" అని వూపిరి పీల్చుకున్నాను.

"నన్ను పోర్టికో వరకూ దిగబెట్టరూ ?" అన్నాను సిగరెట్టు తీసి వెలిగించుకుంటూ.

అమ్మాయి అందమైంది. ఆరోగ్యంగా వుంది. చదువు కున్నది. చదువుకుంటోంది కాని, ఏమిటీ వింత

---


## ఆంధ్ర పాఠకలోకానికి 'విజయబుక్స్'వారి కానుకలు

ట్రెడిషనల్ ఇండియన్ కల్చర్ అండ్ అదర్ ఎస్సేస్ (ఆంగ్లం) రచన : శ్రీ వి. ఆర్. నార్ల — రు. 20—00

స్టడీస్ ఇన్ ది హిస్టరీ ఆఫ్ తెలుగు జర్నలిజం (ఆంగ్లం) వివిధ ప్రసిద్ధ రచయితల వ్యాసాలు, శ్రీ నార్ల షష్ట్యబ్ది ఉత్సవ సంఘ ప్రచురణ. — రు. 15—00

అల్పజీవి (నవల) శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రి — రు. 4—00

ఆరు సారా కథలు శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రి — రు. 2—00

ఇల్లాలి ముచ్చట్లు (వ్యాసాలు) శ్రీమతి పురాణం సీత — రు. 4—00

ఆరాధన (నవల) శ్రీమతి కోమలాదేవి — రు. 4—00

సృష్టిలో తీయనిది (కథలు) శ్రీ వాకాటి పాండురంగారావ్ — రు. 3—00

కలకంఠి (ఇతర కథలు) శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రి — రు. 2—50

వివరాలకు ; "విజయ బుక్స్" మొగల్రాజపురం—విజయవాడ-2కు వ్రాయండి

ప్రవర్తన? సహజంగా స్త్రీల్లో కన్పించే లక్షణాలేవీ కన్పించవేం? పెళ్ళి జీవిత సమస్య. ఎలాంటి స్త్రీకయినా అందమైన సిగ్గు తెప్పించే సంఘటన. ఆ విషయాలు మాట్లాడ్తే - ఎవరి పెళ్ళో అన్నట్టు ఎంత ముభావం? అసలలా వుండగలగడం సాధ్యమా? స్త్రీ సహజమైన ఇన్‌స్టింక్ట్స్ ఈ మెలో లోపిం చేయా? అలాంటి అమ్మాయితో కాపురం సుఖప్రదం అవుతుందా?- ప్రశ్నలు జోరీగల్లా నన్ను చుట్టేయి.

ఎదురుగా నిలబడ్డ శశిరేఖని మళ్ళీ చూసేను. ముఖంలో కోపం, భయం, అసహ్యం నాకు స్పష్టంగా కన్పించేయి.

"పెళ్ళి ఎలాగూ నిశ్చయమైంది గదా - మరీ అభ్యంతరం ఎందుకు?" అన్నాను ఆమె వేపు జరుగుతూ.

శశిరేఖ మరింత వెనక్కి వెళ్ళింది. మరింత భయంగా చూసింది; డ్రాక్యులాని చూసినట్టు. 'పదండి' అంటూ గబగబ మెట్లవేపు నడిచింది. నేనూ వుస్సురంటూ అటే నడిచేను.

పోర్టికోలో ఆగేం ఇద్దరం....

అంత వరకూ మౌనం....

రెండు నిమషాలపాటు నిశ్చలంగా నిలబడి నిదానంగా శశిరేఖ వేపు చూసేను.

"క్షమించండి శశిరేఖా. ఓ విషయం నిస్సంకోచంగా చెప్తున్నందుకు ఏమీ అనుకోకండి. నా మనస్సు మార్చుకున్నాను, మీ నాన్నగార్ని మీ కోసం వేరే సంబంధం చూడమనండి....!"

అని ఆగి ఆమె ముఖంలోకి చూసేను. అదే నిర్లిప్తత. అదే మౌనముద్ర.

చరాలున స్కూటర్‌ని స్టార్ట్ చేసి రయ్‌మని గేటు వేపు దూసుకుపోయేను.

శశిరేఖ అనే పెద్ద పులిలో ఇరుక్కోకముందే నన్ను నేను రక్షించుకున్నానని సంతోషించేను....

ఇదీ అయిదేళ్ళ కిందటి కథ....

* * *

అప్పటి శశిరేఖకీ ఇప్పటి శశిరేఖకీ ఎంత తేడా! ఎంత ఆశ్చర్యకరమైన మార్పు? అప్పుడు నిశ్చలంగా వుండే చెరువులా స్తబ్ధంగా వుండేది. ఇప్పుడో- గలగలా పారే సెలయేరులా నృత్యం చేస్తోంది. అప్పుడు భయంతో ముకుళించుకుని వుండే మల్లె మొగ్గలా వుండేది. ఇప్పుడో రేకులు అర విరిసిన మల్లెపూల జల్లులా వుంది.

ఎలా వచ్చిందీ మార్పు?

ఏమిటీ రహస్యం!

నాకేం అంతుపట్ట లేదు.

మా ఇంటి పక్క శేషగిరిరావు గారని ఒకాయన వున్నాడు. ఆయ నిలాంటి విషయాల్లో మాంచి అనుభవజ్ఞుడు. విషయం అరటిపండు ఒలిచినట్లు చెప్పి ఏమిటో వివరించమన్నాను. ఆమెలో ఈ మార్పు హఠా

త్తుగా వచ్చిందా? లేక నా దృష్టిలోనే ఏదేనా లోపం వుందా?— అనడిగేను.

ఆయన నేను చెప్పినదంతా సావధానంగా విన్నాడు, విని— పెద్ద వేదాంతిలా గంభీరంగా ముఖం పెట్టి — నిశ్శబ్దంగా నవ్వేడు.

కాని, జవాబు చెప్పలేదు.

చెప్పమని నేను మరీ బలవంతం చేస్తే— "చెప్పడానికేం వుంది గురువుగారూ! అదంతే!" అని మాత్రం అన్నాడు.

నాకింకా పెళ్ళి కాలేదు,

నచ్చే పిల్లకోసం మావాళ్ళూ నేనూ మా ప్రయత్నాలు మేం చేస్తూనే వున్నాం.

నచ్చే పిల్ల దొరకుతుందో దొరకదో!

దొరికిన పిల్ల నచ్చుతుందో నచ్చదో!!

...


## సరియైన అడ్రసు

మాచవరం పోస్టు
విజయవాడ-4

**JYOTI**
**MACHAVARAM P. O**
**VIJAYAWADA-4**

ఆఫీసు మాచవరంకు మార్చామన్న సంగతి ఇదివరకే తెలియపర్చాం. కాని, ఇంకా కొంతమంది పాఠకులు, రచయితలు, ఏజంట్లు బకింగ్‌హామ్ పేట పోస్టు విజయవాడ-2 అనే రాస్తున్నారు. ప్రక్కనే ఇచ్చిన సరైన అడ్రసను గమనించవలసిందిగా కోరిక.



# ఒక్క పది నిమిషాలు

ఉషశ్రీ

"జూదం వేరూ, చెలగాటం వేరూ" అని, భార్యవైపు మెల్లగా చూపులు నడిపి.

"జీవితంతో కొందరు జూదమాడితే, జీవితమే కొందరిని జూదమాడిస్తుంది. అలానే కొందరు దానితో చెలగాటమాడితే, అది కొందరితో చెలగాటాలాడుతుంది."

సిగరెట్ పొగ సన్నగా వదులుతూ గంభీరంగ సాగించాడు ప్రసంగాన్ని రంగారావు.

"మీరు చెపుతున్నది దేన్నిగురించో అంతుపట్టడం లేదు" అంది సుందరి.

భర్త పడుకున్న పడకకుర్చీ వార కూర్చుని, తమలపాకులు సర్దుతూ, మధ్య మధ్య వున్న ఎండుటాకులు పక్కగా ఉంచుతూ.

"నేను నీ పాణిగ్రహణ మహోత్సవం జరిపేవరకూ, మన జీవితం శతశరత్తుల బంధంగా అయేవరకూ నేను జీవితంతో జూదం ఆడాను!

అని, చేతిలోని కాఫీకప్పు కింద ఉంచి, సిగరెట్ పీల్చు పీల్చాడు.

"ఆ తరువాత"

అంటూ, అతి విచిత్రంగా తల తిప్పింది సుందరి.

సుందరి తల తిప్పడంలో ఆమె కన్నులుకూడా అతి వయ్యారంగా నడిచాయి. నడిచి, నడిచి వాలుగను అయాయి.

ఆ సమయంలో ఆమె చిటికెన వ్రేలికి తొడిగే తమలపాకు చిలకకూడా ఊగిసలాడింది.

"ఆ తరువాయి పెద్దమ్మాయి పుట్టే వరకూ జీవితం జీవితంగానే సాగింది"

"ఆ తరువాయి...."

అని, పెదవులు మాత్రమే కదిలే నవ్వు నవ్వింది.

"తరువాయి జీవితంలో కొత్త మలుపు వచ్చింది, అది జీవితంలో జూదమూ కాదు, చెలగాటమూ కాదు."

"మరి యిప్పుడో!"

అంది, అతి అభిరామంగా మెడ తిప్పి, కన్నులలో తళుకులు నడిపిస్తూ, చిటికిన వ్రేలికి తొడిగిన తమలపాకు చిలకలో వక్కపొడి, ఏలకాకులూ, కుంకుమపువ్వూ, జాజికాయ, జాపత్రి వేసి, అతని నోటి కందిచ్చింది. ఆ సమయంలో ఆమె పెదవులపై కదలియాడే నవ్వు, కన్నులలో నాట్యం చేసింది.

సుందరి నవ్వడం రంగారావు చూడలేదు.

సాధారణంగా ఆమె నవ్వదు.

ఆ ముఖం ఎప్పుడూ నవ్వుతున్నట్లే ఉంటుంది.

నిరంతర దరహాస శోభామయ వదనంలో ప్రత్యేకం ఆ క్షణంలో చిరునవ్వు విసిరిందనికానీ, విరిసిందని కానీ అనడం కష్టం.

అయితే, నవ్వినప్పుడు మాత్రం ఆమె బుగ్గలలో చిన్ని చిన్ని సుడులు తిరుగుతాయి. అంతే! - అదేగుర్తు - సుందరి నవ్వుతున్నది అని తెలియడానికి. ఎందుకింత చెప్పాలీ అంటే.

ఆమె నవ్వుతున్నప్పుడు విచిత్ర ధ్వనులేం రావు.

వికట స్వరాలూ పలకవు.

మరి ఎలా గ్రహించడం?

ఆ నీలి నయనాలు మరింత మెరుస్తాయి.

పెదవులు కొద్ది ఆర్ద్రాలయి కదులుతాయి, పక్కకి.

స్పష్టంగా మనకి కనిపించేయి - ఆమె బుగ్గలలో సుడులు.

మరి యివన్నీ కంటికి కనిపించేవే కాని, చెవికి తగిలేవి కావు. కావు కననే ఆమె ముఖంలోకి చూడగల

అదృష్టవంతులకి కాని - ఆ దరహాసం అందదు.

# 2

"మా అమ్మ నవ్వుతుంటే యెంత బావుంటుందో"

అని ఫకాలున నవ్వుతుంది, పెద్ద కూతురు కళ్యాణి.

అయితే అది తండ్రి పోలికను పుణికి పుచ్చుకు పుట్టింది.

"మరి నువ్వు కూడా అమ్మలా నవ్వ గలవా?"

అని, బుగ్గ పుణుకుతాడు, రంగారావు.

"నాన్నలా ఉండే అమ్మాయి అమ్మలా ఎలా నవ్వగలదోయ్" అని కిలకిల నవ్వుతూ నాన్న వొడిలో వాలుతుంది.

నాన్న దగ్గర కూర్చుని అక్క నవ్వుతోంది కనక, కోపం వచ్చి అమ్మ వడ్డీమీద వాలి గట్టిగా నవ్వుతాడు దాని తమ్ముడు.

ఆ యిద్దరి నవ్వులూ బృందగానంగా సాగుతూంటే, భార్య ముఖంలోకి చూస్తూ, గుండె నిండుగా సంతోషిస్తాడు రంగారావు.

పెళ్ళయిన నాటినుంచీ కాకపోయినా, పెద్ద పిల్లకు మూడో యేడు వచ్చిన నాటినుంచీ గతించిన వేసవి కాలం సాయం సంధ్యలన్నీ ఆ నవ్వుల లోనే గడిచిపోయాయి. సంధ్యారుణ శోభలా నిత్య నూతనంగానే ఉండేది సుందరి దరహాసం.

చిరుగాలి తరగలు కదులుతూంటే మల్లి పందిరి పులకించి నవ్వేది. ఆ నవ్వుకి ధ్వని ఉండేది- ఆకుల గలగలలు. మల్లి నవ్వితే ఆ గలగల ధ్వని ఉంటుంది. మా సుందరి నవ్వితే ఆ ధ్వనీ ఉండదు- అనుకుంటూ భావాంబర వీధి విహరణంలో ఉన్న రంగారావు ఆనంద మేఘాలలో తేలియాడే వాడు.

నిన్న సాయంత్రం కూడా అలా తేలి, తేలించాడు రంగారావు. కాని- ఈ సాయంసంధ్యలో -

పరమ గంభీరంగా - జీవితం - జూదం - చెలగాటం - అంటూ ఆరంభించాడు.

అయితే - అనుదినం జరిగే "చిరునవ్వుల సంసారి" రూపకంలో ప్రధాన భూమికలు నడపవలసిన కళ్యాణీ, దాని తమ్ముడూ ఆపూట అక్కడ లేరు.

అంచేత ఈ నాటకంలో ఎలా నటించాలో తెలియక తికమక పడవల సిన అవస్థ వాళ్ళకి లేదు.

# 3

"వింటున్నావా"

అన్నాడు, శూన్యంలోకి నది చే సిగరెట్ పొగను చూస్తూ రంగారావు.

"వింటున్నా"

అంది, చేతిలో ఉన్న లేత తమల పాకు ఈనె తీస్తూ సుతారంగా.

"కాదే - వెర్రిదానా...."

అని, మరింత గాంభీర్యం మేళవించి, సిగరెట్ విసిరి, కుర్చీలోంచి లేచి, మళ్లి పందిరిదాకా నడిచాడు.

కొద్దిగా వణికింది, సుందరి గుండె లోపలి చల్లని పొర.

ఆ చలనంలో ఆమె బుగ్గలలోని సుడులు అదృశ్యమయాయి.

కొనసాగిన ముక్కు చివర ముత్యం నిలిచిన స్వేదబిందువు నేలకు రాలింది.

కనులలో కదిలే కమనీయ వినీల కాంతిలో ఒకవన్నె దిగజారింది. చేతిలో బంగారు కాంతులీనే తమలపాకులు అక్కడే ఉంచి, అతని వెనకాలే నడిచింది—ఆమె. అంతే! ఆ మనస్సు ఆలోచనా మేఘాలను మాత్రం దరి జేర నివ్వలేదు.

సాధారణంగా -

ఆలోచనల సాలీడుని మనస్సులో చేరనివ్వడంకానీ, ఆ తరువాయి సాలిగూడు పోస్తుంటే చూస్తూ ఊరుకుని మనస్సుని హింసించడం కానీ, అయిదారేళ్ళుగా సుందరి ఎరగని విషయం.

నిశ్చింతగా నిద్రనుంచి ప్రభాతానికే లేవడం- గడియారం తొమ్మిది గంటలు కొట్టకపోయినా, ఆకాశవాణి ప్రసార సమాప్తి చెప్పి సెలవు తీసుకోకపోయినా- (విద్యుత్ సరఫరా అంతరాయంవల్ల-) ఇంటిపని, వంట పని పూర్తిచేసి, పిల్లలకూ, భర్తకూ ఆరగింపు సాగించడం, వాళ్ళు తృప్తిగా త్రేన్చి, లేచాక-పిల్లల్ని బడికీ, భర్తని కాలేజీకి పంపి, సింహద్వారం మూసేసి వచ్చి, ఒక్క పది నిమిషాలు విశ్రాంతిగా నడ్డివాల్చి, అప్పుడు భోంచేసి—

ఆ భోజనానికి వెళ్ళబోయేముందు, తన మందిరంలో వున్న సింహవాహనా రూఢయైవున్న రాజరాజేశ్వరికి చేతులు జోడించి, ఒక్క పాట పాడుకుని, భోజనం చేయడం, వంటిల్లు అద్దంలా ఉంచి, వచ్చి మడతమంచం మీద ఒకగంట నడుంవాల్చే యత్నంలో మూడు తమలపాకులు చేత్తో అందుకుని, దానికి అవసరమయిన అనుపాన సామగ్రి తీసుకోవడం .... ఆ తరువాయి కొత్త పత్రికో, సరికొత్త నవల వస్తే అదో కాస్సేపు చదివి, వీలు వెంబడి పిల్లగౌనుమీదనో, తన చీర అంచుకో రంగుదారాలతో లేసు పని సాగించడం....

అలా సాగుతూండగా - పిల్లలిద్దరూ స్కూల్‌నుంచి వస్తారు.

వాళ్ళకు అన్నం పెట్టి మళ్ళీ స్కూల్‌కి పంపి కూర్చునేసరికి, పక్కింటివారి రత్నావళి సంగీతం నేర్చుకోవడానికి వస్తుంది.

పాట నేర్చుకోవడం పావుగంటే - అయినా ఆ పాట నేర్పడానికి ముందు కొంతసేపు సుందరి లలితాభిరామాయణం, నేర్చుకున్నాక రత్నావళి విశేషాల వివరణ కొంతసేపూ సాగేసరికి, పొద్దు వాటారుతుంది.




చిన్ని డ్రాయరుమీది బుల్లి గడియారంలో పెద్ద ముల్లు అరుదాటి, చిన్నముల్లు నాలుగు దగ్గరకు రాబోతూ ఉంటుంది.

అప్పటికి పక్కవాటాలోని హేమలతగారింట్లో కుంపటి అంటిస్తున్న శబ్దం వినిపిస్తుంది.

అప్పుడులేచి, నెమ్మదిగా రత్నావళిని సాగనంపి, కుంపటి అంటించే సరికికానీ, కాఫీ డికాషన్ దిగుతుండగా కానీ పిల్లలిద్దరూ వస్తారు.

ఆ యిద్దరూ, ఆ రోజు స్కూల్లో చేసిన తమాషాలు, అల్లరు అన్నీ వినిపిస్తారు. వాళ్ళ మేష్టారి కోపాన్ని, పక్కవారి తెలివితక్కువ తనాన్ని వివరిస్తుంటారు.

తన పని తను సాగిస్తూనే, సుందరి నవ్వుతూ—

"అందరినీ అలా ఆడించి అల్లరి చేస్తే, నలుగురూ ఏమనుకుంటారమ్మా, తప్పుకాదూ. రంగారావుగారి పిల్లలు మంచివాళ్ళు, తెలివికలవాళ్ళు అనిపించుకోవాలి" అని బుజ్జగిస్తుంది.

"రంగారావుగారి పిల్లల్ని అలా అనుకోరు. సుందరమ్మగారి పిల్లలు చాలా మంచివాళ్ళు. శ్రద్ధగా బడికి వస్తారు. మంచిగా చదువుకుంటారు. బుద్ధిగా యింటికివెళ్ళి అమ్మ చెప్పినమాట

వింటారు- అనుకుంటారు. అంతేకాదు తమ్ముడూ...."

అని నవ్వుతుంది, కళ్యాణి.

"అలా అనుకోరులే"

అని,అక్కను వెక్కిరిస్తూ దొడ్లోకి పారిపోతాడు.

వాణ్ణి తరుముతూ కళ్యాణి వెడుతుంది,

వాళ్ళిద్దరూ అలా కాస్సేపు ఆడుకుంటారు.

అప్పటికి రంగారావు వస్తాడు.

ఇంటికిరాగానే భర్త అవసరాలు చూసి, కాఫీ యిచ్చి, వంటపనిలో పడుతుంది.

అంతవరకూ రంగారావు పిల్లలిద్దరినీ కూర్చోబెట్టుకుని కబుర్లు చెపుతూ, వాళ్ళ చదువుల విషయంలో కొంత పరీక్ష చేస్తాడు.

వంట పూర్తికాగానే సుందరికూడా వాళ్ళ దగ్గరకు చేరుతుంది.

అమ్మ రాగానే పిల్లలిద్దరూ ఇంట్లోకి వెళ్ళిపోతారు.

అమ్మా - నాన్నా మాట్లాడుకుంటుంటే కల్యాణీ - తమ్ముడూ కబుర్లు చెప్పుకుంటూ ఉంటారు.

ఈ కార్యక్రమం పూర్తి అయేసరికి ఎనిమిదిగంటలవుతుంది. సరిగ్గా ఎనిమిదింటికి భోజనాలకు లేస్తారు.

భోజనాలయాక అరగంటసేపు తాంబూలసేవనం సాగుతుంది. ఆ సమయంలో రంగారావు పిల్లలకు కొన్ని విజ్ఞానవిశేషాలు వివరిస్తుంటాడు.

ఎనిమిదిన్నర అవుతూండగా పిల్లలిద్దరూ పుస్తకాలు తీసుకు కూర్చుంటే సుందరి వాళ్ళకి పాఠాలు చెపుతుంది. రంగారావు తన పుస్తకాలుతీసి, కాలేజీలో మరునాటికి అవసరమయిన పాఠంలో విశేషాలు చూసుకుంటాడు.

రేడియో యింగ్లీషు వార్తలు ముగిస్తుంది.

పిల్లల చదువు పూర్తి అవుతుంది.

అప్పుడు సుందరి రేడియో దగ్గర పడక కుర్చీలో పడుకుని తలగడామీద తలఆన్చి దినపత్రిక తిరగేస్తూండగా, రంగారావు పెద్దదీపం తీసేసి. చిన్న దీపం స్విచ్ వేస్తాడు.

ఈ దినచర్యలో సాధారణంగా మార్పురాదు.

ఒకవేళ మార్పువచ్చినా అది అంతగా విపరీతమయినది కాదు.

అయితే అలా గడియారంలా సాగిపోతున్నాజీవితంమాత్రంయాంత్రికంగా సాగుతున్నట్లు ఒక్కరికీ అనిపించదు.

మనుషులు యంత్రాల్లామూ ఉండరు.

ఎప్పటికప్పుడు కొత్తగానే నడుస్తుంది రోజు - ఏటా వచ్చే దీపావళిలా, సంక్రాంతిలా ... నిత్య వసంత శోభ వెల్లివిరుస్తూనే ఉంటుంది. అది ఆ భార్యా భర్తల మధ్య ఉన్న అనురాగంతో, పిల్లలమీది వాత్సల్యంతో కొత్త చివుళ్ళు తొడుగుతూనే ఉంటుంది.

అయితే ఈనాడు మామూలుగా సాగక కొంచెం విచిత్రంగా ఉంది. ఆ చిత్రం రంగారావు మనస్సుకే తెలియడంవల్ల, సుందరి మామూలు చిరునవ్వుతోనే కూర్చుని, పూర్వ నాటకమే ఆడటానికి యత్నిస్తోంది. ఆమె బుగ్గలలో సొట్టలు తమ నిసర్గశోభను పెంచుకుంటూనే ఉన్నాయి.

రంగారావు భారంగా నిట్టూర్చి -

"ఈ ఉద్యోగానికి స్వస్తిచెప్పి మరోచోట పనిచేద్దామనిపిస్తోంది"

అన్నాడు.

"అదే బావుంది. అసలు మనం యిన్నాళ్ళు యీ వూళ్ళో ఉండగలగడం నాకూ ఆశ్చర్యంగానే ఉంది"

అని, కోరచూపు చూసింది.

అయితే రంగారావు దృష్టి సుందరి వైపు లేకపోవడంవల్ల ఆ చూపులోని వాలు, ఆ వాలులోని సొగసు అతనికి గిలిగింతలు పెట్టలేకపోయింది.

"భగవంతుడు - ఎంత తెలివయినవాడే - వాడు ... న్నాడే ఎవడు! ఆ లీలామానుషరూప ప్రియుడు, వాడు నీ బుర్రలో అవగింజంతకూడా ఆలోచనాశక్తికి వీలుంచాడు కాదె" అన్నారు. దృష్టిశూన్యంలోనే ఉంచి.

"అది ఉందీ అనుకునేవాళ్ళు పడే అవస్థలు చూస్తున్నాకకూడా ఆ నరకంలో నేనూ పడనా! ఆలోచించి, అవసరానవసరాలుచూసి పెడుతూ, అనురాగబంధంలో హాయిగా నడిపే భర్త దొరికినదానికి....

అని, సగర్వంగా నవ్వింది.

నవ్వుతున్నప్పుడు ఆమె బుజాలే కాదు, సర్వాంగాలూ పొంగాయి.

అయితే ఈసారి సుందరి నిశ్శబ్దంగా నవ్వింది.

చెవికి వినపడేలా నవ్వింది,

ఆ నవ్వు చెవికి సోకడంతో ఉలిక్కిపడి చూశాడు, రంగారావు.

కిల కిల ధ్వనితో సుందరి నవ్వడం వారి దాంపత్య జీవితంలో యిది అయిదోసారి, తప్పితే ఆరు.... అంతే!

"అయితే నీ అంతట నువ్వు ఆలోచించి నాకు సలహా యివ్వడం ఉండదంటావ్. అంతేనా!"

"మీరు మరీ విచిత్రం...."

అని మరోమారు నవ్వి -

"మీ కంటె మంచి-చెడ్డలు తెలిసినదాన్నయితే మీ పెళ్ళాంగా ఉండడం దేనికి?.... మిమ్మల్నే నా...."

అంటూ, ముద్దబంతిలా పొంగిన బుగ్గ అతనిచేతిమీద ఆన్చి -

"మీరు మాకు కష్టం కలిగించే పనేదీ చెయ్యనప్పుడు మేం ఆలోచించి కష్టాలు తెచ్చుకోవడం...."

అని మళ్ళీ నవ్వింది.

"ఎంత హాయిగా జీవించే తత్వం నంట బట్టిందే కన్నారీ"

అని, ఆమె భుజంమీద చెయ్యివేసి, దగ్గరగా తీసుకుని -

"నువ్వు వండిపెడితే మేం ఎంత హాయిగా తింటామో, నేను ఆలోచించి




పనిచేస్తే మీరంతా అంత సుఖంగా ఉంటారు"

అని, నవ్వాడు.

"ఇంతకీ ఏ వూరు వెడతాం"

"హమ్మయ్య. ఒక్క ప్రశ్న అడగ గలిగావ్, యిన్నాళ్ళకి"

"అడగవలసిన అవసరం కలిగితే కదా!"

"శోభనంనాటి మొదటిరాత్రి ఎలా ఉన్నావో యిప్పుడూ...."

అంటూ, తృప్తిగా ముద్దు పెట్టుకున్నాడు.

"ఏమిటి మరీ చిన్నతనం....పిల్లలు వస్తారు"

"అందుకే చిన్నతనం. పిల్లలు లేక పోతే ముసిలితనం వచ్చేది"

"ఇంతకూ అసలు విషయం చెప్ప లేదు"

అంది, రంగారావు కన్నులలో కన్నులుంచి -

"ఏవుంది మళ్ళీ ఉద్యోగంనుంచి తీసేశారు, కమిటీసెక్రటరీగారి మేనల్లుడికి అవసరం వచ్చి...."

అని నిట్టూర్చి, ఆమెవైపు చూశాడు.

"అంతేనా, చదువుకున్నవారికి బాధదేనికి. ఎక్కడికి పోయినా సంపాదించుకోగలం - ఈ మాత్రం ఉద్యోగం"

అని నవ్వుతూంటే, రంగారావు గుండె పొంగిపోయింది.

# వెయ్యోకారం అదృష్టం

భమిడిపాటి రామగోపాలం

రంగారావు ఆనందంగా వున్నాడు.

ఆతనికి పొద్దుట లేచిందగ్గిర్నుంచీ అలాగే వుంది. కాఫీ హోటల్లో సెర్వర్, అడిగీ అడగ్గానే వేడి వేడి ఇడ్లీ తెచ్చియిచ్చేడు. బస్సుస్టాండుకి రాగానే తన వూరికి వెళ్లే బస్సూ - అందులో నిండా జనంవున్నా తన కోసం ఖాళీగా వదిలిన ఫ్రంటు సీటూ దొరికాయి. అన్నీ అలా కలిసివస్తూ వుంటే చాలా ఆనందంగా వుంటుంది.

కోరుకున్నదేదీ జీవితంలో జరగదు — అని అనుకున్నాకూడా తనకి ఇంత ఆలస్యంగా అయినా ఇంతమంచి మంచివి జరగడం ఆశ్చర్యమే మరి.

లేకపోతే ఈ బెజవాడకి ముప్ఫై మైళ్ళుంటున్న నందిగామలో తను వుంటూ ఈ బెజవాడకే పద్దెనిమిది మైళ్ళు అటువున్న వుయ్యూర్లో కమలాకర్రావూ; అతని దగ్గిర ఒకప్పుడు తన ప్రాణానికి ప్రాణమై వుండిన అతని చెల్లెలు జానకీ వుండడం .... ఆరేళ్ళబట్టి యిలాగే వుంటున్నా —

ఈ ఆరేళ్ళనుంచి దాదాపు నెలకో సారైనా తను బెజవాడ వస్తూవున్నా కూడా వాళ్ళు వుయ్యూర్లో వున్నారన్న సంగతి తనకి తెలియకపోవడం —

చివరికి యిప్పుడు తెలియడం —

మొన్న వాళ్ళిద్దరూ బెజవాడ స్టేట్ బ్యాంకిలో కనిపించినప్పుడు వోహో అంటే ఓహో అనుకోవడం —

ఎంతాశ్చర్యం — ఎంతాశ్చర్యం!

ఎనిమిదేళ్ళక్రితం తనూ జానకీ విడిపోయినప్పుడు యింక మళ్ళీ కలుసుకుంటాం అనుకోలేదు — అసలు

విడిపోతామనే అనుకోలేదు! అంతా ఆశ్చర్యకరంగానే జరిగింది.

తను గొప్ప పిరికివాడుగా, తనకీ— ఎవరు కనిపెట్టగలిగితే వారికే నిదర్శనాలు దొరికి రుజువయి పోయింది. అయితే ఎవరూ కనుక్కోలేదు. తనే ఒక గొప్ప సాహసిగా సంస్కర్తగా జానకి దృష్టిలో కమలాకర్రావు దృష్టిలో నిల్చిపోడం .... ఎంత ఆశ్చర్యం!

తను బియ్యేడీ చదువుతున్నప్పుడే జానక్కి వాళ్ళనాన్న పెళ్ళి నిశ్చయం చేసేడు. వార్త తెలియగానే తను రాజమండ్రి నించి ఏలూరుకి ఎగిరి వచ్చేసు. అక్కడికి ఆరు మైళ్ళ దూరం వున్న తన స్వగ్రామం....పత్తెటూరు వెళ్ళలేదు. ఆ రాత్రి ఏలూర్లో వాళ్ళింట్లోనే మకాం చేసేడు.

ఆ రాత్రి....

జానకీ కమలాకర్రావూ తనూ — చూసిన సినీమాకే మరోసారి వెళుతున్నాం అంటూ బయల్దేరేరు ఎక్కడికి వెళ్ళేరు? పార్కుకి .... అక్కడ విసుగుపుడితే పవరుపేట స్టేషనుకీ.... అక్కణ్ణించి కాకా హోటలుకి.

"ఈ పెళ్ళి ఎలాగేనా తప్పిపోతే బావుణ్ణు...."

అనిపించింది వాళ్ళ ముగ్గురికీనూ, ఆరాత్రి

తప్పించేద్దాం" అనుకోడానికి ఆ ముగ్గురికీ వయస్సు చాలదు. ఎంచేతంటే ఆ పెళ్ళి....వీళ్ళ ముగ్గురికీ కలిసివున్న ఏళ్ళకంటె రెండేళ్ళు ఎక్కువగా ఉన్న ఒకవ్యక్తి నిర్ణయించి నిశ్చయించిన పెళ్ళి .... అతనో ఈ పెళ్ళి మా కిష్టంలేదండీ అని చెప్పడం ఈ సినీమాకి మరోమాటు వెళ్ళొస్తామండీ అని చెప్పడం లాంటిది కాదు.

తప్పిపోదు, తప్పిపోదు —ఈపెళ్ళి పచ్చినా తప్పిపోదు అని నిజం తెలిసింది. వరద ఊళ్ళోకొచ్చి గుడిసెల్నికిళ్ళి బట్టల్ని తోసేసినట్టు నిజం కొట్టొచ్చినట్టు కొట్టొచ్చి వాళ్ళ ముగ్గురి ఆలోచనల్ని కొట్టిపారేసింది.

కొంచెం వొడ్డున వున్నవాడు తనే.

అయినా తనకీ భయమే .... జానకికేగాదు తండ్రి వున్నది. తనకీనూ. "ఈ అమ్మాయిని నేను పెళ్ళి చేసుకుంటా న్నాన్నా" అంటే "చీపురుగట గొడతాను వెధవా! వెర్రి వేషాలు వెయ్యక దాన్నెక్కణ్ణుంచి తెచ్చేవో అక్కడ దింపిరా" అని ప్రయాణానికి అయ్యేటటువంటివి....ఛార్జీలుగాక ఒక అర్ధరూపాయీ, పైముగాక మరో అరగంటా యిస్తాడు.

అయినా సరే "నువ్వే ఏదో ఉపాయం ఆలోచించాలోయ్" అన్నాడు కమలాకర్రావు. జానకి తలూపింది.

తనని వాళ్ళు హీరోగా భావించేరు.

"నాతోటి నువ్విలా గొచ్చెయ్యి. రాజమండ్రీలో వుండిపోదుగాని. ట్రెయినింగయి పోగానే ఎక్కడో వుద్యోగం చూసుకుందాం. మీ నాన్నకి నువ్వూ



మా నాన్నకి నేనూ గుడ్‌బై కొట్టేద్దాం" అన్నాడు తను.

"అవునవును. రేపు సాయంత్రం లోగా జానకిని వెతుక్కొస్తానని నేను నింపాదిగా దాని చీరలూ అవీ పట్టుకొని రాజమండ్రీ వచ్చేస్తాను." అన్నాడు కమలాకర్రావు.

"అమ్మ బాబోయ్ నే రాను" అంది జానకి.

"బతికేన్రా భగవంతుడా." అను

కున్నాడు తను. కాని ఆశ్చర్యపోయినట్టు, కుంగిపోయినట్టు నటించేడు. ఇంతేనా నీకు నామీదున్న ప్రేమఅని— జానకిని దూషించి దుర్భాష లాడేడు. లెక్చర్లిచ్చేడు. అసలు సంగతి తెలియకుండా జాగర్త పడ్డాడు.

అప్పుడే కాదు యిప్పుడూ ఆ మధ్యా యీ మధ్యా ఎప్పుడూ ఎక్కడా తన అసలు సంగతి ఎవరికీ తెలియకుండా జాగర్త పడ్డాడు. అన్నీ అలా కలిసొస్తూ వుంటే మనం చేసేదేముంది, అసలు!

ఇప్పుడు తనక్కావలసింది అదే— ఏదేనా కలిసొస్తే బాగుండును.

"ఏమిటోయ్, బ్యాంకుకు దయ చేసేరు? ఇద్దరూ వచ్చేరే!" అని తను పలకరింపు లయ్యేక అన్నాడు.

"నువ్వు తియ్యడానికొచ్చేవే; అది మేం వెయ్యడానికొచ్చేం."

"మంచిదే. డబ్బు కూడబెడుతున్నారన్నమాట."

"కూడబెట్టడం కాదు. అదే అలా కలిసొస్తోంది."

"అంతేలే. ఇంతకీ ఏమిటి... ట?"

"ఏదో .... ఇదీ వోరకం ముదనష్టమే. జానకి కొన్న ప్రైయిజ్ బాండు తన్నింది!"

"హార్టీ కంగ్రాచ్యులేషన్స్—" ఆవేశంలో జానకి చెయ్యి షేకాండు కోసం పట్టుకొని నొక్కాడు.

జానకి బుగ్గల్లో ఎరుపులు పూశాయి.

ఎంత ఆశ్చర్యం! జానకి తనంటే యింకా సిగ్గుపడుతోందా? తను ఆమెకి భర్త అయితే బాగుండునని జానకి యింకా కోరుకుంటోందా?

జానకికి పెళ్ళయి వుండాలే! మొగుడేం చేస్తున్నాడో! విడాకులిచ్చేసేడు గాబోలు. అలాగయితే ఎంత బాగుణ్ణు!

అనుకుంటూ వుండగానే అనుకోకుండా అంతా చెప్పేశారు వాళ్ళు. జానకికి అనుకున్న ప్రకారం ఆ పెళ్ళి అయిందట. ఏడాది తిరక్కముందే— జానక్కి నచ్చకో మరెందువల్లో తెలీదుగాని .... అతను మంచివాళ్ళా కనబళ్ళేదు. ఇంకో యాడాది తిరగనే లేదు; ఆ "అర్ధాయుష్షుముండాకొడుక" ఓనాడు సాయంకాలం ఏడు గంటలకి వాకిట్లో మంచం వేసుకుని హాయిగా తలగడా పెట్టుకుని చల్లగాలి పీలుస్తూ అందులో ఎప్పుడు పీల్చేసేడో ఆఖరు శ్వాస పీల్చేసేడు. కొద్దిగా విచారించినా, జానక్కి ఏదో చెర వదిలినట్టు అయిందిగాని వైధవ్యం వొచ్చినట్టు లేదు. ఇప్పుడే బాగా కళకళ్ళాడుతూన్నట్టు కనబడుతోంది. పన్నెండు వేల ఆస్తి చేతికి దొరికిందిట. కొద్దిగా చదువుకుందిగా, చిన్న వుద్యోగం చేస్తున్నాదిట. చక్కగా పువ్వుల చీర కట్టుకుంది. గాజులూ నెక్లెసూ బొట్టూ అంతా ఫ్రెష్‌గా వుంది. పెళ్ళికాన మ్మాయిలా వుందిగాని మరోరకంగా అనుకోడానికే వీల్లేదు.

అంతా తన అదృష్టం!

ప్రయత్నం చెయ్యాలి. అంతే.... బాబోయ్! నావల్లకాదు....

డాక్టరుకి తెలుస్తుంది .... నర్సులకి తెలిసిపోతుంది.... నన్ను చంపేస్తారు. ఉరితీస్తారు ఉరి—ఉరి!

కలల్లో కనబడి వెంటాడి సాధిస్తుంది జగన్మోహిని. తనని సుఖపడకుండా చేస్తుంది రాక్షసి ... ఈ చేత్తో మందు తాగిస్తే ఈచేత్తో మళ్ళీ అన్నం తిననివ్వదు.... ఈ చేతినిండా ఇప్పుడే నెత్తురు మరకలు కనబడుతున్నాయేమిటి!

నేనిలాంటిది భరించలేను—అమ్మో! నేనలాంటి పనిచెయ్యలేను .... నా అదృష్టం బావుంటే—దానంతట అదే—ఏదో....కాకపోతె బ్రతికేవుండనీ .... ఎలాగో ఓలాగ అణగ్గొట్టొచ్చు.

రెణ్ణెల్లలో దానికి తొమ్మిదినెలు నిండుతాయి. తొమ్మిది నెలల్లో ఇరవై మూడేళ్ళునిండుతాయి. ఇరవై మూడు—రెండున్నమూడు అయిదు....అయిదు రెళ్ళుపది....పదిపదులునూరు—నూరేళ్ల ఎలా నిండుతాయి?" నిండినవాళ్ళు లేరా? ఎలాగయినా జరగొచ్చు.

కలిసొచ్చేకాలం అయితే నడిచొచ్చే కొడుకు పుడతాడు.

పుట్టనీ.

అదిగో అదిగో నందిగాం .... వొచ్చేస్తోంది ఇల్లు . బస్సు స్లోచేసున్నాడు ఆ టర్నింగ్ దగ్గర డేంజరు వుందని....

ఇంక టైమ్‌లేదు, టర్నింగు దాటగానే బస్సు ఆగుతుంది. ఆగిన ఐదు నిమిషాల్లో ఇల్లు. ఇంట్లో అడుగు బెట్టగానే జగన్మోహిని—

జగన్మోహిని జగమొండిలా మీద బడుతుంది. నా మందులు తెచ్చేరా! బ్యాంకిలో వడ్డీ ఎంతయిచ్చేరు? .... మొహమేం, అలావుంది, రా అరి సినీ మాకి గట్రా వెళ్ళేరా? .... ఇన్నాళ్లుండి పోయారేం — మర్నాడే వస్తానన్నారుగా — ఇలాగ అలాగ అడుగుతూ, సణుగుతూ — కసురుతూ,

దానికదే జబ్బు. మాములుగా మాట్లాడ్డంరాదు. అభిమానం అనురాగంలేవు. సరసం సంబరంలేవు. చుట్టూరా కమ్ముకుపోతుంది.

మంచి ఆలోచన కూడా చేసుకుందికి వీల్లేదు. జగన్మోహిని ఎదట వుంటే జానకిని గురించి ఆలోచించగలనా?....ఈ ఆలోచనలిక్కడే చచ్చిపోవాలి....ఆనందగా సుఖంగా వుండడానికి వీల్లేదు. చావాలి.

ఎవరు చావాలి? .... ఎవరు చస్తేనేమి? జానకి నాదికావాలి. ..పన్నెండు వేల ఆస్తి....ప్రయివేట్ బాంకుడబ్బు—నెలకి నూటయాభై ఉద్యోగం—అందం—గడుసుతనం, చలాకీతనం — అన్నీ నావి —

జానకినాది. డబ్బునాది....జగన్మో

# మీ అభిమాన హార్వే వస్త్రములను ఎన్నుకోనండి!



హార్వే
## ట్విన్ టప్పర్

అత్యధిక, నాణ్యతగల వస్త్రములు— పాప్లిన్‌లు, డ్రిల్‌లు, లాంగ్-క్లాత్ మొదలగునవి - సరసమైన ధరకు ఎన్నో ఉతుకుల అనంతరం కూడా 'కొత్తదనం' అనిపించేలా ఉండే గట్టివి, చాలాకాలం మన్నే టువంటివి, అద్భుతమైన పనితనము కలిగినట్టివి.

హార్వే
## సారాటోగా

'శెరీన్' కాటన్ షర్టింగులు

ఖచ్చితమైన నేత, అందమైన పని తనము, ఆకర్షణీయమైన అనేక రంగులలో మీకు లభ్యమవుతాయి.





హార్వే
## షారాబాండ్

'టెరీన్' కలిసిన సూటింగులు

పురుషుల అభిరుచికి, ఫాషన్‌కి ఎప్పుడూ తగినట్టివి. స్వచ్ఛమైన తెలుపునుంచి ఎన్నో రకముల చేత, ముదురు రంగులనుంచి ఎన్నిక చేసు కొనవచ్చును.

Bensons-10861 TEL

తయారుచేయువారు:
మధుర మిల్స్ కంపెనీ లిమిటెడ్,
మధురై

మధురకు చేరిన హార్వేస్

హాని — ఏమో! నాకు తెలీదు— దేవుడి కెరుక, దేవుడిదే అయిపోతే బాగుణ్ణు.

ఢాం!.... !! .... ఫెళ ఫెళ ....

బడబడ....గర్ గర్....

అయ్యో బాబోయ్ — నే చచ్చిపోతున్నా బాబోలు.... ఇంకేముంది. అంతా అయిపోయింది ఈ దిక్కుమాలిన బస్సు నా ప్రాణాన్ని బలిగొంది .... పెద్ద ప్రపంచుసీటుకై ఆశపడి ఇక్కడికొచ్చి కూచున్నాను. వెనకవాళ్ళంతా బాగు పడ్డారు .... అంతా బాగున్నారు .... నా పెళ్ళాం జగన్మోహిని కూడా కులాసాగా వుంది ... మూడురోజుల్లో — ఇదంతా మర్చిపోతుంది—మనుషులు.... మా [illegible] యింట్ లైఫ్ పాలిసీ వస్తుంది వేలూ ఇన్నూరెన్ను వాళ్ళనించి వసూలు చేస్తుంది. మా నాన్నదగ్గిర ఆ మూడెకరాలనేలా మనకొస్తుంది లాగు తుంది. ఈ రోజుల్లో సినిమా, నాటకా? మరోణ్ణి పెళ్ళాడుతుందేమో కూడాను.... అయిపోయింది, నేనె పోయాను....

* * *

అమ్మో మ, బాబోయ్ — అయ్యో నాయనో — బస్సు — [illegible] [illegible] ఎట్ట [illegible] — [illegible] .... [illegible] లా [illegible] .... ఈ [illegible] ఎప్పుడూ [illegible] .. [illegible] గవప [illegible].... [illegible]. అ [illegible] [illegible] [illegible].... [illegible] బస్సు

డయివోరు జాగ్రత్తగా నేతోలుతుంటాడు లాకివోడిదే తప్పు— ఎప్పుడైనా జీపులో పోతే [illegible] .... చెప్పి చేసు పోరపోయ్యారా? కాక యిప్పుడె [illegible]? ఆ( [illegible] పోతావె. కంపెనీ వెర్లలోగా బట్టుకోయ్యా!

ఏందీ? డ్రైవరు చచ్చిపోయ్యాడా? అయ్యోపాపం — ఇదేదో గుండెల్లో మంటసంగ దిగబడిపోయ్యింది ఇంకెట్ట బతకాలో.... ఈ పక్క ఒంటసీటు మీద ఈ [illegible]. సీసపెం కలు మొహంమీద దిగబడ్డాయుంది. తేవడి [illegible] ... [illegible] .... ఈపూట దేవయ్యా .... మేస్త్రి.... ఆళ్ళ [illegible]. [illegible] మేస్త్రియ్యా — పక్క బజార్లోనేగా ఆళ్ళిల్లు—భార్య ఉంటది. యెళ్ళండి.... సెప్పండి.

* * *

"అమ్మాయీ! ఏం [illegible] ... [illegible] ఆయన కళ్ళు [illegible] .... మొహం మీద రెండు పెద్ద పెద్ద గాజుపెంకులు [illegible] మరేం భయంలేదు.... [illegible] మనస్సులో [illegible] గంటలు [illegible] కదమ్మా — ఏదేమైనా — నువ్వు అదృష్టవంతురాలివి .... అతను కళ్ళు తెరిచే వేళకి ఆనందంగా కనబడటం మంచిదమ్మా" అంటున్నాడు డాక్టరు.

"నే [illegible] డం [illegible]!— [illegible] షం [illegible] నాను బాబూ. నాకు మళ్ళీ

జన్మయిచ్చేరు....ఆయన కళ్ళు తెరవక పోతే నేనింకా యెక్కడుంటాను తండ్రీ. నేను చచ్చిపోకుండా ఆపేరు బాబూ తమరు....నేనెందు కేడుస్తాను. నానోములు వృథాపోలేదు. నా జన్మ దండుగకాలేదు. నా బిడ్డకి అమ్మా నాన్నెదే అంటే చూపించడానికి నా దేవుడువున్నాడు. మొహంమీద రెండు గంట్లు వుంటాయని నే బాధపడతా




నసుకుంటున్నారా? మీరన్నట్లు మనస్సులో లేవుకదండీ. అవి! నాదే అదృష్టంనాయనా, నాదేభాగ్యం. ఆయన కళ్ళుతెరిచే వేళకి నేను సంతోషంగా మీ అందరికీ దండాలు పెడుతూ ఆనందంగా ఆయన కాళ్ళకి మొక్కుతూ ముక్కోటి దేవతలికి పదివేల నమస్కారాలుచేస్తూ వుంటాను తండ్రీ" — అంటోంది జగన్మోహిని.

"లేదు మోహినీ — నేను విన్న తప్ప యెవర్నీ మనస్సులోకూడా కోరుకోను—జానకి నాకొద్దు. నువ్వుబాలు. నేచేసిందంతా పెద్దనాలోచన. నే కన్న దంతా దుష్టస్వప్నం కాదు కాదు; దుష్టుని యొక్క స్వప్నం — నేను దుర్మార్గుణ్ణి. నన్ను క్షమించు." అందా మనుకున్నాడు రంగారావు; కళ్ళు తెరిచిన వెంటనే

కాని అప్పటికే అతనికి స్పృహ వచ్చేసింది. మేలుకున్నంతసేపు అతను కలలు కనడం మానడు.

(వాటికి యితరుల బాధ్యత ఏమీలేదు)

(థేంక్స్ టు ఐ. విజయ)

* *

ఈవేళ చేయకలిగినపని
రేపువరకు పొడిగించుట
భావ్యమా ?



# సమయంలో ఒక కుట్టు

రేపు చేయుదమనుకొన్న పనిని మరచుటకు అవకాశములు ఎక్కువ. తరచు, మరచిపోవుట చాలా నష్టము కలిగించును. ఉదాహరణకు, మీ హక్కులు (claims) చెల్లించుటకు చాలాకాలము పట్టవచ్చును. ప్రతి సంవత్సరము అనేకమంది హక్కులు సకాలములో చెల్లించుటకు యీ క్రింది యిబ్బందులవలన వీలు కలుగుటలేదు. వయస్సుకు నిదర్శనము • చిరునామా (address)లో మార్పు • మీ తర్వాత డబ్బు అందచేయు వారిపేరు • అందుచేత, తగిన జాగ్రత్తలు తీసుకొనండి. మీ జీవిత భీమా పట్టాను తరచు సరిచూడండి. ఇప్పుడే సరిచూడండి.
సరిచూడండి. ప్రతినెల మీ ప్రీమియము సరియయిన ఆఫీసులో కట్టుట మరవకండి.




జీవిత భీమాను
మించినది మరియేదియులేదు

# ఆకలి
# విషాదాలు

"అంకుల్, అంకుల్, నీకు ఉత్తరం వచ్చింది."

వీధిలో నుంచి కాంపౌండ్‌లోపలి అడుగు పెట్టిన నేను, ముందు వరండాలో యింత పాశ్చాత్య లేనే సంతోషంతో, మేడపైపు పైకి వెళ్ళటానికి వున్న కర్ర మెట్లవైపు మెల్లగా జారుకో బోతున్న వాడినల్లా గతుక్కుమన్నట్టు ఆగిపోయాను.

లోపలనుంచి చిట్టి పరుగెత్తుకుంటూ వచ్చాడు.

వాడికి యింకా ఐదేళ్ళయినా లేవు. కానీ చిచింద్రీలాటివాడు. వాడి లాగు బొత్తాపెట్టి ఎప్పుడూ నేనెప్పుడూ చూడలేదు.

నేను వాడి చేతిలోనుంచి ఉత్తరం తీసుకుంటూ అడిగాను.

"నాన్న యింటో వున్నారా?"

లేదన్నట్టు తలూపాడు.

"నువ్వు చాలా మంచివి. రేపు ను పీకు గాలిపటం తెచ్చిపెడతాను. నేను ఇచ్చినట్టు చెప్పకేం?" అన్నాను.

గాలిపటం పేరు వినగానే వాడి కళ్ళు చక్రాల్లా అయినాయి.

చెప్పనన్నట్టు తలూపాడు.

నేను వాడి బుగ్గగిల్లి కొయ్యమెట్ల వైపు నడిచాను.

"అంకుల్." వెనకనుంచి పిలిచాడు.

ఏమిటన్నట్టు తిరిగి చూశాను.



"గాలిపటం నీలంరంగుది కావాలి. మంచిది." ఆశగా చెప్పాడు.

"చాలా మంచిది తెస్తాను. నువ్వే చూస్తావుగా."

వాడి కళ్ళలో ఆనందం చూడగానే నా మనసు చివుక్కుమంది.

పెద్ద గాలిపటం. మూడు పైసలికి, ఐదు పైసలికి కూడా వస్తుంది. కానీ కుచేలాపుంలాటి ఆ యింటిలో ఆ కాస్తకే కరువు. రేపు తప్పకుండా తెచ్చిపెట్టాలి అనుకుంటూ పైకి నడిచాను.

చాలా పాతకాలం డాబాయిల్లు అది. పైకి వెళ్ళటానికి చెక్కతో చేయించి పెట్టిన మెట్లు వున్నాయి. అవి కూడా జీర్ణమై. కిర్రు కిర్రు మంటూ, ఏ మాత్రం బరువు మోయలేనట్టుగా వుంటాయి. వాటి మీద ఎక్కటానికి



## యద్దనపూడి సులోచనారాణి

దిగటానికి కాస్త గుండె ధైర్యం కావాలని చెప్పచ్చు. "నేను ఎప్పుడో నీటి మీదనుంచి పడతాను" వాటి మీదనుంచి నడుస్తున్న ప్రతిసారీ నాకు తెలియకుండానే అనిపిస్తుంది,

పైన ఒకే ఒక గది వుండి. మిగతాదంతా ఖాళీగా, ఓపెన్‌గా వుంది. కుడిపక్కగా ఒక కుళాయివుంది. కానీ నేను వచ్చిన యీ ఆర్నెల్లలో అందులోనుంచి ఒక్క బొట్టు నీరు రాగా నేనెన్నడూ చూడలేదు. ఈ చుట్టుప్రక్కల నీటికి మహాకొరత. ఒక్కోసారి తాగటానికే చాలక జనం ఎంతో యిబ్బంది పడుతూవుంటారు. వీధి చివరవున్న మెయిన్ పైపు దగ్గర ఎప్పుడు చూసినా తెల్లగా తోమిన బిందెలు తళ తళ లాడుతూ క్యూలో వరసగా పెట్టేవుంటాయి. ఒక్కోసారి అక్కడ నీళ్ళకోసం ఆడవాళ్ళు పడే తగాదా, తారస్థాయిలోలేచి అరుస్తున్న వాళ్ళ కంఠాలు యిక్కడి వరకూ వినిపిస్తూ వుంటాయి.

వుదయం నుంచి తిరిగి తిరిగి కాళ్ళు పీక్కుపోతూండగా, యిటికి వచ్చిన నేను, పైకి రాగానే చేతిలో వుత్తరం వైపు చూసాను. అది చూడకముందే అందులో ఏముందో నా మనసు వాసన పసిగట్టేసింది. ఈ ప్రపంచంలో నా యోగక్షేమాలతో పనివున్న మనిషి మా బాబాయి ఒక్కడే. నేను చేసిన చాలా తెలివి తక్కువపని ఏమిటంటే, బి. ఎ. ఫస్టు క్లాసులో పాసయ్యానన్న ఉత్సాహంతో, అంతటితో ఆగిపోకుండా వున్నది, పొన్నది అమ్ముకుని ఎం.ఎ.లో చేరటం. నేను బి.ఎ.తో నా చదువు ఆపేసివుంటే నాకీ సమయంలో ఏం లేకపోయినా ఎలాటి బాధా వుండేదికాదు. ఎం. ఎ. పూర్తయేసరికి బాబాయిదగ్గర అప్పుడప్పుడూ తీసుకున్న డబ్బు వడ్డీతోసహా మూడు వేలు అయింది. నేను తీసుకున్న డబ్బు కొద్దిగానే అయినా, వడ్డీ అధికం అవటంవల్ల అది నానాటికీ పాపంలా అధికంగా పెరిగిపోసాగింది. వద్దనుకుంటూనే అయిష్టంగానే చేతిలో కవరు చింపి వుత్తరం తీసుకుని చూసాను.

చిరంజీవి రవికి,

నేను నీకు యిప్పటికి నాలుగు వుత్తరాలు వ్రాసాను. నువ్వు కనీసం జవాబు వ్రాయటం కూడా మానేసావు. నీ ధోరణి నాకు బొత్తిగా అంతు పట్టటంలేదు. ఏరుదాటిన తర్వాత

తెప్ప తగలేసే రకానికి చెందిన వాడివి నువ్వు. పిల్లలతో యిక్కడ నేను ఎంత యిబ్బంది పడుతున్నానో నీకు తెలియని విషయం కాదు. లక్ష్మి గుండెలమీద కుంపటిలా పెళ్ళికి ఎదిగి కూర్చుంది. నాకున్నది కాస్త నీ చేతిలో పెట్టకుండా తృణమో, పణమో పోగుచేసుకుని వుంటే ఈపాటికి దానికి లక్షణంగా పెళ్ళి చేసి వుండేవాడిని. నాకున్నదంతా నీ చేతిలో పెట్టి యిప్పుడు నిన్ను దేవిరించాల్సిన ఖర్మ పట్టింది నాకు. చదువుకున్నన్నాళ్లూ తీపి తీపి కబుర్లు చెప్పి యిప్పుడు నీ దారి నువ్వు చూసుకున్నావు. నీకే మాత్రం కనికారం వున్నా, ఒక్కసారి కాకపోయినా, నెల నెలా కాస్తయినా పంపమని కోరుతూ వ్రాసాను. దానికి జవాబు కూడా లేదు. బహుశా, నీ స్నేహితులతో, సరదాలతో నీకు ఒళ్ళు తెలియదని, మేమనే వాళ్ళం గుర్తుండి వుండదని అనుకుంటున్నాను. మీ అమ్మ పోయిన తర్వాత నిన్ను కడుపులో పెట్టుకుని పెంచిన మీ పిన్ని మొహం చూసయినా కాస్త ఏదయినా పంపించగలవు. నా ఒంట్లో బొత్తిగా బాగుండటంలేదు. మనిషన్నవాడికి యింతకంటే వేరుగా వ్రాయనవసరం లేదనుకుంటాను.

ఇట్లు
నీ బాబాయ్.

ఆ ఉత్తరంలో నేను ఆశించని కొత్త విషయాలేమీ లేవు.

అయినా సరే, అది చదవగానే మనసంతా ఎలాగో అయింది.

అంతే! విషం స్వభావమే చేదు. ఒకసారి అన్నంతమాత్రాన రెండోసారి చేదు తగ్గినట్టు అన్పిస్తుందా! అప్రియమైన విషయం ఎప్పుడు విన్నా బాధగానే వుంటుంది.

ఉత్తరం చేత్తో పట్టుకుని గది తలుపులు తెరిచాను.

కాస్త విశాలంగా వున్న ఈ గదిలో ఒక ట్రంకు పెట్టె, చిరచాప, కిటికీలో నీళ్ళ కూజా, గాజుగ్లాసు, ఒక పాత ఫ్లాస్కు తప్ప యింకేం లేవు. ఉత్తరం గదిలో పడేసి మళ్ళీ బైటకి వచ్చాను. నాకు హఠాత్తుగా మనసంతా శూన్యంగా అక్కడెక్కడా గాలిలేనట్టుగా, ఊపిరి ఆడనట్టుగా కన్పించసాగింది. నేను ఉద్యోగం చేయటం లేదు మానేసాను అంటే బాబాయి నమ్మడు.

ఈ వూరు వచ్చిన క్రొత్తలో అనా

**కొత్త సీరియల్ ప్రారంభం**

ధ శరణాలయంలో జమాఖర్చులు వ్రాసే ఉద్యోగం ఖాళీగా వుందంటే, యింటూరన సలహామీద అందులో వెళ్ళి చేరాను. ఆ వుద్యోగపు లోతుపాతులు తెలియని నేను, ప్రస్తుతం అది నాకు శాశ్వతమే అన్న నమ్మకంతో తెలివి తక్కువగా వెంటనే నాన్నావాళ్ళకి నాకు వుద్యోగం దొరికిందని వ్రాసాను.

ఆ వుద్యోగంలో పట్టుమని పది నాళ్ళు కూడా వుండలేకపోయాను. అక్కడి వాతావరణం నాకు చాలా విచిత్రంగా అనిపించింది. అక్కడ వ్రాసేవి లెక్కలు కావు. దొంగలెక్కలు. అనాథ ఆశ్రమానికి బోలెడన్ని ఫండ్స్ వస్తాయి. ప్రభుత్వం యిచ్చిన గ్రాంట్ కూడా వుదారంగానే వుంది.

కానీ అవంతా నిర్భాగ్యులయిన ఆ పిల్లలకి చేరవు. వాళ్ళ తిండికి, అవసరాలకి నెలనెలా ఖర్చుపెట్టాల్సిన మొత్తంలో సగం అధికారుల జేబుల్లోకి వెళ్ళిపోతుంది. మిగిలిన దాంట్లో సూపర్ వైజర్కి కొంచం. వంట చేసేవాళ్ళకి కొంత. తెచ్చిన బియ్యం, పప్పు, కూరలు సగంతో నాసిరకానికి మాయమవుతుంది. జాలి, దయా వున్నవున్న ఏ మనిషికైనా యీ అన్యాయం చూస్తే గుండె తరుక్కుపోతుంది. ఆవేశంతో పిచ్చెక్కుతుంది. ఎవరినీ యిదేమిటి? అని ప్రశ్నించకూడదు. కళ్ళతో స్పష్టంగా చూసిన విషయాలు కూడా చూడనట్టు నటిస్తూ వెళ్ళిపోవాలి. దేవుడు వరం యిచ్చినా పూజారి వరం యివ్వడు అన్నట్టుగా. డబ్బున్నవాళ్ళెవరో దానం యిచ్చిన డబ్బు దురదృష్టవంతులైన ఈ పిల్లలకి దక్కదు. వాళ్ళు చాలీచాలని అన్నంతో నకనకలాడుతుంటే, శరీర శక్తికి మించిన శ్రమ పడుతుంటే మనసు విలవిలలాడిపోయింది. వివేకం, విచక్షణాజ్ఞానం, మంచి చెడులపట్ల పాప పుణ్యభీతి వున్న ఏ మనిషికైనా యీ అన్యాయాన్ని అరికట్టాలనిపిస్తుంది.

అక్కడ ఏమిటిది అని తిరిగి తిరిగి అడగటమే నా అపరాధం అయింది. ఒక కిలో వంకాయలు తెచ్చి రెండు కిలోలుగా లెక్క చూపించలేకపోవటమే నా అసమర్థత అయింది. నేను వాళ్ళకి పనికిరాని మనిషి కావటంవల్ల నాకా వుద్యోగానికి అర్హత లేదని అధికారులు తేల్చేశారు. నేను వ్రాసిన లెక్కలలోనే నన్ను యిరికించి, నేను చూపించబోయిన తప్పుని నా నెత్తికే చుట్టి, నేను అడగాలనుకున్న ప్రశ్నలు వాళ్ళే నన్ను అడిగి, మిగిలిన డబ్బు ఏమైందని నన్నే నిలదీసి, నన్నొక ప్రమాదకరమైన, నిజాయితీలేని వ్యక్తిగా బయటపెట్టి చూపించి, ఆ చిన్న ఉద్యోగంలో నుంచి బైటికి గెంటేసారు. ఉద్యోగం దొరికిందన్న సంతోషం ఆ విధంగా మూడు నాళ్ళ ముచ్చటగా మారిపోయింది.

ఉద్యోగం దొరికిన వెంటనే ఆనందంగా పిన్నికి వ్రాసిన నేను, అది

పోయినప్పుడు పోయిందని వ్రాయలేక పోయాను.

చేతిలో కానీ లేకుండా ఈ ప్రపంచంలో బ్రతకటం ఎంత కష్టమో నే నెరగంది కాదు. ఈ ఆరునెలల్లో నేను పొందిన అనుభవాల వేడికి నాలో సుఖస్వప్నాల మధ్య గాఢ సుషుప్తిలో వున్న మనిషి కొద్దికొద్దిగా మేలుకో సాగాడు. ఇప్పుడు ఆలోచిస్తే విశ్వ విద్యాలయం అనేది తల్లి ఒడిలా మెత్తగా, మృదువుగా వుండే అందమైన అనుభవంలా కన్పిస్తోంది. చదువుకున్నన్ని రోజులు భవిష్యత్ గురించి కలలుతప్ప బెంగలేదు. చదువు ముగించుకుని, యదార్థ జీవితంలోకి అడుగు పెడితే, ఏమిటో ఈ ప్రపంచం అంతా గందరగోళంగా, గజిబిజిగా వుంది.




నాకు వుద్యోగం పోయిన సందర్భం గురుకు వచ్చినప్పుడల్లా నా మనసు కలుక్కుమంటూనే వుంది. నిజాయితీకి నిలబడ్డానన్న నిర్విచారత్వంకంటే, తిండీ, బట్టా యిచ్చే ఆధారం చేజార విడుచుకున్నానేమోనన్న శంక, బెంగ పీడించసాగాయి. నేను చేసిన దేమిటి? చూపిన అన్యాయం సరిచేయలేకపోగా, నేరస్థుడిని అయాను. నన్ను బోల్తా కొట్టించటంలో వాళ్ళ తెలివి తేటలు, చాకచక్యం గుర్తుకు వస్తే, నాకు నేనే అసమర్థుడిలా కన్పించసాగేను. ఈ ఉద్యోగంవల్ల నేను నేర్చుకున్న మొదటిపాఠం. ఈ ప్రపంచంలో మన కంట పడిన అన్యాయాలని నోటితో బైట పెట్టకూడదు.

ఇంటి అద్దె నాలుగు నెలలనుంచి బకాయిపడ్డాను.

అసలు యీ యింట్లో చేరేటప్పుడు నా బ్రతుకు ఒక అబద్ధంతో మొదలైంది.

ఈ వూరు వచ్చిన తర్వాత, రూమ్ కోసం తిరిగి తిరిగి వేసారిపోయిన ఆఖరిక్షణంలో నాకు యీ గదికి 'అద్దెకివ్వబడును.' అనే బోర్డు కన్పించింది. దాన్ని చూడగానే నాకు ప్రాణం లేచి వచ్చింది.

లోపలకు వచ్చి చూసాను. నేను గది చూడటానికి వచ్చిన రోజున యజమాని యింట్లో లేడు. ఆడవాళ్ళెవరూ నా ఎదుటకి రాలేదు. చిన్న పిల్లలే వచ్చి చూపించారు. గది విశా




INTERPUB/GP 17A TEL

లంగా బాగానే వుంది. గాలి వెలుతురు ధారాళంగా వస్తున్నాయి. ఇంటివాళ్ళతో ఎలాటి సంబంధం లేకుండా ప్రత్యేకంగా వుంది. ఆ పరిస్థితుల్లో ఆ గది నాకు చాలా నచ్చింది.

తీరా మర్నాడుదయం అడ్వాన్సు యివ్వటానికి వస్తే యింటాయన "మీకు ఫామిలీ వుందా? బ్రహ్మచారులకి యివ్వను నేను" అన్నాడు.

అక్కడికి కుటుంబాల వాళ్ళేదో ఆయన్ని వుద్ధరించినట్టు. బ్రహ్మచారులు వుద్ధరించనట్టూను.

నేను సంకోచించకుండా నాకు పెళ్ళయిందని చెప్పాను. అప్పటికే నేను నాకు కొద్దిగా పరిచయంవున్న ఒకతని దగ్గర ముళ్ళమీద వున్నట్టుగా, ఎప్పుడు ఆ యింట్లోంచి బైటపడతానా అని క్షణాలు లెక్కపెట్టుకుంటూ గడుపుతున్నాను. నాకు పెళ్ళి కాలేదన్న చిన్న కారణంగా, బంగారంలాటి యీ గది పోగొట్టుకోవటం భరించలేనట్టుగా అన్పించింది.

ఆ క్షణంలో నాకు ప్రస్తుతానికి ఏదో ఒక నీడ నిలవటానిక దొరికితే తర్వాత చూసుకోవచ్చుననిపించింది.

తీరా గదిలో చేరిన తర్వాత ఇంటాయన బ్రహ్మచారులకి ఎందుకు యివ్వనన్నాడో అర్థమైంది. ఆయనకి చక్కటి చుక్కలాటి రెండో భార్య వుంది. ఈ భార్యని చేసుకుని రెండు సంవత్సరాలే అయిందట. మొదటి భార్యకి కుచేల సంతానంలా చాలా మంది వున్నారు. అందరిలో పెద్దపిల్ల, 18 సంవత్సరాలు వుంటాయి. పెళ్ళికి ఎదిగి వుంది.

ఆయనకి రాళ్ళుకొట్టించే వ్యాపారం వుండటంవల్ల పొద్దునపోతే రాత్రికి గాని యింటికి రాడు. పగలంతా యింట్లో యిద్దరు వయసులోవున్న ఆడవాళ్ళు, చిన్న పిల్లలతో సంతలగా వుంటారు.

నేను పెళ్ళయిన వాడిని, వెంటనే భార్యని తెచ్చుకుంటానని చెప్పగానే ఆయన యిల్లు యివ్వటానికి ఒప్పుకున్నాడు.

గదిలో ప్రవేశించిన తర్వాతగానీ, ఆ గది తక్కువ అద్దెకు ఎందుకిచ్చారో అర్థం గాలేదు. పైన కుళాయి వుందన్న మాటేగాని ఒక్క బొట్టు నీళ్ళురావు. క్రిందనుంచి తెచ్చుకోవాలి. క్రింద కూడా ఎప్పుడూ రావు. ఏవో కొన్ని ప్రత్యేక సమయాల్లో మాత్రమే వస్తాయి. అదీ గాకుండా ఇంటికి వెనక కొద్ది దూరంలో రైల్వేలైను వుండడంవల్ల ఎప్పుడూ వచ్చే రైలు, పోయే రైలు ఒకటే మోత. రాత్రిపూట అయితే నిద్రేపట్టదు.

కానీ ఈ విషయాలు వంటరివాడిని అయిన నన్ను అంతగా ఏం బాధించలేదు.

"త్వరగా ఆడవాళ్ళని తీసుకురా బాబూ. నేను ఎప్పుడూ యింట్లో వుండను. ఏదో ఆడవాళ్ళకి ఆడవాళ్ళు

సాయంగా వుంటాడు." అంటూ హెచ్చరించాడు యింటాయన.

"అలాగేనండీ." అంటూ నమ్రతగా సమాధానం యిచ్చాను.

రేపు ఏదయినా ఉద్యోగం దొరికిన వెంటనే ఆయనకి అసలు విషయం చెప్పేయటానికి నిశ్చయించుకున్నాను.

కానీ నాకు ఉద్యోగం దొరికేవరకూ ఆయన ఆగేట్టులేడు.

రోజూ, ఏదో ఒక సమయంలో, ఎప్పుడొస్తున్నారు మీ ఆడవాళ్ళు ?" అంటూ నిలవేసేవాడు.

ఆ అడగటం నెల తిరిగేసరికి సతా యింపుగా మారింది

ధుమధుమలాడుతున్న ఆయన ముఖం చూసినాక యీ సతాయింపు యింకా కొద్ది రోజులుంటే యిల్లు ఖాళీ చేయమంటం వరకూ వస్తుందేమోనని భయపడిన నేను మరో అబద్ధం చెప్పాను.

"అసలు విషయం యిదండీ. నేను యిల్లరికపు టల్లుడిని. మా అత్త గారు, మామగారు నాకు ఉద్యోగం, సద్యోగం లేదని చాలా చిన్న చూపుగా చూసి అందుకని యింట్లోంచి చెప్ప కుండా లేచి వచ్చేసాను. ఉద్యోగం దొరికేదాకా, నా భార్యని రమ్మని రాయదల్చుకోలేదు." అన్నాను.

ఇంటాయన అనుమానంగా చూసాడు.

నేను నా మనసులో నిజాయితీ నంతా నా కళ్ళలో కన్పించేలా ఆయన వైపు చూసాను.

సరిగ్గా అప్పుడే పోస్టుమాన్ ఉత్తరం తెచ్చి యిచ్చాడు.

అది మా బాబాయి వ్రాసిన ఉత్తరం నే నది చూస్తుంటే.

"ఇంటిదగ్గర నుంచా ?" అంటూ కుతూహలంగా అడిగాడు.

అవునన్నట్టు తలూపాను.

"ఏమని ?"

"ఏముంది? నన్ను యింటికి రమ్మనమని." అన్నాను నిర్లక్ష్యంగా.

ఇంటాయన ఏమనుకున్నాడో ఏమో నాకు ఒక నెలరోజులు టైమిచ్చాడు.

అనాథ శరణాలయంలో ఉద్యోగం ఖాళీగా వుందని చెప్పింది ఆయనే.

నన్ను స్వయంగా వెంటబెట్టుకుని వెళ్ళి అప్లికేషన్ యిప్పించాడు.

ఉద్యోగం వచ్చిందని తెలియగానే, "యింకేం! వెంటనే టెలిగ్రాం యివ్వ" అన్నాడు.

యిచ్చానని చెప్పాను. జవాబు రాలే దని చెప్పాను.

కోపం వచ్చిందేమో వెళ్ళి తీసుకు రమ్మని సలహా యిచ్చాడు.

మా అత్తగారికి ఒంట్లో బాగాలేదని తగ్గినవెంటనే బైలుదేరి వస్తున్నట్టుగా వుత్తరం వచ్చిందని చెప్పాను.

ఈ లోపల పిల్లలు నాకు కాస్త అల వాటయారు.

నేను యింటిలో లేనప్పుడు నాకూ జాతోపిళ్ళుపట్టి అట్టే పెట్టేవాళ్ళు.

నా గది నేను ఎప్పుడు చూసినా పరిశుభ్రంగానే వుండేది.

పిల్లలందరిలోకీ చిన్నవాడయిన చిట్టిబాబుకు నాగా చనువు ఐయాడు?

వాడికి తీరిక వేళలో చదువు చెప్పడం ప్రారంభించాను.

ఇంతలో నా వుద్యోగం పోయింది.

రెండు రోజులపాటు యింటికి వెళ్ళలేదు.

అక్కడా ఇక్కడా తిరుగుతూ గడిపాను.

చివరికి యింటికి రాక తప్పలేదు.

నేను వుద్యోగం పోయిందని చెప్పినప్పుడు యింటాయన నేను వూహించినంతగా, ఆశ్చర్యపోవటం గాని, చిరాకు పడటంగాని చేయలేదు. ఎంతో




శాంతంగా, "నాకు తెలుసు బాబూ! ఆ వుద్యోగం అంతే. మీలాంటి వాళ్ళు చేయలేరు. నా మాటవిని [illegible] యింటికి తిరిగివెళ్ళు. ఎంతో యింతో వున్నవాళ్ళే అంటున్నారు. [illegible] తప్పదు. నీ భార్య ... వున్నప్పుడు నీకు బాధ ... మామూలు మాటలతో నీకు ... ఎందుకు?"

అంటూ వుపన్యాసం ప్రారంభించాడు.

"లేదండి. మీకు తెలియదు. అలా వెళితే నేను వాళ్ళకింకా లోకువయిపోతాను." అంటూ, మొహం తిప్పుకుని అక్కడ నిలబడకుండా వెంటనే వెళ్ళిపోయాను. ఆ క్షణంనుంచీ నేను దాదాపు ఆయనకంటబడకుండా తప్పించుకుంటున్నానని చెప్పవచ్చు. ఎక్కడ కనిపిస్తే, ఎక్కడ నిలదీస్తాడోనని భయం అనిపించసాగింది.

సశేషం

---

**రచయితలకు మనవి**

"జ్యోతి"కి రచనలు పంపేవారు అవి నిరాకరించబడిన పక్షంలో వాటిని త్రిప్పి పంపగోరితే రచనతోపాటు తగినన్ని స్టాంపులను జతచేసి పంపించాలని మనవి. రచనతోపాటు కాక విడిగా స్టాంపులు పంపవద్దని, అట్టివారి రచనలు త్రిప్పిపంపడం కష్టసాధ్యమని గుర్తించాలని మా విజ్ఞప్తి.

# కేశవర్ధిని షాంపూ శిరోజాలను శీఘ్రంగా మెత్తపరచి సుగంధ పూరితంగాచేయును

కేశవర్ధిని షాంపూ పరిశుభ్రమైన, పట్టువలె మృదువైన, పరిమళవంతమైన జుట్టును.
మూడు రకాల పరిమళాలలో లభిస్తున్నది: రోజా, చందన, లవెండరు.

కేశవర్ధిని అందమైన, నిగనిగలాడే నిడుపైన కేశములను పెంపొందించును.




కేశవర్ధిని ప్రాడక్ట్స్
మద్రాసు-14.



# ఆమె ప్రోజెక్టు...

చావలి సరస్వతి



"ఏమండీ!" అని పిలిచింది వీధి వసారాలో కూర్చున్న సీత.

"ఆ....ఏం!" అని జవాబుగా అరిచేడు. కాపు పొలికేక పెట్టేడు సీతాపతి.

"ఇలా రండొకసారి" సీత ఆజ్ఞ.

అతను విసురుగా వంట యింటి నుంచి వీధి వసారాలోకి వచ్చాడు. అతని ముఖం విసుగుతో నిండి చింత కాయ తిన్న కోతి ముఖంలాగుంది.

"ఆ! ఏం...ఎందుకు?" అంటూ ముఖం కొద్దిగా నవ్వుగా పెట్టుకొని అడిగేడు.

"ఆమె చెప్పలేదు. అతని ముఖాన్నే చూస్తూ పెద్దపెట్టున నవ్వడం ప్రారంభించింది.

అతని కోపం చంద్రమండలం వరకు పోయింది. పిచ్చెక్కిందా?.... ఎందుకు నవ్వుతావు?....ఎందుకు రమ్మన్నావో చెప్పు. అతను భరత నాట్యం చేసేడు.

"ఒక్కసారి అద్దంముందు నిలబడి రండి" అంది నవ్వుకుంటూ.

"ఆఁ. ఆఁ. ఏమిటండీ అది అంటూ చేత్తోనే ముఖం తుడుచుకోడం. వెళ్ళి అద్దం చూసుకోండి" ఆమె గదమాయింపు.

సీతాపతి లోపలి గదిలోకి వెళ్లేడు.

ఆలోనే "సీతాపతిగారూ." అంటూ పిలుపు వినిపించింది. ఆ కేక వినగానే వీధి వసారాలోకి రాబోయి ముఖం బొగ్గుమసితో నిండి కొండముచ్చులాగున్న సంగతి జ్ఞాపకంవచ్చి ఆగిపోయాడు.

"ఆయన లేరండీ వచ్చేటప్పటికి ఒంటిగంటవుతుంది. మీరొచ్చేరని ఆయనతో చెప్తాను." సీత రెండుసార్లు లోపలికి చూస్తూ సమాధానం చెప్పింది. రెండు ఘడియలు పోయాక అతను మరల విసుక్కున్నాడు. కూచిపూడినాట్యం చేసేడు. స్నేహితులతో కులాసాగా గడపడానికి నోచుకోనివ్వని తన దురదృష్టాన్ని తిట్టుకున్నాడు.

వంటింటిలోని ప్రతి వస్తువుకు బదులుగా యమకింకరులు ప్రత్యక్షమయ్యారు.

"ఏమండీ!" మరింత బిగ్గరగా పిలిచింది సీత.

"అబ్బా!....చంపుతున్నావు....ఏం?"

"పప్పు మాడిపోతోందండీ" చదువుతున్న వారపత్రిక నుండి తలపైకెత్తి ముక్కుపుటాలెగరేసింది.

• • •

సీతాపతి ముగ్గురు పిల్లల తండ్రి. "ఆడపిల్లంటే రాక్షసియినట్టు. అందరూ కొడుకులే. అదృష్టవంతుడవి" అంటూ ఉంటా.

ఆడపిల్లలులేని లోటు తెలిసొస్తోంది. పతికి, నెలకు మూడు రోజులపాటు.

రెండోవాడు పుట్టేవరకూ హోటలు నుండి కేరియరు తెప్పించేవాడు. సీత చెల్లి పెళ్ళయేవరకూ గడిచిపోయింది. రానురాను ఖర్చు ఎక్కువయింది. భార్యామణి సలహామేరకు తనే వంట ప్రారంభించేడు. ఇది మూడో పర్యాయం.

• • •

పప్పు, వంకాయ వేపుడుతో వంట యేటప్పటికి ఒంటిగంటయింది. భోజనాలయేటప్పటికి రెండు గంటలు కొట్టింది గడియారం. ("వంట ఎలా ఉంది?" అనడగదు) నెమ్మదిగా మేను వాలుద్దామనుకునేటప్పటికి సతీమణి మళ్ళా పిలిచింది. "ఏమండీ" అని.

భారంగా అడుగులు వేసుకుంటూ భార్యను సమీపించేడు సీతాపతి. అణచిపెట్టబడిన కోపం, దుఃఖం ఆనకట్ట ముందు నీరులా పొంగింది.

"పండక్కూడా ఏమైనా స్వీటు చేద్దురూ నే చెప్తాను. బజార్లో కొంటే ఆటొస్తాయా ఏమన్నానా" అంది సీత సాగదీసుకుంటూ.

"భార్యకు మతిపోయిందేమో" అనుకున్నాడు మొదట. ఏడుస్తున్నట్లు స్వరం వస్తుందేమోనని "ఏమి చెయ్యను?" అనడగలేదు.

"మైసూర్ పాక్ చెయ్యండి" అంది తేలిగ్గా.

"అమ్మ బాబోయ్" అని కూలబడ్డాడు.

"సీతాపతికి భార్యను మింగేద్దామని పించింది. కాని అలాంటి (అందమైన) భార్య పోసకుంపోతే కోనని కాబోయి ఊరుకున్నాడు.

ఆ కుర్రాడికి అమ్మమాటలు నచ్చేయి. సీతాపతి వెనకనే పరిగెట్టేడు లోపలికి "మైసూరుపాకం చెయ్యి నాన్నా" అంటూ.

అంత ముద్దొచ్చే కొడుకూ ఆ క్షణంలో పరమ శత్రువులా కనిపించేడు పైకి వినబడకుండానే "ఛీ వెధవా" అని కళ్ళెర్ర జేసేడు సీతాపతి, కొడుకువైపు చూస్తూ.

"ఇంకెప్పుడైనా బతికుంటే నా చేత వంట చేయించేవంటే జాగ్రత్త" అని పొరపాటున పైకనేసేడు లోపలే కోపగించుకుందామనుకుని.

ఆ మాటలు విన్న సీత నవ్వబోయి పతిగారికి కోపం వస్తుందేమోనని ఆ వచ్చిన నవ్వును కాస్తా దగ్గులో కలిపేసింది.

ఎలాగైతేనేమి, ఆమె మైసూరు పాకం చేసే విధానం చెప్పినంతసేపూ పెద్ద నాయకుల మరణానికి మౌనం వహించినట్లు తలవంచుకుని విన్నాడు.

కావలసిన సరుకులన్నీ ఒకచోట పెట్టుకున్నాడు. భార్య చెప్పినదంతా యథాక్రమంగా చేసేడు. పాపం పాకం చేసేటప్పుడు మాత్రం కుడిచెయ్యి రెండు వేళ్ళూ, మోచెయ్యి కాల్చుకున్నాడు.

మధ్యకి కొంచెం ముద్ద భార్య దగ్గరకు తీసుకువెళ్ళి "మైసూరుపాకం ఎలా చెయ్యాలో అర్థం కాలేదు. కోవా బిళ్ళలు చేస్తున్నా" అని చూపించేడు. ఆమె ముద్ద నోట్లో వేసుకొని "మరి కొంతసేపు కుంపటిమీద పెట్టి దింపండి మైసూరుపాకవుతుంది." అంది చిన్నగా నవ్వుతూ.

అసలు విషయం అర్థమయిపోయిందని నాలిక్కరుచుకొని "కోవాలాంటి మైసూరుపాకు" అనబడే పదార్థాన్ని చీకటిపడేటప్పటికి పూర్తి చేసేడు.

బట్టలు మార్చుకుని, ఒకసారి బైటకెడదామని ఒక కాలుబైటపెట్టేడు కాని, పిల్లలు చిచ్చుబుడ్లు కాల్చుమని

---

* అపోలో అంతరిక్ష నౌక యాత్ర సాగిస్తోంది.

అది చూసిన రెండు పక్షులు

"చూసావా! మనకంటే ఎంత వేగంతో వెళుతోందో!"

"ఆఁ! బడాయిలే. నీ తోకకి నిప్పంటిస్తే నువ్వూ అలాగే వెళతావు."

# మార్గదర్శి చిట్ ఫండ్ విజయవాడ విచ్చేసింది!

మార్గదర్శి చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వాహకులు తమ విజయవాడ శాఖను ప్రారంభించినట్లు సంతోషంతో ప్రకటిస్తున్నారు. మర్యాద మన్ననలకు, మోతుబరి తనానికి మచ్చుతునక మార్గదర్శి అని మంచి పేరు తెచ్చిన మా సమయజ్ఞతను, సమర్థవంతమైన సేవను ఈ పట్టణవాసులకు సమర్పిస్తామని ప్రమాణం చేస్తున్నారు.

మార్గదర్శి చిట్ ఫండ్ మీకు ఇవ్వగలిగినదేమిటి ? • చక్కని రాబడివున్న భద్రమైన పెట్టుబడి • అవసరమైనప్పుడు నగదు రొక్కం పుట్టించగల శక్తి నెలనెలా ఒక పద్ధతి ప్రకారం ఆదా చేయటం • సహాయానికి సర్వదాసిద్ధంగా వుండే అడకువగల సిబ్బంది • డబ్బు వ్యవహారాల్లో చక్కని సలహా • నిబ్బరమైన నమ్మకం • మీ సొమ్ముకు పూర్తి భద్రత

మార్గదర్శి చిట్ ఫండులో చేరండి

మీ సేవే మాకానందం, మా మహాభాగ్యం

| కొత్త చిటీలు | 20000 | 10000 | 5000 | 2500 |
|---|---|---|---|---|
| 1500 | 1250 | 1000 | 750 | 500 |



డబ్బుకోసమేనా మీ చింత ?
మార్గదర్శి ఉన్నది మీ చెంత !

## మార్గదర్శి

చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
బిసెంట్ రోడ్, విజయవాడ-2

ఇంటికి వచ్చి పెట్టేటప్పటికి బయట సున్న కాలునిహూతాలో పడవేసి, పేంటు చొక్కా నలిగిపోయేలా గిరవాటువేసి లుంగీ కట్టుకున్నాడు. ఆ క్షణంలో భార్యా పిల్లలు, రాహువు, కేతువు, శనిలాంటి గ్రహాల్లా కనిపించేరు.

రాత్రి తొమ్మిది గంటకు ఊరంతా కాలినంత సందడిగా వుండి నిశ్శబ్దం ప్రారంభించింది. తల్లి సహాయంతో రెండు రోజులు పీక్కుతిని కొన్న పదిహేను రూపాయల బాణ సంచాలోనూ పదిరూపాయల సామాను "ఉఫ్"మనిపించేరు పిల్లలు.

ముగ్గురు పిల్లల్లోనూ ఒక్కడే చెయ్యికాల్చుకున్నందుకు అందునా కొద్ది మాత్రమే జరిగినందుకు సంతోషించకుండా ఉండలేకపోయాడు సీతాపతి.

తెల్లవారింది. కోడి కూసింది. సీతాదేవి నిద్రలేచింది. సీతాపతి ప్రక్కమీద నుండి లేచేవరకూ పిలుస్తూనే ఉంది. ఏడుపుతో కూడిన కోపంతో పళ్ళు బిగబట్టి వణికిపోయి ఎలాగైతే నేంలేచేడు. "అది అతని రోజు" అని గుర్తుకు రాగానే "అమ్మయ్య" అనుకున్నాడు.

వంటింట్లో కూర్చుని కాఫీ కలుపుతున్న సీతాపతికి వీధి వసారాలోని మాటలు అస్పష్టంగా వినిపిస్తున్నాయి. కనుబొమలు కళ్ళకద్దంగా ఉంచి విన్నాడు. గుండెల్లో ఏదో భయం



మా ఆవిడ నా చేత సిగరెట్లు ఎలా మాన్పించిందో తెలుసా

ఆవరించింది. నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ వీధి వసారా తలుపు సందులోంచి చూసేడు ఒక విగ్రహాన్ని. అది చెయ్యెత్తు మనిషి. కంఠం రంగారిది.

"ఏమండీ! ...మామగారొచ్చేడు ఇలా రండీ."

"ఓస్" అని అనకుండానే వచ్చి శంకరంగార్ని పలకరించేడు బలవంతాన తెచ్చుకున్న మందహాసాన్ని ముఖం నిండా కప్పుకుని. అయినా, ఏదో సందునుండి గ్రహించిన సీత, మరో ప్రక్కకు తిరిగి పై పెదవి పళ్ళమధ్య పెట్టుకొని నవ్వుకుంది.

నాభినుండి కాక, కంఠంనుండి వెలువడిన నాలుగు మాటలు మాట్లాడి కూరమాడి పోతోందన్న వంకపెట్టి వంటింట్లో కెళ్ళిపోయాడు సీతాపతి. "వస్తుంటే సంధి మంత్రి కన్నట్టు ఇప్పుడీయన రావడమేమిటి?" అనుకున్నాడు సీతాపతి విసుగ్గా.

శంకరం, సీతల సంభాషణ సారాంశం ఏమిటంటే శంకరంగారి పెరిగున్న వ్యక్తి తాలూకు కోర్టు వాయిదా ఉందట. ఆ విషయంలో వచ్చారట శంకరంగారు. శంకరంగారు సీతాపతి అవస్థ తెలుసుకున్నారుగాని, సీత ముఖమాటానికి "ఆయన వంట చేసేను భోంచేసివెళ్ళు" అందట. శంకరంగారేమనుకున్నారో "సరే" నన్నారట.

దాంతో సీతాపతికి, బస్తాడు, నీటితో తడిపిన చింతపండు ముద్ద మీదపడి నట్లయింది.

పది గంటలికల్లా శంకరంగారూ, పిల్లలూ భోంచేసి శంకరంగారు కోర్టుకి, పిల్లలు బడికి వెళ్ళేరు.

అన్నం గిన్నె చూస్తే చాలామటుకు ఖాళీ అయిపోయింది. ఏం చెయ్యాలో తోచలేదు. తాను తినేసి ఆఫీసుకుపోతే సీత పని "హుళక్కి". అంత కోపం లోనూ, సీతంటే ప్రేమే కనుక ఉన్న అన్నం కాస్తా సీతకిపెట్టి అదరాబాదరా బట్టలేసుకుని హోటల్లో భోంచేసి ఆఫీసు చేసుకున్నాడు.

ఆ రాత్రికి అయిందనిపించేడు. ఆనాటినుండి ఈనాటివరకూ సీతాపతి వంట జోలికి పోలేదు.

మొదటిరోజు ఎలాగో కాలక్షేపం అయినా మిగిలిన రెండురోజులూ "మరపురాని దినాలు."

•••


ఉచితము! ఉచితము!!

# తెల్లమచ్చలు

మా ప్రఖ్యాతి వహించిన 'దాగ్నాషా' ప్రత్యేక ఔషధము తెల్లమచ్చలను సులభముగ పోగొట్టుటలో 19 [illegible] సం॥ నుండి ప్రఖ్యాతి వహించియున్నది. మూడు రోజులు వాడినంతనే మచ్చల తెలుపుదనం, కొన్ని రోజులలో సమూలంగా నాశనము చేయగల శక్తి కలిగియున్నది. ఉచితంగా పాకెట్ మందు యివ్వబడును. నకలును చూచి మోసపోకండి.

Western India co. (V.N.)
P. O. Katrisarai (GAYA)

# తెల్ల వెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. కాని "మా కేశరంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్లవెంట్రుకలను నల్లవిగామార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి కంటిచూపు వృద్ధిపరచును. లాభం పొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర : రు. 10-00

Western India Co. (S. N.)
P. O. Katri Sarai (Gaya)



# శ్రీసామర్థ్యమను సినీశుక సప్తతి కథలు

ఓ చక్కని కొమ్మా!

మెచ్చుకొమ్మా-

కథకుని పొమ్మా-! అంది చంపక సమస్తాభరణ భూషితురాలై పోతూ వుంటె సినీశుకం.

నీవు వెళ్తున్న పనికి హాని కలగకుండా ఒక మంచి కథ చెప్తాను విను అని ఇలా చెప్పటం ప్రారంభించింది.

• • •

బ్రతుకు ఒక మహాయజ్ఞం. ఈ ప్రపంచంలో బ్రతకటంకోసం మనుష్యులు కన్నతల్లిని ఇంట్లోంచి తరిమేసినా, తండ్రిని చంపినా పొడిచినా, చెల్లిని అమ్మేసినా, కూతుర్ని కులటను చేసినా ఆశ్చర్యపడనవసరం లేదు. ఇది తప్పా ఒప్పా? ఇది మంచా? చెడా? ఇది న్యాయమా? అన్యాయమా? ఇది ధర్మమా? అధర్మమా? అని ఇప్పుడెవరూ ఆలోచిస్తూ కూర్చోరు. తల్లికి ఇష్టంలేకుండా చెల్లెలిని సినిమాకు అమ్మేసిన దారుణం వింటావా? వింటానంటే చెప్తాను. విను.

లక్ష్మీనృసింహ అప్పారావనే ఒకాయన లక్ష్మి లేక ఎవరినీ భయపెట్టడం చాతగాక తానే భయం భయంగా బిక్కుబిక్కుమంటూ అప్పుల్తో జీవిస్తూ ఓ సుముహూర్తాన పెళ్ళి చేసేశాడు. అరడజను మంది

**కన్నతల్లి కన్నీటి కెరటాల వెన్నెల -**
**శృంగారవీధిలో సుబ్బులి గజ్జెల రవళి!**

ఇంగ్లీషులో సినీమాలు
తస్కరించిన కథకులు
వుండనివ్వరానమాలు
తెలుగు సినీ రథకులు

---

పిల్లల్లో అప్పరాయు సతీమణి ఇంట్లోంచి అరుగుమీదకి అరుగుమీంచి వీధిలోకి వచ్చి నిలబడింది. మళ్ళీ ఆవిడను తీసికెళ్ళి ఓ యింట్లో కూర్చో పెట్టడం కొంచెం అసాధ్యమైనదని అయిపోయింది. అప్పుడావిడ ఈ బతుక్కియింత పొగపెట్టావా దేవుడా అని పొగలో పొయ్యిదగ్గర పని చేయటానికి వంటలక్కలా కుదురుకోక తప్పలేదు.

పెద్దపిల్లలు స్కూళ్ళకు పోయేవారు.

చిన్నముండలు ఆడముండలు. తిన్నా తినకపోయినా వున్నా లేకపోయినా బొద్దుగా ముద్దుగా చూడ ముచ్చటగా ఉండేవారు. ఎవరింట్లో ఏ తల్లి పిల్లలకు అన్నాలు పెడుతున్నా పక్కనో కంచంవేసి రెండు మెతుకులు పడేస్తే తిని అక్కడే ఆడుకుంటూ పాడుకుంటూ చెట్లక్రిందా అరుగులమీదా సందుల్లోనూ బ్రతుకొచ్చారు.

ఇంతలో పెద్ద పిల్లవాడు ఎస్సెల్సీ ప్యాసై కాలేజీలో చేరి నెమ్మదిగా బతుకు నెట్టుకొస్తూండగా హఠాత్తుగా వాడికి జ్ఞానోదయమైంది - తాము కుక్కలలాగ 'పందులలాగ బతుకుతున్నామని. వాడి చెల్లెళ్ళ కనుముక్కు తీరు ముందు చాలామంది దిగదుడుపే - ఈ శోకులు చేసుకున్న గొప్పింటి కోతులన్నీ తన చెల్లెళ్ళ కాలిగోటికి పనికిరారు. తన వాళ్ళకు చదువులు సరిగా లేవు, కట్టుకోడానికి గుడ్డలేదు. కడుపు కింత తిండిలేదు. తమ వారి బ్రతుకుల్లో సంతోషంలేదు, సుఖంలేదు. వాళ్ళమ్మకు వాళంతా చెట్టుకు కాయలే - చెట్టుకు కాయలు బరువా అంటే బరువే - తన చెల్లెళ్ళు చందమామను నక్షత్రాలను చూస్తూ కబుర్లు చెప్పుకుంటారు. అరుగులమీద కూర్చుని పాటలు పాడుకుంటారు. వీధుల్లో తిరిగి ఆడుకుంటారు. చీకు చింకలతో చిరిగిన పరికిణీలతో చిరునవ్వులకు కరవైన చీకటి బ్రతుకులై పోయాయి వారివి. మంచిముత్యాలు ఏ పుణ్యవతి కంఠసీమనో అలంకరిస్తే మంచిది కాని తూముకాలువలో పడిపోవటం మట్టిపాలై పోవటం ఎవరికిష్టంగా వుంటుంది? ఆలోచించాడు ఆలోచించాడు సుబ్రముడు. వాడి చెల్లెళ్ళలోకెల్ల 'సుబ్బులు' చాలా తెలివైనది, చురుకైనది, బొద్దుగా ముద్ద బంతి పువ్వులా వుంటుందది. సుబ్బులు

వాళ్ళున్న వీధిలో బీరకాయల బంగారయ్యశ్రేష్ఠిగారున్నారు. బంగారయ్య శ్రేష్ఠిగారికి కనకమని కూతురుంది. దానిపేరు కనకమే కాని అది చింతపండు బుట్టలా వుంటుంది. దానికి సంగీతానికో మేస్టరు భరతనాట్యం నేర్పడానికో డాన్స్ మేస్టర్ని పెట్టారు బంగారయ్యగారు. సుబ్బులుకి కనకానికి పోటీ ఎక్కువ. సుబ్బులుతోటుంటే వి కనకం చదువుకోదని మొ[illegible]ంచింది. అంచాత సుబ్బులు బంగారయ్యగారి కనకంతో కలిసి దమ్మిడీకి ఖర్చు లేకుండా సంగీతం నాట్యం నేర్చుకోడానికి అవకాశం లభించింది. ఆ విధంగా కనకానికి సంగీతాన్ని మించిన వాళ్ళొస్తే, సుబ్బులుకి సంగీతం నాట్యం రెండూ వచ్చాయి.

పిల్ల జాంపండులా వుండేదేమో పాడుతూ నృత్యం చేస్తుంటే ఎవరికైనా సరే ఎగరేసుకుపోవాలనిపించేది. ఓ కంపెనీ దొరగారి ఎదుట ఓ ఉత్సవ సందర్భంలో సుబ్బులు నృత్యం చేసింది. దొరగారు మహా సంతోషించి ఈ పిల్ల .... ఈ పిల్ల .... ఈ పిల్లెవరన్నారు? అప్పుడుసుబ్బులు అన్నయ్య ముందు కొచ్చి నిలబడి దొరకళ్ళలో చెల్లెలికి ఉజ్జ్వలమైన భవిష్యత్తును వూహించి "యస్సార్ యస్సార్" అని వూ కొట్టాడు. దొర సుబ్బుల్ని పెంచుకుంటానన్నాడు. పిల్ల సరదాగా కబుర్లు చెబుతోంది చిలకలాగ.

సుబ్బులు అన్నయ్యకు రెండొందల యాభై ఉద్యోగం వేయించి తమ కంపెనీలో, సుబ్బుల్ని దగ్గర అట్టె పెట్టుకున్నాడు దొర. దొరగారి కదో సరదా.

అప్పుడా రాత్రి సుబ్బులు తల్లి దీనాతిదీనంగా ఎవరికీ చెప్పుకోలేక సుబ్బులుకోసం గుండెలవిసిపోయేలా విలపించింది. సుబ్బులు అన్నకు చిర్రెత్తుకొచ్చి చడా మడా నానా మాటలు అన్నాడు.

తరువాత ఆ ఇంటిలో ఎవరూ తిండికి ఇబ్బంది పడలేదు. కట్టుకో దానికి కదుసుకోలేదు. దొర సుబ్బుల్ని 'ప్రిన్సెస్' లాగ పెంచాడు. క్వీన్ ఆఫ్ డెన్మార్క్ అనుకొంది. ఇంగ్లీష్ మీడియం చదువు ట్యూటర్లు. అవి పళ్ళు కావు. అవి బిస్కత్తులు కావు. అవి కేకులు కావు. రాజా తిండి రాజా పోషణ జరిగేసరికి రాణీలా తయారైంది. కాలు కింద పెట్టనవసరం లేకుండా కార్లలో తిరగడంతో, రాణీ డైమాన్ రాణీ అయిపోయింది.

---

ప్రణయమిత్ర ప్రోటో టైపు

ముళ్ళపూడి బాపు

సాక్షివామ మధువు కైపు

బొకెట్ మార్కు గ్రూపు

షడ్జమ క్రేంకార గీతివన
మయూరి జానకి
ఉచ్ఛస్వర కళల తనన
అందు నొక్క నీణకి

---

ఇంగ్లీషు చదువూ ఇంగ్లీషు తిండీ దొరల పెంపకంలో పిల్ల రసగుల్లాలా తయారవుతోంది. చూసేవారికి నోరూరేట్లు 'పిల్ల ఎదిగింది. ఎదిగినపిల్ల గొమ్మల మీద కుంపటి. దీనికి పెళ్ళిచేస్తే.! అని తల్లి కొడుకుదగ్గర నోరుజారింది. "దానికి పెళ్ళి చేస్తే మనం అడుక్కుతిన్నట్లే." అన్నట్లు మొగం పెట్టాడు దానిఅన్న. అందరికీ పెళ్ళిళ్లు చేస్తే లోకం తలక్రిందులై పోతుందని వాడి గోల.

"చిలకలాటి చిన్నది." కాన్వెంటులో చమక్కుకున్నది, డ్యాన్స్ నేర్చుకున్నది, అది పాడుతున్నది సినిమాల్లో చేరకుండా ఎలా? అంచేత ఒక 'అగ్గి కన్య' చిత్రంలో చిన్న నాట్యం చేయిస్తానని ట్రయల్స్ కొచ్చారు కొందరు అగ్గిదొరలు. ఆ అగ్గిదొరలకోసం దొర బంగళాలో పార్టీ ఆ పైన విందు ఆ చివర్న సుబ్బులు డ్యాన్స్ప్రోగ్రాం, సంగీత మపిసాహిత్యం సరస్వత్యాః స్తనద్వయం అన్నారు కదా. వాటిని రెంటినీ కొనడానికొచ్చారు సినిమా వారు.

ఆ రోజు ప్రోగ్రాం విజయవంతం చేయాలని సినీ రంగానికి అది ప్రాతిపదిక కనుక పునాది కట్టు దిట్టం వుంటే మంచిదని సుబ్బులు అన్నయ్య ఓ వారం రోజులు సుబ్బుల్ని చెంబుని తోవినట్లు తోవేడు. తన కూతురి డ్యాన్స్ చూడ్డానికి తల్లికూడా వస్తానంది ముచ్చటపడి. "ఇదేమి తే న్యూసెన్స్. దొర బంగళాకి నువ్వెందుకక్కడికి, అని సుబ్బులు అన్నయ్య కూకలేశాడు. అన్నెన సరీ బాదరేషన్. కన్నతల్లి న్యూ సెన్స్ కదా కళా కారులకి సినిమా తారలకి. భవబంధాలు పనికిరావు. నా మొగం తగలెయ్య. నేను వచ్చి సభలో కూచ్చుంటానన్నానుట్రా, పిల్ల నాట్యం చేస్తూంటే ఏ స్తంభం చాటునుంచో చూసి ఆనందిద్దామని." అంది పూర్రి చర్ద్లాటి కన్నతల్లి. విసుక్కుంటూ సుబ్బులు అన్నయ్య, సుబ్బులు తల్లిని కూడా దొర బంగళాకి చేరవేశాడు. అక్కడావిడ నిజంగా ఓ స్తంభం చాటున నిలబడి కూతురి డ్యాన్స్ను చూస్తూ అంటూ పెట్టుకుంటూనే వుంది." అని సింహాసనం ఇంతవరకూ కథ చెప్పి. విక్రమార్క కనతీ, సుబ్బులు తల్లి సుబ్బులు డ్యాన్స్ని చూసి ఎందుకు ఏడ్చిందో చెప్పగలవా?" అని చంపకను సూటిగా ప్రశ్న వేసింది. చంపక తెల్లబోయి

'ఆమె భర్త లక్ష్మీ నృసింహ అప్పారావుగారు కూడా వచ్చి వుంటే ముందు కుర్చీల్లో కూర్చుని కూతురి డ్యాన్సు చూసేవారము కదా అని ఏడ్చి ఉంటుంది' అని చెప్పింది. సినీశుకం నవ్వి 'చంపకా పప్పులో కాలేశావ్' అంది.

'అయితే నువ్వే చెప్పు-సుబ్బుల్ని చూసి కన్నతల్లి ఎందుకు కంట తడి పెట్టిందో....' అని చంపక తను కళ్ళు తుడుచుకుంది అప్రయత్నంగా. సినీశుకం చిరు మందహాసంచేసి — "సుబ్బులు అశుభం శుభం ఎరుగని పదహారేళ్ళ పడుచుపిల్ల. దానికి లోకం ఏవిటో అందలి మోసాలేవిటో ఎరగదు. ఆడదానికి పెళ్ళి మొగుడూ సంసారం అనేవి ఎంత ముఖ్యమో దానికి తెలీదు. అటువంటి పసిదానికి రబ్బరు ప్యాడ్లు తెచ్చి కట్టారు. దానికి అవయవాలను ప్రదర్శించటం-వాటిని కదల్చటం నేర్పారు. ఇంత అశుభం శుభం తెలియని చిన్నపిల్లను చక్కగా పెళ్ళి చేసుకుని మొగుడి దగ్గరకువెళ్ళి కాపరం చేయవలసిన దానికి సాని టెక్కులన్నీ నేర్పుతున్నారని గ్రహించిన తల్లి - తల్లి గుండె చెరువయేలా ఏడవక మరింకేవిటి చేస్తుంది? దొర బిస్కట్లు పాలూ పళ్ళూ పెట్టి పెంచినందుకు సంతోషించాలా? కాన్వెంటులో చదువుకున్నది కారల్లో తిరుగు



తున్నది అన్నందుకు సంతోషించాలా? అన్నకు ఉద్యోగం వేయించింది, అమ్మకు చెల్లాయిలకు బంగారు భవిష్యత్తును పరచిందని పొంగిపోవాలా? ఇప్పుడు కాళ్ళూ చేతులు ఎగరేస్తూ, సిగ్గూ లజ్జా విడిచి, అర్థనగ్నంగా కన్నకూతురు స్టేజీమీద ట్రిక్కులు చేస్తూ కనపడేసరికి ఆకన్న తల్లి కడుపు బ్రద్దలయింది. అందుకే ఏడ్చింది!! అని సునీశుకం చంపకకు రెండవరాత్రి కథ చెప్పి జుగుప్సాకరమైన నృత్యాలంటే విరక్తి కలిగించింది.

# మీ సరకులు ఎగుమతి చేయటం ఎలా?



యంత్ర వాహనంద్వారానే!
అయితే దీన్ని కదిపే శక్తి ఏది?
ఆంధ్రా బ్యాంకు వారు మీకిచ్చు
ఎగుమతి పరపతులు, సహకారమే!
ఇది విదేశ మారకము, వాణిజ్య
సలహాలు, విదేశాలతో
సంప్రదింపులు.

ఆంధ్రా బ్యాంకును
మీ ప్రప్రథమసేవకుగా చేసుకోండి.

**ది ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్**
(ఆంధ్ర ప్రదేశములో అధికమైన
బ్రాంచీలుగల బ్యాంకు)
సెంట్రల్ ఆఫీసు:
సుల్తాను బజారు, హైదరాబాదు
కె. గోపాలరావు, చేర్మను
యం. వి. సుబ్బారావు, జనరల్ మేనేజరు

## "సినీ కథల వేట లేక ఎంతవారలైన (సినీ) కాంత దాసులే అను కథ"

మూడవరాత్రి బయల్దేరిన చంపకను దారిలో అడ్డి సినీశుకం "సుందరీ! కథల వేట గురించి చెప్తా వింటావా?" అని అడిగింది.

"ప్రతిరాత్రీ నువ్వు నాకో కథ చెప్పి నా టైమ్ వేస్టు చేస్తున్నావు. తాటాకుల వెంకటరెడ్డి తహ తహ లాడుతూ ఉంటాడు.... జీవహింస కూడదని పెద్దలంటూ ఉంటారు కదా! సినీ జీవహింస అంతకంటే పనికి రాదు. కొందరి ప్రణయం లోకోత్తరంగా ఉంటుంది. కొందరిది సినీ లోక విరుద్ధంగా ఉంటుంది. దేనిదారి దానిదే. నీవిలా అడుగులో హంస పాములా అడ్డొచ్చి మా రొమాన్స్ చెడగొట్టడం ఏవీ బాగులేదు." అని చంపక విసుక్కుంది.

కథ మధ్యలో కథ వినేవారు తిరగబడితే సినీశుకం గతి ఏమవుతుంది? సినిశుకం చంపక భుజంమీద వ్రాలి చెవిలో ఇలా గంది——

"చంద్రముఖీ! నీ అవయవాల్లోకల్లా నాకు తెలిసినంతవరకు నీముక్కు చాలా అందమైనది. ఆ ముక్కుమీద కోపం తెచ్చుకోకుండా వుంటే—ఒక్క మాటంటాను. నేను నీకు ఎందుకు కథలు చెబుతున్నాను అనే విషయం గురించి ఒక చీటీమీద సంజాయిషీ వ్రాసి అది సీల్డు కవర్లో పెట్టి సిటీ సెంట్రల్ బ్యాంక్‌లో దాస్తాను. కథలు అయిపోయాక అది విప్పి నువ్వు చూసుకుంటే నీకు లాభం" అంది.

అప్పుడు చంపక తన కూడా వచ్చిన డైరక్టరాగ్రణికేసి తిరిగి "డైరక్టరూ నిన్ను సాక్ష్యం వేస్తున్నాను. ఇదిగో రేపు నేనొక పత్రం మీద ఈ సినీశుకం చెప్పే కథలు ఎందుకు వింటున్నాననే విషయం గురించి నిజం వ్రాసి స్టేట్ బ్యాంక్‌లో డిపాజిట్ చేస్తాను. ఈ శుకం చెప్పే కథలు పూర్తయాక అది విప్పి చూడు—" అని ఒక ప్రకటన చేసింది.

ఉభయులూ ఒక అగ్రిమెంటుకు వచ్చాక సినీశుకం ఇలా అంది—

"నీకు వేట గురించి చెబుతానన్నాను. కథలవేట అంటే సినీకథల వేట. సినిమా తీయడం అంతా ఒక ఎత్తూ "ఈ కథలవేట ఒక ఎత్తూను. మనుష్యుడు పూర్వం జంతువుల్ని మచ్చికచేసి మృగాల్ని వేటాడి సంహరించి వాటిని తన గుహకు యీడ్చుకు

పంచమ కల రవమ్మో్రలుకు
కలకంఠి సుశీల
నాయిక మణి వలపుకులుకు
పలుకును అవలీల

---

వచ్చేవాడు. సినిమావారుకూడా సాంకేతిక నిపుణుల్నీ నటుల్ని జంతువులను మచ్చిక చేసినట్లు చేస్తారు. కథల విషయం దగ్గర కొచ్చేసరికి మృగాల్ని వేటాడినట్లు వాటిని వేటాడి ఆ కథలను చీల్చి చంపి వాటి నెత్తురును తీసేసి గుహలకు తీసుకువస్తారు. గుహలో సాంకేతిక నిపుణులూ కళాకారులు అందులో మసాలావేసి దాన్ని కాలుస్తారు. కాల్చి వండీ వార్చిన తరువాత ఆ కథను అంతా కూర్చుని తింటారు. ఈ ప్రక్రియకు ఏవో చాలా పేర్లు వున్నాయి. కాని వాటీజ్ ఇన్ ఏ నేమ్? పేరులోననేమి పెన్నిధి యున్నది- అన్నాడు గిరీశం. ఇంతకీ నా పాయింటేవిటంటే సినిమావారు దొరికిన కథను చీల్చి చెండాడే ప్రక్రియనే సినిమా తీయటం అంటారు. ఇదంతా ఒక వేట- ఏడు చేపలకథలో ఒక చేప ఎండనట్లు కొన్ని చేపలు ఎండవు? ఏ చేప ఎందుకు ఎండలేదో తెలుసుకోవలసిన డ్యూటీ రాజుకి వుంది. అలాగే ఏ కథ ఎందుకు పండలేదో సినీరాజులు అడిగి తెలుసుకోవాలి. ఆ అడిగటం యిలావుంటుంది.

అనగనగా ఒక రాజుగారు.

ఆ రాజుగారికి ఏడుగురు కొడుకులు.

ఏడుగురు కొడుకులూ ఏడు పిక్చర్లు తీశారు.

అందులో ఒక పిక్చర్ పండలేదు.

ఏవే పిక్చరా ఎందుకు పండావు కాదు అని రాజుగారు అడిగారు.

కథ అడ్డం వచ్చింది అన్నది పిక్చర.

కథా కథా ఎందుకు అడ్డం వచ్చావు?

నన్ను కవిగాడు సరిగ్గా విప్పలేదు.

ఒరేయ్ కవీ కవీ ఎందుకు కథ సరిగా విప్పావు కాదు!

ప్రొడ్యూసర్ సరిగా డబ్బు యివ్వలేదు అని చెప్పామనుకుని మళ్ళీ రాయించరేమోనని భయపడి చివరకు తెగించి మన రాజుగారే కవా అని "ప్రొడ్యూసరు వుంచుకున్న ప్రేయసి కథను సరిగా విప్పనివ్వలేదు, అని గొణిగాడు. అప్పుడు రాజుగారు ఏవే ప్రొడ్యూసరు ప్రేయసీ కథను ఎందుకు విప్పనిచ్చావు కాదు!"

"అది నా ఐడియా నా ప్లాటే - నా బంగారు కథలో కాలు పెడితే నేను కుట్టనా" అంది సి. ప్రొ. ప్రేయసి.

అప్పుడా రాజుగారు పండని పిక్చరు కథను అక్కడికి ఆపుచేసి కవిగారికేసి తిరిగి—

"ఏవిటయ్యా కవీ - ఈ ప్రౌఢ్యా సరు ప్రేయసి నా బంగారు కథలో వేలు పెడితే నేను కుట్టనా అంటుంది? దీని భావ మేమి తిరుమలేశ!" అన్నాడు.

అప్పుడా కవి లోపల మానస్ఫోట ముండ అని తిట్టి పైకి "మహాప్రభో! వెనకటికి నేను నా స్వగృహంలో కుర్చీమంచం లో ఉయ్యాల లూగుతూ సుఖంగుండ, మా ఆవిడ నేనెడో డబ్బు సంపాదించి తెచ్చి తన చేతిలో పోస్తాననే ఆశతో నా పాదము లొత్తుచుండ. నా యింటిముందు ఒక టాక్సీ వచ్చి ఆగింది. ఆ టాక్సీలోంచి రావణ కుంభకర్ణులు, శిశుపాల జరాసంధులు. కర్ణ దుర్యోధనులు, చౌ ఎన్ లై మావో సెటుంగులు. ఆయూబ్ ఖాన్ యాహ్యాఖాన్లని మించిపోయిన యిద్దరు నాయుళ్ళు దిగి "నాన్నయ్యా కవీ వచ్చి కథ చెప్పు" అని నన్ను టాక్సీలోకి తోసి నానా హోటళ్ళు నానా విలాసిని నివాసాలకు తిప్పి నానా సూనవితాన వాసనలను నా చేత కూడా ఆనందింపచేసి నన్ను తరింప చేశారు. ఇదిలా జరిగి నన్నాళ్ళు జరిగింది. వారు నాకు పిక్చర్లు చూపించారు. కథలు చెప్పారు. అంతా వారే చెప్పి ఆఖర్న నన్నో రోజున ఒక విలాసిని గృహానికి తీసుకెళ్ళారు. అక్కడో తాటకి ఊర్ధ్వనస్నంగా తాగి పడుకునుంది. నేను తాటకి అని చీకట్లో గుర్తించలేక అన్నాను కాని ఆవిడ మాజీ సినీతార - అప్పుడెలా ఉండేదో కాని యిప్పుడు మాత్రం తెరచింపి నేలమీద పరిస్తే ఆ తెరకు సరిపడా పడుకుని ఉంది. మేమంతా ఆ మంచంమీదే ఆ మూలొకరూ యీ మూలొకరూ నక్కి కూర్చున్నాము. అప్పుడు "ఒరేయ్ కవీ కథ చెప్పరా" అంది. దానికి కథ చెప్పాను. అప్పుడది నా మెడమీద చెయ్యేసి నన్ను మంచంమీంచి క్రిందకు తోసింది. అది కథ బాగులేదని దాని అభిప్రాయంట - నేను మంచంక్రింద నుంచి మెల్లగా పాక్కుంటూ బ్రతుకు జీవుడా అని యివతల కొచ్చి టాక్సీ మీదెక్కి మా వూరు చేరుకున్నాను. అప్పుడు నేను చెప్పిన కథనే ఇప్పుడీ ప్రౌఢ్యాపరుకు ఈ తాటకి చెప్పి నా చేత కథ వ్రాయించింది. ఇది ఆ పాత తాటకే అని తెలియగానే నేను చెప్పిన కథే నాకు ఎదురు తిరిగింది. కాని నేను మంచంక్రింద నుంచి పారిపోయిన ఆ కవి నేనని యీ ప్రౌ. ప్రేయసికి తెలీదు మహా

---

మదమరాళి నాదరుతం

వరలక్ష్మి గాత్రం

గాన మలయమారుతం

అమృతమాత్రం

భావగీత రాగమాల
మార్దవాల కళావతి
శృంగపేయం గౌళవూల
రావు బాలసరస్వతి

---

రాజా" అని కవి విన్నవించాడు. "సరేలే - కవీ! ఏడవకు" అని రాజు గారు కవిని ఓదార్చి పండని పిక్చర్ని తీసి దానికి నేషనల్ అవార్డిచ్చి సత్కరించారు.

అని సినీ కథల తీటని గూర్చిన కథ చెప్పి రంజింప చేసిన సినీ శుకంతో యిలా ప్రశ్నించింది.

"మనవతీ - ఆ ప్రౌఢ ద్యూసర ప్రేయసి మొదట కవిగారి కథ చెప్పి నప్పుడు కవిని మంచం క్రింద పడ ఎందుకు త్రోసేసింది! మళ్ళీ కథని మరో ప్రియునికి చెప్పి కవిని పిలిపించి పిక్చర ఎందుకు తీయించింది! ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పు! పిక్చరు ఎందుకు పండలేదు! పండని పిక్చరుకు రాజుగారు అవార్డెందు కిచ్చారు!"

చంపక "నాకు తెలియదు నువ్వే చెప్పు చంపక" అని గునిసింది. అప్పుడు సినీశుకం-

"ఓ మనసు గాళగమనా! ప్రౌఢ ద్యూసర్ ప్రేయసి కవిగారు ఆ కథ చెప్పి నపుడు బావులేదని ఎందుకు అన్న దంటే బావుందంటే డబ్బిచ్చి పిక్చరు వెంటనే తీయాలి. కథ బావులేదంటే కవి వెళ్ళిపోతాడు. అసలు ఆ వాయు శ్యద్ధరా అలా కథల్ని ఆమాజీ సినీ తార వద్దకు వద్దుకొచ్చి అనితచేత కథను రిజక్టు చేయించేందుకే - మరి కవిని నానాసూనవితాన వాసనల ఆనం దింప చేస్తూ కూడా ఎందుకు తిప్పా రంటే-దానికి సినిమా తీస్తున్నామని చెప్పుకోవడం సరదా! అలా చెప్పు కుంటూ తిరిగినప్పుడు కవి నే ఓడు దగ్గ రుండాలి. అంతే- మళ్ళీ అదే కథను మరో ప్రియుడికి చెప్పి పిక్చరు తీయిం చడానికి వేరే కారణం ఏమీ లేదు. అది దాగిన మైకంలో కథ విన్నది. ఆ కథ మనసులో అలా ఉండిపోయింది. కొన్నాళ్ళకు ఆ కథ తన కథే అనుకుని గొప్ప మన్మథా వస్థలో ఉండగా కొత్త ప్రియుడి చెవిని వేసింది. అటువంటి సమయంలో అది చెప్పిన కథ బ్రహ్మాండంగా ఉన్నట్లు ఆ ప్రౌఢద్యూసర్కి తోచ డంతో ఆశ్చర్యం ఏమీలేదు. ఆ కవి ఈ కవే కావటం కాకతాళీయం - తన కథే తనకు మళ్ళీ ఎవరో చెప్పి "ఓరేయ్ కవీ ఇలా వ్రాయి" అనటం నిజంగా కవిగాడికి తలవంపులు. అందువల్లనే అతడు అనుకున్నట్లు బాగా రాయలేకపోయాడు. మరి ఆ పిక్చరుకి అవార్డెందు కిచ్చారంటే

రాజుగారు - అందులో హీరోయిన్ రాజుగారి ఆస్థాన రజకుని మనవరాలు. రాజుగారు మద్రాసు వెళ్ళినప్పుడు ఆ ఆస్థాన రజకుని మనవరాల్ని ఒళ్ళో కూర్చోపెట్టుకుని ముద్దాడుచ్చుటా కథలు కబుర్లు కాకరకాయలు చెబుతూంటారు దాని కేర్తివ్వక నీకూ నాకూ యిస్తారనుకున్నావా" అనే పిసినికం తన కథను శుభంగా ముగించింది

చంపక బుగ్గను వ్రేలు వేసుకుని "ఔరా ఎంత వారలైనా (స్త్రీ) కాంత దాసులేకదా" అనుకుని నవ్వుకుంది.

నవ్వుకుని - "వెస్తావెనే, నైటు వేస్తావెనే, యింత చేటు మూడు బెట్టిన పక్కన వుండగ, వెస్టవు మూన్‌లిట్ నైట్ వేసయి మనసు రోస్టావెనే రోస్టావెనే" అని పాడుకుంటూ డైరక్టరు గ్రహణ వెంతరాగా నిట్టూర్చుతూ వయ్యారి వగల నడకలతో పడక మందిరమును చేరెను. అంతట తూర్పున వేగుజుక్క పొడిచెను. పక్షుల కిలకిలా రవములతో భళ్ళున తెల్లవారెను.

[సశేషం]



చక్రవర్తి చిత్ర సహనిర్మాతగా ముఖ్యమంత్రి నుండి బంగారునంది (పంచగుండాలు) స్వీకారం

# "ముద్దు - మన కొద్దు"



ఈ ముద్దు అనేది లేకుండానే మన కన్నె వనితల్లోనే లలితంగా నటించి ప్రేక్షకుల మరంజింప జేసేవాల

మంటున్నారు — ఖోస్లా కమిటి నివేదిక గురించి మన (తెలుగు) ప్రముఖ తారలు

ఉత్తరాదివారొకరు మాటాడుతూ— ముద్దంటే నాకు మోజే తెరమీద తెరచాటున నేను ఎగరేస్తు ఎన్నో సేవించగా సహించిన నా కుటుంబ సభ్యులు దీన్నెందుకు సహించలేరు" అంటున్నాడు ఇదెక్కడి సంబంధమో? ఏమో ??

ఇన్ని యిల్లుండగా "నేను ముద్దుపై డాక్యుమెంటరీని తీస్తున్నాను ఇందులో భిన్న ప్రాంతాల విభిన్న భంగిమలు ప్రదర్శింప జేస్తాను" అంటున్నాడు మన ఉత్తరాది నిర్మాత దర్శకుడు హాస్యటుడు

## ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు

విధి వక్రించింది మందిరాల్లో-





## పద్మశ్రీ స్వీకారం

చిత్రానికే సంగీత దర్శకత్వం వహించే అవకాశం లభించినందుకు చాలా ఆనందంగావుంది నా సర్వం ధారపోసిన తెలుగు ప్రేక్షకుల ప్రేమకు పాత్రుడినయేలా కృషి చేస్తాను అన్నారు ఆయన నవశక్తి అధినేతలతో ముచ్చటిస్తూ

గత పదేళ్ళలో ఎన్నో విశిష్టమైన తెలుగు చిత్రాలను నిర్మించటమే కాక ప్రతి చిత్రంలోను ఒక నవ్యమైన అనుభూతితో ఒక అనిర్వచనీయమైన ఆదర్శాన్ని వ్యక్తపరుస్తూన్న నిర్మాత శ్రీ గంగాధరరావు ఆంధ్రుల అభిమాన నటులయిన నటరత్న శ్రీ ఎన్. టి. రామారావు సంపూర్ణసహకారంతో యీ సారికూడా ఒక కొత్త తరహా చిత్రాన్ని అందచేస్తారు

నవశక్తి యూనిట్ తయారు చేసిన కథతో అద్భుత రచనతో అన్ని సన్నాహాలు సాగుతున్న యీ చిత్రానికి సత్యనారాయణ కెమెరా నిర్వహిస్తారు ఎడిటింగ్ - వీరప్ప కళ-


అక్టోబర్ విడుదల।
రెడ్డి అండ్ కంపెనీ వారి తొలి చిత్రం
ధర్మపత్ని
దర్శకుడు: బి.ఎ.సుబ్బారావు నిర్మాత: ఎం.జయరామిరెడ్డి
సంగీతం: ఎస్. రాజేశ్వరరావు
పూర్ణా రిలీజ్
Kalanikethan



జ్యోతి ఆవిష్కర్త - జ్యోతి ప్రచురణకర్త

షూరన్న. దర్శకులు శ్రీ సి ఎస్ రావు, నిర్మాత- శ్రీ పి గంగాధరరావు.

## సంజీవనీ ఫిలింస్

## “గండర గండడు”

ఆరు రీళ్ళకు పైగా పూర్తయిన జానపద చిత్రం

మంత్ర, తంత్ర, మహేంద్ర జాలంతో నిండిన సంజీవిని ఫిలింస్ “గండర గండడు” జానపద చిత్రం కాంతారావు నాయకత్వంలో శర వేగంతో తయారవుతూంది ఆగస్టు 15 నుండి 31 వరకు అవిరామంగా జరిగిన తొలి షెడ్యూలులో ఆరు రీళ్ళకు పైగా చిత్రం తయారైంది

ఈ షెడ్యూలులో మూడు పాటలను చిత్రీకరించారు మెస్ టికె సి నారాయణరెడ్డి రచించిన చక్కని ప్రేమగీతాన్ని ప్రత్యేకంగా, నేత్రోత్సవంగా కాంతారావు, అనితలతో వసం



జ్యోతి ఆవిష్కరణ సమయంలో :
నండూరి రామమోహనరావు, రావి కొండలరావు, బాపు
ఉపన్యసిస్తున్నవారు — మీకు తెలిదా !!

---

తొత్తున సందర్భంలో చిత్రీకరించడం జరిగింది. రెండవది సురేఖ మోహన్ కూరి సత్యం చేసిన కలుపుతూ, మూడవది హాస్యఘటులు. రామచంద్ర రావు, రాంబాబులపై కరడు పుట్ట నవ్వించే హాస్య సన్నివేశంలో చిత్రీకరించారు

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దులలో కన్నుల కింపైనగూడుస్తూ, శరీరాలను పులకింప

చేసే ప్రకృతి సౌందర్యాలకు ఆలవాలమైన కనుమలలో రెండవ మూడవ పాటలను చిత్రీకరించారు ఇక్కడే కాంతారావు శత్రువులతో పోరాడిన భయంకరాల యుద్ధాలను యింతవరకు ఏ చిత్రంలోనూ చూడని రీతిగా స్పెషల్ ఫోటోగ్రఫిక్ ఎఫెక్ట్సుతో పిక్చరైజ్ చేశారు

రాజనర్తకిగా ప్రత్యేకాకర్షణలతో కనుపించనున్న విజయలలిత చేయనున్న దర్బారు నృత్యానికి సంగీత దర్శకుడు యస్ పి కోదండపాణి ప్రేక్షకులు ఎన్నటికీ మరువలేని సంగీత బాణీలను సమకూర్చుతున్నారు ఈ పాటను చిత్రీకరించడంలో ఛాయాగ్రాహకుడు అన్నయ్య ప్రత్యేకతను చూపుటకు సన్నాహాలు చేస్తున్నారు

నటవర్గం కాంతారావు విజయలలిత అనిత రాజనాల ధూళిపాళ మొదలగువారు

సాంకేతికవర్గం కథ - కృష్ణమోహన్ ఎమ్ వి ఎస్ సంభాషణలు - జి కె మూర్తి పాటలు - సి నారాయణరెడ్డి కొసరాజు - కె మూర్తి దర్శకత్వం కె యస్ ఆర్ దాస్ నిర్మాత జి రామం విడుదల - ఆంధ్ర అపరాజిత ఫిలిమ్స్

"అల్లుడే మేనల్లుడు"

పద్మశ్రీ ఎక్సర్స్ పై చిత్రంలో విజయనిర్మల కృష్ణ నాయికా నాయకులు కథ సంభాషణలు భమిడిపాటి అబ్బి దర్శకత్వం వహించే యీ చిత్రంలో నగభూషణం కృష్ణంరాజు రాజబాబు సూర్యకాంతం మొ॥ వారు ముఖ్యపాత్రధారులు



బుద్ధిమంతుడు చిత్రంలో నాగేశ్వరరావు, శోభన్‌బాబు

# సినిమా



## "మన చిత్రాల్లో ముద్దులు, నగ్న దృశ్యాలు అవాంఛనీయం"

### ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ సుందర్‌లాల్ నహతా వివరణ

"భారతదేశానికి అనాది కాలం నుంచీ ఒక విశిష్టమైన సంస్కృతీ, సంప్రదాయం ఎలా ఉన్నాయో అలాగే భారత దేశంలోని చలన చిత్రాలకు మన దేశంలోనేగాక, విదేశాలలో కూడా ఒక ఆదర్శమైన స్థానం ఉంది. ఈ స్థితిలో ఖోస్లా కమిటీవారు మన చిత్రాల్లో ముద్దులను, నగ్న దృశ్యాలను అనుమతిస్తూ కేంద్ర ప్రభుత్వానికి తమ సిఫారసులను అందజేశారు. మన ఫిలిం పరిశ్రమ భవిష్యత్తులో యితోధికంగా ప్రగతిని సాధించగలదన్న ఆశాభావం ఏర్పడుతున్న ఈ తరుణంలో, మన చిత్రాలలో ముద్దులను, నగ్న దృశ్యాలను ప్రవేశపెట్టటం అవాంఛనీయం" అన్నారు ఫిలిం ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు, ప్రముఖ నిర్మాత-పంపిణీదారులు అయిన శ్రీ సుందర్‌లాల్ నహతా, యిటీవలనే ఒక పత్రికా ప్రకటనలో.

ఈ అంశం గురించి విపులీకరిస్తూ, "ఖోస్లా కమిటీవారి యీ సిఫారసులు పార్లమెంటులో ఆమోదించబడి, చట్టంగా రూపొందిన అనంతరం. దీని ప్రభావం మన చలన చిత్రాలపై ఎలా ఉంటుందన్న సందేహం నాకు లేక పోలేదు. నిర్మాతలందరిమీద

యిదొక గురుతర బాధ్యత అవుతుంది తమకు ప్రభుత్వం యీ విధంగా ఇచ్చే స్వాతంత్ర్యాన్ని ప్రతి నిర్మాత ఎంతో జాగ్రత్తతో మెళకువతో వినియోగించుకోవాలి ప్రణయ సన్నివేశాల చిత్రీకరణలో, ప్రణయ గాథంతో చిత్ర నిర్మాణం సాగించే సమయంలోను అవసరమైనన్ని ముందు జాగ్రత్తలు వహించాలి అలా జరగని పక్షంలో మన చిత్రాల్లో యింత కాలంగా శ్రద్ధతో కాపాడబడుతున్న ప్రమాణాలు ఒక్కుమ్మడిగా పతనం చెందవచ్చు అని కూడా ఆయన హెచ్చరిక చేశారు

## భారతీయ చలన చిత్రాలు

భారతదేశంలో తయారవుతున్న చిత్రాల్లోని సగటు ప్రమాణాలుపట్ల శ్రీ నహతా హర్షం వెలిబుచ్చారు అంతేగాక అక్షరాస్యత అంతగాలేని మన దేశంలో "సినిమా" అనేది ఒక ముఖ్య సాధనంగా రూపొంది సామాన్య మానవుణ్ణి సాధ్యమయినంత వరకు విజ్ఞానవంతుణ్ణి చేయటమేగాక అతనికి అవసరమయినటువంటి విశ్రాంతిని, వినోదాన్ని కూడా కలుగ చేసి "సినిమా" అనేది ప్రతి వ్యక్తి జీవితంలోను విడదీయరాని ఒక అంతర్భాగంగా తయారయిందని ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షులు వివరించారు ఫిలిం పరిశ్రమ బహుముఖంగా సాధిస్తున్న ప్రగతియే యిందుకు ఒక నిదర్శనమని ఆయన పేర్కొన్నారు



## విదేశాల్లో మన చిత్రాలు

భారతీయ చిత్రాలు ప్రదర్శింపబడే వివిధ దేశాల్లో, పీటికిగల ప్రాశస్త్యాన్ని వివరిస్తూ, విదేశీయుల దృష్టిలో ఇండియా విలువలను ద్విగుణీకృతం చేయడానికి ఈ చిత్రాలు బాగా తోడ్పడ్డాయని ఆయన అన్నారు. ఇందుకు కారణభూతమయిన నిర్మాతలను, దర్శకులను, కళాకారులను అభినందిస్తూ, యింతా ముమ్ముందు భారతీయ చిత్రాలు ప్రపంచంలోని దేశాలన్నింటిలో ప్రదర్శింపబడేందుకు మన దేశంలోని ఎక్స్‌పోర్ట్ కార్పొరేషన్ వంటి సంస్థలు కృషిచేయాలని ఆయన సూచించారు. ప్రత్యేకించి తెలుగు చిత్రాలు యితర దేశాల్లో ప్రదర్శింపబడి, వ్యాపార రంగంలో కృషి సాగించే శుభముహూర్తంకోసం తాము ఎదురు చూస్తున్నామని శ్రీ సుందర్‌లాల్ నహతా తెలిపారు.

## ఫిలిం కౌన్సిల్

ప్రభుత్వం రూపొందించాలని భావిస్తున్న "ఫిలిం కౌన్సిల్" గురించి ప్రకటిస్తూ, యిలాంటి వ్యవస్థ ద్వారా సినిమా రంగానికి సంక్రాంతిగా అనూహ్యమైన ప్రయోజనాలున్నాయని ప్రభుత్వం తరచుగా చెప్తూవున్నదనీ. అదే గనుక వాస్తవం అయితే తాము "ఫిలిం కౌన్సిల్" నిర్మాణాన్ని తిరస్కరింపబోమని, ఆయన అన్నారు. ఏమయినా, సినిమా రంగానికి ఏదో ఒక విధమైన "సెల్ఫ్ రెగ్యులేషన్" చాలా అవసరమని. దీనివలన యీ రంగంలో ఒక సవ్యమైన క్రమశిక్షణ ఏర్పడి, అన్ని వర్గాలవారికి ప్రయోజనకారి కావటమేగాక, ఉత్తమ చిత్రాల నిర్మాణానికి పూలబాట వేస్తుందన్నారాయన,

## ఐదు భాషల్లో చిత్రాలు

ఇటీవలనే "జిగ్రీదోస్త్" హిందీ చిత్రాన్ని విడుదలచేసి, అఖండ విజయాన్ని సాధించిన శ్రీ నహతా ప్రస్తుతం ఐదు భాషల్లో చిత్రాలు నిర్మిస్తున్నారు. జితేంద్ర హీరోతో త్వరలో ఒక హిందీ చిత్రాన్ని ఆరంభిస్తారు. మలయాళ, కన్నడ, తమిళ భాషల్లో ప్రసిద్ధ తారలతో శ్రీ నహతా చిత్రాలు శరవేగాన నిర్మాణమవుతున్నాయి. తమిళంలో విజయవంతం అయిన "లక్ష్మి కళ్యాణం" చిత్రాన్ని తెలుగులో పునర్నిర్మించే సన్నాహాలు చురుకుగా సాగుతున్నాయి. అతి త్వరలోనే ఈ తెలుగు చిత్రం సెట్స్‌కు వెళుతుంది.

## ఆర్. కె; ఎన్. ఎ. టి.

ఎన్. టి. ఆర్. స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహిస్తున్న పై సంస్థ చిత్రం "తల్లా పెళ్ళామా"లో ప్రభాకరరెడ్డి.

---

ప్రక్క పేజీలోని స్టిల్ :
"సిపాయి చిన్నయ్య" చిత్రంలో
నాగేశ్వరరావు

సావిత్రి దర్శకత్వభారం వహిస్తోంది. చిత్రం రెండు వంతులు పైగా పూర్తయింది. ఇందులో రామారావు, ప్రభాకరరెడ్డి, రేలంగి, రాజబాబు, నాగభూషణం, సావిత్రి, చంద్రకళలతో పాటు నూతన తారలు మరికొందరు.

స్క్రీన్‌ప్లే: ప్రత్యగాత్మ: సంభాషణలు: మద్దిపట్ల సూరి; మ్యూజిక్: మహదేవన్.

## రెడ్డి అండ్ కంపెనీవారి "ధర్మపత్ని"

గాంధీజీ శతజయంతి సందర్భంలో విడుదలవుతున్న సాంఘిక చిత్రం

ప్రతి స్త్రీ తన వివాహానంతరం కోరుకొనే తొలి కోరిక - మాతృత్వాన్ని ఆశించటం. అది కరువైన రోజున ఆమె మ్రొక్కని దేవుడుండడు. చూడని వైద్యుడుండడు - అప్పటికీ విధి వక్రించితే ??

ప్రతి ఒక్కరి హృదయాలను హత్తుకొనే సన్నివేశాలతో రెడ్డి అండ్ కంపెనీవారు నిర్మిస్తున్న "ధర్మపత్ని" సాంఘిక చిత్రం పూర్తయింది. స్త్రీని పూర్ణంగా అర్థం చేసుకొన్న మహాత్ముడు గాంధీజీ శత జయంతి శుభ సందర్భాన అక్టోబరు మొదటివారంలో పూర్ణా పిక్చర్స్‌ద్వారా విశాలాంధ్ర అంతటా దిగ్విజయంగా విడుదల చేస్తున్నారు.

శ్రీ సి. నారాయణరెడ్డి రచించిన "కాకమ్మా చిలకమ్మా కథలే మాకొద్దు - మా గాంధీ చెప్పిందే మాకెంతో ముద్దు" అనే ప్రబోధాత్మక గీతాన్ని జగ్గయ్య, దేవిక ముద్దులొలికే అమాయకపు పిల్లలతో చక్కని సన్నివేశంలో చిత్రీకరించారు.

శ్రీ యస్. రాజేశ్వరరావు మరొకసారి మరపురాని ఆరు మధుర గీతాలకు సంగీతాన్ని సమకూర్చారీ చిత్రంలో.

శ్రీ పినిశెట్టి సంభాషణలు ప్రత్యేకతను చూపుతున్నాయి.

హరనాధ్ ఈ చిత్రంలో ప్రత్యేకమన సత్వంతో, విభిన్న పాత్రలో కనిపిస్తాడు.

నటవర్గం: జగ్గయ్య, హరనాధ్, నాగభూషణం, రాజబాబు, దేవిక, సూర్యకాంతం, రమాప్రభ, సవిత, నూతన తార మంజుల మొదలగువారు.

సాంకేతికవర్గం: కథ: ఆర్. కె. ధర్మరాజ్, సంభాషణలు: పినిశెట్టి, పాటలు: సి. నారాయణరెడ్డి, ఆత్రేయ, దాశరథి, కొసరాజు, సంగీతం: యస్. రాజేశ్వరరావు, దర్శకత్వం: బి. ఎ. సుబ్బారావు, నిర్మాత: యం. జ[illegible] రామిరెడ్డి, పూర్ణా పిక్చర్స్ విడుదల.

## కిషోర్ పిక్చర్స్

ప్రముఖ నవలా రచయిత, పాత్రికేయుడు అయిన కనకమేడల వెంకటేశ్వరరావు పై సంస్థను స్థాపించి,



"కాలాయి చిన్నయ్య" చిత్రంలో
నాగేశ్వరరావు పండరీబాయి భారతి

అనే నృత్య గీత ప్రాధాన్య కథ నాయక గా చక్కని ఆనవద చిత్రాన్ని తీయుటకు కావలసిన ఏర్పాట్లన్నీ పూర్తి చేయుకున్నారు. త్వరలో ఈ యదశం షూటింగ్ పెట్స్ మీదకు వెళ్ళనున్నారు.

"మనుషులు మారాలి"

జెమిని సంస్థ పేరు వినగానే చక్కని చిక్కని కథా వస్తువుతో ఒక మంచి చిత్రం చూడగలం అనుకుంటారు ప్రేక్షకులు. అక్టోబరు 2 గాంధీ జయంతినాడు ఆ ప్రభుల దరిని ఉద్బోధిస్తున్నట్లుగా మనుషులు మారాలి అనే సందేశాన్నిస్తూ ఓ సాంఘికాన్ని మన ముందుంచుతున్నారు.

పై సందేశాన్ని తెరకెక్కి వి. మధుసూదనరావు (దర్శకత్వం) కె.వి. మహాదేవన్ (మ్యూజిక్) గారు తెరపై శోభన్‌బాబు హరనాథ్ నాగభూషణం గుమ్మడి శారద కాంచన చేవిన్నిస్తారు

జగపతి ఫిల్మ్స్

"అక్కాచెల్లెలు"

సజీవ దర్శకత్వంతో ఆత్రేయ సంభాషణతో ఆత్రేయ శ్రీ పాటలతో మహాదేవన్ మ్యూజిక్‌తో అందర్నీ ఎంజాయ్ చేయటానికి త్వరలో రానున్న ఈ చిత్రంలో జానకి విజయనిర్మల నాగేశ్వరరావు గుమ్మడి విజయలలిత రమాప్రభ ముఖ్యపాత్రలు పోషించారు